


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 44, పేజీలు : 12 వెల : 6.50

ఎపి మెడికల్ సర్వీసుల రిక్రూట్‌మెంట్ బోర్డు 2లో

ఉల్లి రైతులను ఆదుకోవాలని 200 కి.మీ. ర్యాలీ 5లో

# అభివృద్ధిలో ఎపి అగ్రస్థానం

## వృద్ధాప్య పెన్షన్ వచ్చే జనవరి నుంచి రూ. 3వేలు

● రాష్ట్రంలో 14.02 శాతానికి పెరిగిన తలసరి ఆదాయం ● ఇచ్చిన హామీలు 95 శాతం పైగా అమలు ● నా ప్రయాణం పేదలతో, యుద్ధం పెత్తందారులతో.. ●అసెంబ్లీలో గవర్నర్‌కు ధన్యవాద ప్రసంగంలో సిఎం జగన్



బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం జగన్

**విజయవాడ.మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పరిపాలనలో, రాజకీయ వ్యవస్థలో గొప్పమార్పులను తీసుకుని వచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదని సిఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో 45 నెలల తమ ప్రభుత్వంలో అభివృద్ధి, అభ్యున్నతిలో స్పష్టంగా జగన్ మార్కు కన్పిస్తుందన్నారు. మన ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా (రోల్‌మోడల్)గా ఉందన్నారు. వరుసగా మూడో సారి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటి స్థానంలో నిలిచామన్నారు. పారిశ్రామిక రంగంలో తిరుగులేని మార్పును శ్రీకారం చుట్టామన్నారు. గతంలో లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయన్నారు.

జిఐసి ద్వారా రూ.13.50 లక్షల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రం 2021-22 మధ్య 11.2శాతం ఆర్థిక వృద్ధి రేటుతో దేశంలోనే ఎపి నెంబరు వన్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం 14.02 శాతం జిడిపి పెరిగిందన్నారు.మన ప్రభుత్వం ద్వారా ప్రతి నెల 64లక్షల మంది పెన్షన్ అందుకుంటున్నారన్నారు.ఇప్పుడు వారికి ఒక్కొక్కరి రూ.2750 లభిస్తున్న పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నాటికి రూ.మూడువేలకు పెంచి అందిస్తామన్నారు. విద్యావిధానంలో వినూత్న మార్పులు తీసుకుని వచ్చామన్నారు.ఆరవ తరగతి నుంచే డిజిటల్ క్లాసులు ఉంటాయన్నారు. విద్యావిధానం ఆంగ్లమాధ్యమంతో పాటు సమాంతరంగా వారికి పాఠ్యంశాల పుస్తకాలను ఆంగ్లం, తెలుగులో ఇస్తున్నామన్నారు. కార్పోరేట్ ≫6



## 'జనసేన జెండా పవన్‌ది.. అజెండా చంద్రబాబుదే'

**సచివాలయం, మార్చి15, ప్రభాతవార్త:** జనసేన జెండా పవన్‌కల్యాణ్‌దే అయినప్పటికీ అజెండా అంతా టిడిపి అధినేత చంద్రబాబుదేనని రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. బుధవారం మీడియా పాయింట్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2014, 2109 వేరువేరు పార్టీలతో పొత్తులు పెట్టుకున్నారని సొంతంగా పోటీచేసి ధైర్యంగా ముందుకెళ్లే ధైర్యం పవన్‌కి లేదన్నారు. కులప్రస్తావన లేని పార్టీగా చెప్పుకుంటూ కులాన్ని తాకట్టుపెట్టేలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చేందుకు కాదని జగన్‌ను ఓడించేందుకు పార్టీకి ఓటు వేయాలలని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాజకీయ పార్టీ నడిపే లక్షణాలు, ఓర్పు, నేర్పు, జనసేన నేతకు లేవని తెలిపారు. అసెంబ్లీకి రావాలని ఉత్సాహం ప్రదర్శిస్తున్నారని.. అంత ఉత్సాహం ఉంటే మేమే పవన్‌కు అసెంబ్లీ పాస్‌లు పంపిస్తామని వచ్చి చూసివెళ్లొచ్చన్నారు.

# వృద్ధిరేటు 16.2 శాతం

## భారత్ సగటు వృద్ధికంటే ఎక్కువ

### సామాజిక ఆర్థిక సర్వేను ఆవిష్కరించిన సిఎం జగన్




సామాజిక ఆర్థిక సర్వేను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో సిఎం ఛాంబర్‌లో 2022-23 సామాజిక ఆర్థిక సర్వేను సిఎం జగన్మోహనరెడ్డి బుధవారం విడుదల చేసారు. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి.ఈ నెల 16వ తేదిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశ పెడుతున్నారు.ఈ సందర్భంలోనే రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వేను సిఎం జగన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం అనంతరం మీడియాతో ఎపి ప్రణాళిక శాఖా కార్యదర్శి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రగతిలో ఎపి నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. అఖిల భారత సగటు వృద్ధి కన్నా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని కనబరుస్తుందన్నారు.

ఎపి అభివృద్ధి 16.2శాతం నమోదైనట్లు ప్రకటించారు. విద్య,ఆరోగ్య రంగాల్లో అనుహ్య అభివృద్ధి సాధించామన్నారు. శిశు మరణాలు గణనీయంగా తగ్గాయన్నారు. రూ.13.17కోట్లు జీఎస్డీపీ నమోదైందన్నారు. గతంతో పోల్చితే రూ.1,18 లక్షల కోట్లు జీఎస్డీపీ పెరిగిందని వివరించారు. వ్యవసాయంలో 13.18శాతం,పరిశ్రమలలో 16.36శాతం, సేవారంగంలో 18.91శాతం వృద్ధి నమోదైందన్నారు. 36శాతం కంట్రిబ్యూషన్ వ్యవసాయం నుంచి వస్తోందన్నారు. అన్ని రంగాల్లోను అభివృద్ధి కనిపిస్తోందన్నారు.ఆలిండియా యావరేజ్ కన్నా ఎపి తలసరి ఆదాయం ఎక్కువ అన్నారు. ఎపి అభి వృద్ధి 16.2శాతం నమోదైందన్నారు. 36 శాతం కంట్రిబ్యూషన్ వ్యవసాయం నుంచి వస్తోందన్నారు. విద్య, ఆరోగ్యరంగాల్లో అనుహ్య అభివృద్ధి సాధించామన్నారు. శిశు మర ≫2




## ఎపి జిఎని సమావేశాలకు పిలవండి

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్వహించే సమావేశాలకు సూర్యనారాయణ నేతృత్వంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని కూడా ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఉద్యోగుల బకాయిలకు సంబంధించి ఇటీవల చర్చలు జరిపిన మంత్రివర్గ ఉప సంఘం ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని ఆహ్వానించలేదు. ఎపిజిఎ అధ్యక్షుడు దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఉద్యోగులతో చర్చలకు ప్రభుత్వం తమను ఆహ్వానించలేదని ఫిర్యాదులో హైకోర్టుకు వివరించారు. ఉద్యోగులతో జరిపే చర్చలకు తమను పిలిచే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సూర్యనారాయణ వాదనలు పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ప్రభుత్వం ఎంప్లాయిస్‌తో నిర్వహించే సమావే ≫2



స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి సభ్యులు

## 12 మంది టిడిపి సభ్యుల సస్పెన్షన్

### వైఎస్సార్సీ రెబల్ అభ్యర్థి కోటంరెడ్డి, టిడిపి సభ్యులు రామానాయుడు, పయ్యావుల సమావేశాలు ముగిసేదాకా సస్పెన్షన్

### మిగిలినవారు ఒక్కరోజు మాత్రమే

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ బుధవారం రసవత్తరమైన పరిస్థితి నెలకుంది. వైఎస్సార్సీ రెబల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో సహా ఇద్దరు టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడులను అసెంబ్లీ సమావేశాలు జరిగినంత కాలం సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.వీరితో పాటు బెండాళం అశోక్, అచ్చెన్నాయుడు,ఆదిరెడ్డి భవాని,నిమ్మకాయల చిన రాజప్ప, గణబాబు, గద్దె రామ్మోహన్, రామ రాజు, ఏలూరి సాంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి, రవికుమార్‌లను ఒక రోజు పాటు సస్పెండ్ చేసారు.దీంతో సభనుంచి 12 మందిని సస్పెండ్ చేసారు.సభను పక్కత్రోవ పట్టించినందుకు,సభా కార్యకలాపాలకు పదే,పదే అడ్డు తగిలినందుకు సస్పెండ్ చేస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారామ్ తెలిపారు. మొదట ఇద్దరు ≫2



## నేను మూడోకన్ను తెరిస్తే..

### తెనాలి సభలో బాలకృష్ణ

**గుంటూరు, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** చలనచిత్రాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు.. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గుంటూరుజిల్లా తెనాలిలో జరిగిన కార్యక్రమంలో బాలయ్య ప్రసంగించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల నరసరావుపేట నియోజకవర్గంలోని ఒక తిరునాళ్లలో బాలకృష్ణ పాట వేసిన వైఎస్సార్సీ కార్యకర్తను స్థానిక ఎమ్మెల్యే దుర్భాషణలాడాడంటూ వచ్చిన టాక్‌పై బాలకృష్ణ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. సినిమా, రాజకీయం నాకు రెండుకళ్ల లాంటివన్నారు. తాను కానీ మూడోకన్ను తెరి చానా? అంటూ వ్యాఖ్యలుచేశారు. రాజకీయాల పరంగా రండిచూసుకుందామని, అంతేకానీ సినిమాల విషయాల్లోకి బాలకృష్ణ పాట అంటూ ఇంత నీచానికి దిగజారిపోయి ప్రవర్తించటం సరికాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రతపడండంటూ హెచ్చరించారు.

# 4,534 మందికి కాంట్రాక్టు ఉద్యోగాలు

## 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు శుభవార్త

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు కాంట్రాక్టు పద్దతిలో ఎస్‌జీటీలుగా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం జీవో నెంబరు 27న విడుదల చేసింది.ఈ ఉత్తర్వులను అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా 4,534 మంది క్వాలిఫైడ్ అభ్యర్థులు కాంట్రాక్టు పద్దతిలో నియామకం పొందనున్నారు.వీరందరికి కౌన్సిలింగ్ నిర్వహించి నియామకపు ఉత్తర్వులు ఇవ్వాలని కమీషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ నెలాఖరులోపు అభ్యర్థులందరికి నియామకపు పత్రాలు ఇవ్వనున్నారు.సీఎం జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ నెలాఖరులోపు అభ్యర్థులందరికి నియామకపు పత్రాలు ఇవ్వనున్నారు.ఇచ్చిన మాటను అనుసరించి 4,534 మందికి డీఎస్సీ 1998లో సాధించిన అర్హత కారణంగా ఉద్యోగాలు ఇచ్చినందుకు ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య చైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్య, ఆరోగ్య శాఖలో 1,610 పోస్టుల భర్తీ

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అవసరాలకు అనుగుణంగా మరో 1610 పోస్టుల భర్తీకి ఆమోదం తెలుపుతూ వైద్యారోగ్యశాఖ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా ఏర్పడేప 88 పీహెచ్‌సీలకు 1232 ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీలకు అనుబంధంగా ఏర్పాటు చేయనున్న 63 పీహెచ్‌సీల్లో 378 పోస్టుల భర్తీకి ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రజారోగ్య శాఖ పంచాలకులు డాక్టర్ రామిరెడ్డి తెలిపారు.ఈ జాబితాలో వైద్యులు,హెల్త్ సూపర్‌వైజర్ తదితర పోస్టులు ఉన్నాయి.ఎంపిక చేసిన పోస్టులకు జిల్లాలవారిగా నియామకాలు జరుగుతాయని వెల్లడించారు.కొత్తగా సృష్టించిన పోస్టులో 302 సివిల్ అసిస్టెంట్ సర్జన్, 264 స్టాప్‌నర్స్,151 ఎంపీహెచ్‌ఈవో/సిహెచ్‌వో ఇతర పోస్టులు ఉన్నాయన్నారు. ఇప్పటికే వైద్యశాఖలో ప్రభుత్వం 50వేలకు పైగా పోస్టులను భర్తీ చేసింది. కొత్తగా భర్తీ చేసే సిబ్బందితో వైద్యసేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయన్నారు. ≫2



## ఆందోళన చేస్తున్న కోటంరెడ్డిపై మండిపడిన మంత్రులు బుగ్గన, అంబటి

కూర్చుంటే సమస్యపై ప్రభుత్వం స్పందిస్తుందని నచ్చజెప్పిన స్పీకర్ తమ్మినేని

# సభలో రభస

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు బుధవారం రెండవ రోజు కొనసాగుతున్నాయి. శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం వాడిగా వేడిగా సాగింది.శాసనసభ ప్రారంభం కాగానే స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రశ్నోత్తరాలకు అవకాశం కల్పించారు.తెలుగుదేశం పార్టీ శాసన సభా పక్ష ఉపనేత కింజరపు అచ్చెన్నాయుడు ఉత్తరాంధ్రకు ప్రయోజనం కలిగించే సాగునీటి పథకాలకు నాలుగేళ్లుగా అన్యాయం జరుగుతుందన్నారు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు,మహేంద్ర తనయ ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు,పలాస,కాశీబుగ్గలకు సాగునీరు అందించాలన్నారు.వంశధార- నాగవళిని పూర్తి చేయాలన్నారు,ఈ సందర్భంలో ఆయనకు మంత్రి అంబటి రాంబాబు బదులిచ్చారు. ఆయన జవాబు ఇస్తున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని టిడిపి శాసనసభ్యులు కొందరు నినాదాలు చేసారు.ఈ అంశంపై స్పీకరు తమ్మినేని సీతారామ్ వారిని మందలించారు.ఉత్తరాంధ్రకు అన్యాయమే జరుగుతుందన్నారు.అధికార పార్టీ శాసనసభ్యులు చింతలరామచంద్రరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, అబ్బాయి చౌదరిలు అడిగిన ప్రశ్నలకు వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్దన్ బదులిస్తూ రాష్ట్రంలో వరికి ప్రత్యామ్నయ సాగుకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.బోరుల కింద వరిసాగు నిలిపివేయాలని కోరుతున్నట్లు మంత్రి తెలిపారు. తన నియోజకవర్గ ≫2

## అధికార లాంఛనాలతో విజయ రామారావు అంత్యక్రియలు

7లో



బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయ, తదితరులు

# మూకుమ్మడిగా ఢిల్లీలో భారీ ర్యాలీ

## పార్లమెంటునుంచి ఇడివద్దకు తరలిన 16 విపక్షాల ఎంపీలు

### అదానీ గ్రూపుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్

**న్యూఢిల్లీ, మార్చి 15:** దేశంలోని ప్రధాన ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ సమిష్టిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌వద్దకు ర్యాలీతీసాయి. బుధవారం ఇడి డైరెక్టరేట్ కార్యాలయం వరకూ ర్యాలీతీసిన విపక్ష నేతలు అదానీ గ్రూపుపై విచారణచేపట్టాలని డిమాండ్‌చేశాయి. అవినీతి విధానాలు, మనీలాండరింగ్, డొల్లకంపెనీలతో అవకతవకలపై సమగ్ర విచారణచేపట్టాలనికోరాయి. ఇడి డైరెక్టర్ ఎస్‌కె మిశ్రాకు పంపించిన ఇమెయిల్‌లో పార్టీలనాయకులు దర్యాప్తుసంస్థ తన పరిధిని కుదించుకోకూడదని, అలాగే పరిధిని అతిక్రమించడం కూడా మంచిదికాదన్నారు. కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, జెడియు, ఎస్‌ఎస్‌యుబిటి, ఆర్జెడి, డిఎంకె, జెఎంఎం, ఆప్, ఐయుఎంఎల్, విసికె, కేరళకాంగ్రెస్ ఇతర పార్టీలనాయకులు మొత్తం సంతకాలుచేసారు. ర్యాలీలో విపక్ష నేతలను విజయ్‌చౌక్‌వద్దనే పోలీసులు నిలిపివేసారు. పార్లమెంటు హౌస్‌నుంచి ర్యాలీగా వచ్చిన వీరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు అదానీ అంశంపై దర్యాప్తుచేయాలని ఫిర్యాదుచేసేందుకు వచ్చారు. రాజకీయ దురభిమానంతోనే ఇడి ఇటీవల అనేక కేసులు చేపట్టిందని, సెబి, సిబిఐ పరిధిని అతిక్రమించి ఇడి వ్యవహరించడం కూడా మంచిదికాదన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నియమించిన కమిషన్‌ను కూడా వారు గుర్తుచేసారు. ఇడి తన బాధ్యతలను అతిక్రమించకూడదని, పరిధిని మించకూడదని ఆయన సూచించారు. గడచిన మూడునెలలుగా అనేక కీలకమైన సాక్ష్యాధారాలు అదానీగ్రూప్‌పై పబ్లిక్ డొమైన్‌లో లభించినా ఇడి ఎందుకు చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ఇటువంటి కేసులను ఇడి నిష్పక్షికంగా దర్యాప్తు చేయాలని, కనీసం ప్రాథమిక దర్యాప్తును కూడా చేపట్టకపోవడంపై అనుమానాలు పెరుగుతున్నాయని హిండెన్‌బర్గ్ సంస్థచేసిన ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయని వాటిపై ఎందుకు దృష్టిసారించలేదని పేర్కొన్నారు. అందువల్లనే సమిష్టిగా ఈ ఫిర్యాదునుచేస్తున్నామని, ఆదానీగ్రూప్‌కు ఉన్న సంబంధాలు, ఆర్థిక వ్యవస్థపై వాటిప్రభావం, ప్రజాస్వామ్య వ్యవస్థపై చూపిస్తున్న ప్రభావం వంటి వాటిని పట్టించుకుని దర్యాప్తు చేయాలని సూచించారు. మొత్తం 16 విపక్షాలకు చెందిన ఎంపీలు అదాని స్కామ్‌పై దర్యాప్తుచేయాలని ఇడికి ఫిర్యాదులుచేసామని, అయితే మమ్మల్ని ఇడి కార్యాలయానికి వెళ్లకుండా నిలిపివేసారని, అందువల్లనే ఇమెయిల్‌ద్వారా ఫిర్యాదుచేసామన్నారు. ఇప్పటివరకూ అదానిగ్రూప్ వ్యవహారాలను పెద్ద ఎత్తున దుమారం లేవనెత్తిన ఇడి కనీసం పట్టించు కున్న సందర్భాలు లేవని విపక్షనేతలు ఆరోపిం చారు. ఆదానిగ్రూప్ వివిధ ప్రభుత్వరంగ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నదని, అలాగే 2021 సెప్టెంబరులో ముంద్రా పోర్టునుంచి రవాణా అవు తున్నట్లు అనుమానించినడ్రగ్స్‌ను పట్టుకున్నారని, ఆ పోర్టు నిర్వహిస్తున్న కంపెనీపై కూడా ఎలాంటి విచారణచేయలేదని విపక్షాలు ఆరోపించాయి.

# సభలో రభస

≫ సమస్యలపై అసెంబ్లీ వేదికగా నెల్లూరు గ్రామీణ ఎంఎల్ఎ,అధికార పార్టీ రెబల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో నిలబడి ఆందోళన నిర్వహించారు.ఆయన తన సీటు దగ్గర నిలుచుని ప్లకార్డుతో ఆందోళన తెలిపారు.దీంతో స్పీకర్ తమ్మినేని సీతారామ్ జోక్యం చేసుకుని ఆయన ప్రభుత్వానికి సమస్యలు చెప్పుకోవాలంటే తాను ప్రభుత్వానికి తెలియజేస్తానన్నారు.మీరు చేస్తున్న ప్రొటెస్టును హౌస్ తాను గుర్తించామన్నారు.మీరు కంటిన్యూగా ఇలా చేయడం సరికాదు,మీరు కూర్చుంటే ప్రభుత్వం స్పందిస్తుందన్నారు.తన నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తేనే ఆందోళన విరమిస్తానంటూ నిరసన విరమిస్తానంటూ పట్టుబట్టారు.ఆయన సమావేశానికి హాజరయ్యే క్రమంలో బయట నిరసన తెలిపారు.తన నియోజకవర్గంలోని సమస్యల ప్లకార్డులను ప్రదర్శిస్తూ అసెంబ్లీకి పాదయాత్రగా వెళ్లారు.తరువాత అసెంబ్లీలో ఆయన ఆందోళన చేసారు.అంతేకాకుండా ఎంఎల్‌సీ ఎన్నికల్లో తన అంతరాత్మ ప్రబోధానుసారం ఓటువేయనున్నట్లు వెల్లడించారు.ఈ క్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఉద్వేగంతో మాట్లాడారు.కోటంరెడ్డిని ద్రోహి అని ఆరోపించారు. టిడిపి ఆడించినట్లు ఆడితే ఆయన పిచ్చిపేపలు వేస్తే తగిన మూల్యం చెల్లిస్తావన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ కోటంరెడ్డి వైఖరిని మార్చుకోవాలన్నారు.శాసనసభా విధానాలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని హెచ్చరించారు.మంత్రి జోగి రమేష్‌కూడా కోటంరెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.టిడిపి సభ్యుడు సాంబశివరావు,సత్యప్రసాద్‌లు అడిగిన ప్రశ్నలకు విద్యామంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ టిడిపి హయంలో 5వేల పాఠశాలలను మూసివేసారన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడువేల స్కూల్స్ తెరిపించామన్నారు. కిలో మీటరు పరిధిలో వున్న పాఠశాలలను విలీనం చేసామన్నారు. ఎక్కడా పాఠశాలలను మూసివేయలేదన్నారు. గతంలో అయిదు తరగతులకు ఒకే టీచరు ఉండేవారన్నారు.ఇప్పుడు మూడవ తరగతి నుండే పాఠ్యాంశాల వారిగా ఉపాధ్యాయులను నియమించామన్నారు.తమ ప్రభుత్వంలో నాడు,నేడు కింద పలు సంస్కరణలు చేపట్టినట్టు తెలిపారు.సీఎం జగన్ నేతృత్వంలో విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.నాడు,నేడు కింద పాఠశాలల రూపు రేఖలు మారాయన్నారు. ఈ దశలో టిడిపి ఎంఎల్ఏ డోల బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ మంత్రులకు విద్యాశాఖాధికారులకు సమన్వయంలేదన్నారు.విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నవంబర్ 10 నమీక్షలో ప్రభుత్వపాఠశాలల్లో 3.95లక్షల మంది తగ్గారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో పాఠశాలలు పెడితే వాటిని తీసేసారన్నారు.మంత్రి అప్పలరాజు నియోజకవర్గంలో అనేక పాఠశాలలను మూసేశారన్నారు. ప్రపంచ బ్యాంకు నిబంధనలకు సంబంధించి పాఠశాలలను విలీనం చేసారని విమర్శించారు.దీంతో బదులిస్తూ తీవ్ర స్థాయిలో బొత్స మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క పాఠశాలను మూసినట్లు నిరూపించినా తాను రాజీనామా చేస్తానన్నారు. ఎపిలో 102శాతం అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. శాసనసభ ఈ రోజు తొమ్మిది గంటల ప్రాంతంలో సమావేశమైంది అక్కడ నుండి సుమారు90నిమిషాలు ప్రశ్నోత్తర సమయం సాగింది.దాదాపు ఈ కార్యక్రమంలో అధికార విపక్షాల సభ్యులు పరస్పరం వాడి విమర్శలు చేసుకున్నారు. టిడిపి సభ్యులు గద్దె ప్రసాద్, అనగాని సత్యప్రసాద్,రామప్ప తదితరులు స్పీకరు తమకు అవకాశం ఇవ్వడం లేదంటూ పలు పర్యాయాలు ఆరోపించారు.స్పీకరు తమ్మినేని సమన్వయంతో వ్యవహరించి,వాటిరోపణలు తిప్పికొట్టారు.సభలో టిడిపి సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయంలో అవకాశం వచ్చినప్పుడు కొందరు మంత్రులు అందుబాటులో లేరు,దాంతో వాటిని వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని ప్రకటించారు.దాంతో టిడిపి సభ్యులు మంత్రులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.వారు ఆందోళన చెందనవసరం లేదని,ఈ సెషన్‌లోనే వారి ప్రశ్నలకు మంత్రులతో సమాధానం చెప్పిస్తామని స్పీకరు ప్రకటించారు.దాంతో టిడిని సభ్యులు శాంతించారు.

# సభ్యుల సస్పెన్షన్

≫ టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడును మాత్రమే సస్పెండ్ చేసారు.గవర్నర్ రిసీవింగ్ అంశంపై సభలో చర్చ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పదే,పదే అడిగారు. ఆయనకు తోడుగా రామానాయుడు బిగ్గరగా నినాదాలు చేసారు, స్పీకరును ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యానాలు చేసారు.పోడియం వద్దకు వెళ్లి ఆందోళనచేసారు. వారిని ఈ సెషన్ మొత్తం శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సూచన మేరకు బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేసారు.ఈ క్రమంలో మిగిలిన టిడిపి సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్ళి ఆందోళనకు దిగారు.ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా అంటూ స్పీకరుతో వాగ్వాదానికి దిగారు.తమపై ఈ చర్యలు ఏమిటని వారు పదే,పదే గుచ్చిగుచ్చి అడుగుతూ నినాదాలు చేయడంతో స్పీకరు తీవ్ర అసహనాన్ని ప్రదర్శించారు.సభా నిబంధనలకు విరుద్దంగా గవర్నర్‌పై ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తారా? అంటూ మండిపడ్డారు.



బుధవారం న్యూఢిల్లీలో ఎస్‌సిఒ సభ్యదేశాల సదస్సుకు హాజరైన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

# పోలవరం ప్రాజెక్టు రిజర్వాయర్ ఎత్తు తగ్గింపునకు ఒప్పుకోవద్దు

## సిఎం జగన్‌కు మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావు లేఖ

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు వ్యయం తగ్గించడానికి రిజర్వాయర్ ఎత్తును +140 అడుగులకు కుదించడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించొద్దని సిఎం జగన్‌కు రాజ్యసభ మాజీ సభ్యుడు,కాంగ్రెస్ నాయకుడు కెవిపి రామచంద్రరావు సూచించారు.కేంద్రంతో రాజీపడితే రాష్ట్రానికి ద్రోహం చేసినట్లేనని పేర్కొన్నారు.ఆయన ఆ మేరకు సిఎం జగన్‌కు లేఖ రాసారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రం చేతిలో ఉన్నందున,ఎత్తు తగ్గించడానికి కేంద్రం ఎంత ఒత్తిడి చేసినా, ఇతర రాష్ట్రాల అభ్యంతరాలనో, భూసేకరణ,పునరావాస, పునర్ నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కావాలని కారణంగా చూపించినా అంగీకరించొద్దని విజ్ఞప్తి చేసారు.పునర్ నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కావాలని కారణంగా చూపించినా అంగీకరించవద్దన్నారు.పోలవరం పూర్తి స్థాయిలో త్వరితగతిన నిర్మించి రాష్ట్ర ప్రజలకు అందించడానికి కట్టుబడి ఉంటారని ఆశిస్తున్నట్లు కెవిపి రామచంద్రరావు సిఎం జగన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. మీ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ప్రాజెక్టు అథారిటీ నిర్మాణ బాధ్యత అప్పగించారన్నారు.అయినప్పటికీ ఆశించిన విధంగా పనులు జరగడం లేదన్నారు. ప్రాజెక్టు పూర్తి ఖర్చు కేంద్రమే భరించాలన్నారు.రాష్ట్రంపై వేయకూడదని 2017లో తాను హైకోర్టులో వ్యాజ్యం వేసానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కౌంటర్ దాఖలు కానందున అది ఇంకా పెండింగ్‌లోనే ఉందన్నారు. ఎపి పునర్వవస్థీకరణ చట్టం సెక్షన్ 90 ప్రకారం పోలవరం ప్రాజెక్టు పూర్తి ఖర్చు బాధ్యత కేంద్రానిదేనన్నారు. ప్రాజెక్టు ఎత్తు కుదించి ఖర్చు తగ్గించేలా కేంద్రం రచించే ప్రణాళికలను అనుమతించవద్దని కెవిపి సీఎం జగన్‌కు రాసిన లేఖలో కెవిపి సూచించారు.

# పిలవండి

≫ శాలకు ఎపిజిఎని ఆహ్వానించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగలకు ఒకటో తేదిన వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ ఎపిజిఎ నాయకులు గవర్నర్‌కు ఫిర్యాదు చేసారు.ఈ అంశాన్ని ప్రభుత్వంతో పాటు ఇతర ఉద్యోగసంఘాలు తప్పుపట్టాయి. ప్రభుత్వం ఎపిజిఎని ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని నోటీసులు ఇచ్చింది.దీనిపై ఎపిజిఎ నాయకులు హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.ఈ క్రమంలో ఎపిజిఎని ఇటీవల మంత్రి వర్గ ఉపసంఘం సమావేశానికి దూరంగా పెట్టింది.తమను ప్రభుత్వ సమావేశాలకు పిలవాలంటూ ఏపీజీఏ హైకోర్టును ఆశ్రయించింది.

## ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య ఆరోగ్యశాఖలో ఇప్పటికే పలు సంస్కరణలు చేసింది.తాజాగా వైద్య ఆర్యోశాఖలో నియామకాలకోసం ప్రత్యేకంగా ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు (ఎపిఎంఎస్ఆర్‌బీ) ఏర్పాటు చేసింది.ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర,జోనల్,జిల్లా స్థాయిలో వైద్య ఆరోగ్యశాఖలో పోస్టుల భర్తీకి కొత్తగా ఎపిఎంఎస్ఆర్‌బీని ఏర్పాటు చేసారు.17 పోస్టులతో బోర్డును ప్రభుత్వం ఈ బోర్డును ఏర్పాటు చేసింది.బోర్డుకు చైర్మన్‌గా వైద్య,ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.మెంబర్ సెక్రటరీగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి, మెంబర్‌గా వైద్య,ఆరోగ్య శాఖ నుంచి జెడీ(అడ్మిన్) స్థాయి అధికారిని ప్రభుత్వం నియమించింది.ఇప్పటి వరకు వైద్యులు, నర్సులు,పారా మెడికల్ సిబ్బంది నియామకంలో రాష్ట్ర,జోనల్, జిల్లాస్థాయి అధికారులకు వెసులుబాటు కల్పిస్తూ ఎపి మెడికల్ సర్వీస్ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసింది.బోర్డు ఏర్పాటుతో హెచ్‌వోడి,జోనల్, జిల్లా స్థాయి ఆస్పత్రులపూ మరింత దృష్టిని కేంద్రీకరించే వీలుంటుంది.ఎప్పుడు ఎర్పడిన ఖాళీలను అప్పుడే నియమించేలా ఇప్పటికే సీఎం జగన్ ఆదేశాలిచ్చారు.అందుకు అనుగుణంగా ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూటమెంట్‌బోర్డు ఏర్పాటు చేసారు.

# 1,610 పోస్టుల భర్తీ

≫ ప్రభుత్వం వైద్యాన్ని ప్రజల ముగింటకు తీసుకుని వెళ్లే క్రమంలో 10వేల వరకు విలేజీ క్లినిక్ వ్యవస్థను తీసుకుని వస్తోంది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోంది.వీటి వలన వైద్యసేవలు ఇంటికి సమీపంలోనే అందు బాటులోకి వస్తాయి,ఈ క్రమంలో వ్యవస్థలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత్వం అదనపు పోస్టులను భర్తీ చేస్తోంది.

# దేశానికి విద్యావంతుడైన ప్రధాని కావాలి

## మోడీనుద్దేశిస్తూ కేజ్రీవాల్ వ్యంగ్యాస్త్రాలు

**భోపాల్, మార్చి 15:** ప్రధాని మోడీనుద్దేశిస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశానికి చదువుకున్న ప్రధాని కావాలని కేజ్రీవాల్ అన్నారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ ర్యాలీలో కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. సిసోడియాను జైలుకు పంపిన రోజే ఈ దేశానికి విద్య ప్రాధాన్యత తెలిసిన వ్యక్తి ప్రధాని కావాల్సిన అవసరమున్నదని భావించానన్నారు. మధ్యప్రదేశ్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం తాము అధికారంలో ఉన్న ఢిల్లీ, పంజాబ్‌ల్లో వాటిని అమలు చేస్తున్నామని తెలిపారు. కేజ్రీవాల్‌తోపాటు పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ కూడా ర్యాలీలో పాల్గొన్నారు. మధ్యప్రదేశ్ ప్రజలు కాంగ్రెస్‌కు 45 యేళ్లు, బిజెపికి 30 యేళ్లు పాలించే అవకాశమిచ్చారు. తమ పార్టీకి ఓ అవకాశమివ్వాలని కేజ్రీవాల్ కోరారు. ఈ యేడాది చివరన మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. జైలుకు వెళ్లిన తమ మంత్రుల్లో ఒకరు ఢిల్లీలో విద్య కోసం, మరొకరు వైద్యం కోసం కృషి చేశారని కేజ్రీవాల్ అన్నారు. కరోనా సమయంలో ప్లేట్లు వాయించాలని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ..కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ప్రధాని స్థానంలో ఉన్న వ్యక్తి తక్కువ విద్యావంతుడు కావడం వల్లే ప్రజలకు అలాంటి సూచన చేశారని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. అందుకే తాను విద్యావంతుడైన ప్రధాని అవసరాన్ని చెబుతున్నానన్నారు.

# వృద్ధిరేటు 16.2 శాతం

≫ ణాలు గణనీయంగా తగ్గాయన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్లు 30.65లక్షల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి భారీ కేటాయింపులు,మౌలిక సదుపాయాల కోసం జగనన్న కాలనీలకు రూ.,32,900కోట్లు కేటాయించారు రైతు భరోసా కోసంరూ.27,063కోట్లు కేటాయించారు.పంటల బీమాకు రూ.6,872కోట్లు కేటాయించారు.ప్రతి నెలా ఒకటో తేదిన వైఎస్సార్ ఫించన్ కానుక కింద ప్రతి నెల 64,45లక్షల మందికి రూ.66,828.,79 కోట్లు పెన్షన్ పంపిణీకి కేటాయించారు. .వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు,81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీకి కేటాయించారు, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలుకు కేటాయించారు.జగనన్న చేదోడు ద్వారా 3,36లక్షల మందికి రూ.927,49కోట్లు పంపిణీకి కేటాయించారు.15.14 లక్షల ఎస్సీ 4.5 ఎస్టీ కుటుంబాలకు జగ్జీవన్ కింద200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నామన్నారు. శాసనసభలో రేపు ఆర్థిక ప్రణాళికను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెడతారు.ప్రభుత్వం బడ్జెట్‌లోసంక్షేమంతో పాటు వ్యవసాయం, విద్య,వైద్యరంగాలకు ప్రాధాన్యత ఉంటుందంటున్నారు. సిఎం జగన్‌కు ఇది పూర్తి స్థాయి చివరి బడ్జెట్ కావడంతో 2.60లక్షల కోట్లు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.ఈ సారి బడ్జెట్‌లో జీఐసీ ప్రస్తావన కీలకం కానున్నది,ఈ సామాజిక ఆర్థిక సర్వే కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,సిఎస్ జవహర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**16-3-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
నవమి మ.01-04; పూర్వాషాఢ రా.01-44
వర్జ్యం మ.12-13 ల 01-43
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రత్యర్థుల వల్ల సమస్యలు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగులకు శుభ యోగం.

**మిథునం:** రుణాలు లభిస్తాయి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**కర్కాటకం:** ఖర్చులు అధికం. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేయలేరు.

**సింహం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం వృద్ధి.

**కన్య:** సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**తుల:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** చోర భయం పొంచి వుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. దేశ సంచారం చేస్తారు.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం:** పాప కార్య చింతన మంచిది కాదని తెలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 227723
2nd Prize Rs.7000/- 73528
3rd Prize Rs.3500/-
17367 19272 19586 24061 37591
43116 59210 66767 93063 95607
4th Prize Rs.200/-
0132 0314 1278 1838 7036 7299 7563
7996 8218 9875
5th Prize Rs.100/-
0285 1650 2828 3802 6139 7095 7314
8304 8755 9917
6th Prize Rs.50/-
0042 1715 2943 5065 6319 7490 8599
0064 1723 2974 5122 6452 7493 8765
0213 1729 3073 5248 6507 7548 8904
0366 1840 3091 5264 6537 7656 9031
0484 1893 3294 5355 6553 7726 9043
0557 1940 3309 5358 6599 7746 9045
0561 1972 3458 5424 6606 7810 9426
0716 1986 3524 5575 6734 7883 9659
1142 2179 3572 5581 6775 7989 9859
1239 2221 4012 5653 6836 8114 9879
1311 2457 4035 5693 6869 8196
1359 2537 4320 5730 6992 8200
1472 2644 4330 5763 7156 8273
1519 2774 4726 5906 7173 8311
1604 2856 4815 6234 7349 8378

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 296256
2nd Prize Rs.7000/- 24064
3rd Prize Rs.3500/-
06338 13900 21041 23790 35177
58263 60861 76928 86533 89884
4th Prize Rs.200/-
0208 0488 0839 2821 5544 9026 9323
9545 9658 9908
5th Prize Rs.100/-
1230 2091 2856 4578 5007 6489 6663
6695 7798 9111
6th Prize Rs.50/-
0036 1239 3229 4184 5415 6581 8936
0046 1378 3259 4364 5450 6787 8981
0164 1490 3269 4368 5686 6866 9069
0250 1547 3272 4411 5697 6911 9166
0254 2267 3295 4464 5959 7005 9289
0314 2274 3345 4572 5978 7024 9318
0412 2355 3519 4666 6011 7162 9516
0516 2508 3610 4724 6014 7238 9849
0549 2584 3704 4816 6068 7519 9901
0857 2794 3882 4853 6211 7547 9954
0898 2840 3896 5056 6243 8147
0958 2944 3909 5101 6266 8242
1009 2979 3960 5197 6356 8388
1176 3004 3987 5252 6376 8666
1227 3172 4123 5310 6448 8825

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 696574
2nd Prize Rs.7000/- 02733
3rd Prize Rs.3500/-
22945 25556 29701 46746 47243
60479 76948 78232 78659 79857
4th Prize Rs.200/-
1124 1522 1941 4235 5101 5547 5826
6815 7557 8697
5th Prize Rs.100/-
0332 0426 1993 4162 5440 6004 6404
7013 8106 9083
6th Prize Rs.50/-
0119 0908 1940 3975 6401 7577 9415
0141 0910 1951 4452 6415 7804 9494
0229 0941 2290 4455 6592 7942 9575
0287 1024 2320 4539 6604 8095 9581
0295 1098 2362 4574 6869 8252 9592
0392 1169 2521 4718 6898 8452 9648
0419 1367 2815 4891 6977 8499 9759
0563 1427 3049 4943 7149 8556 9834
0585 1514 3369 4985 7152 8654 9879
0674 1531 3386 4990 7153 8731 9920
0692 1615 3577 5596 7154 8824
0747 1741 3672 5690 7181 8894
0873 1794 3703 5765 7399 8940
0893 1867 3737 6013 7432 9126
0900 1908 3856 6189 7559 9216

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 875631
2nd Prize Rs.7000/- 92819
3rd Prize Rs.3500/-
07631 10912 14384 17914 40621
47712 65429 66649 73078 83444
4th Prize Rs.200/-
2172 3100 5053 5087 5130 5288 5908
7259 8084 9689
5th Prize Rs.100/-
0850 1046 1922 3402 4966 5621 5755
7819 8028 9839
6th Prize Rs.50/-
0055 1631 2496 4213 5407 7158 8786
0056 1662 2509 4281 5434 7224 9132
0103 1717 2594 4283 5440 7228 9165
0234 1726 2624 4333 5544 7284 9231
0386 1734 3287 4385 5722 7445 9304
0490 1735 3429 4517 5745 7515 9394
0624 1802 3456 4703 5771 7749 9477
0682 1814 3572 4832 5976 8074 9647
0785 1931 3760 4964 6011 8182 9824
0901 1980 3840 5008 6422 8368 9872
0970 2002 3890 5011 6531 8374
1117 2079 3990 5093 6667 8377
1174 2105 4005 5203 6781 8495
1348 2165 4058 5322 6798 8527
1448 2284 4066 5401 7123 8675

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 924845
2nd Prize Rs.7000/- 02822
3rd Prize Rs.3500/-
21288 56834 60356 67447 74589
82008 82171 91970 95186 97086
4th Prize Rs.200/-
3167 3647 3750 3756 4676 5174 6754
8619 9234 9847
5th Prize Rs.100/-
0403 0830 2243 3751 4199 5857 6583
8295 8925 9763
6th Prize Rs.50/-
0165 1745 2942 4207 5345 7225 9191
0174 1776 2975 4220 5662 7270 9316
0457 2072 3030 4374 5694 7278 9418
0494 2099 3084 4408 5715 7322 9655
0594 2190 3101 4471 5800 7355 9688
0606 2241 3130 4570 6010 7597 9703
0675 2285 3322 4672 6162 7943 9768
0827 2317 3503 4749 6282 7949 9881
1013 2353 3556 4771 6307 8112 9899
1040 2375 3616 4914 6316 8366 9989
1053 2452 3617 5065 6523 8712
1173 2474 3645 5095 6555 9106
1377 2545 3761 5142 6729 9111
1661 2642 4015 5265 7044 9112
1734 2647 4082 5339 7205 9149

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 316897
2nd Prize Rs.7000/- 85462
3rd Prize Rs.3500/-
34055 35978 36693 46613 52625
53713 60591 68723 70463 94036
4th Prize Rs.200/-
0109 1402 1712 1941 2138 4601 4776
5587 7873 8123
5th Prize Rs.100/-
1709 4044 4536 4604 4840 5125 5823
7317 7709 8048
6th Prize Rs.50/-
0072 1297 2409 4891 6318 7758 8973
0214 1299 2462 4926 6417 7849 9021
0217 1365 2815 5152 6433 7879 9208
0369 1699 3043 5160 6596 7970 9253
0422 1725 3084 5177 6636 8004 9264
0563 1745 3208 5220 6815 8015 9403
0764 1786 3489 5397 6915 8108 9560
0785 1804 3490 5667 6934 8251 9578
0798 1805 3925 5689 7220 8404 9619
0810 1841 4108 5900 7294 8434 9830
0825 1921 4167 5924 7373 8501
0872 2066 4264 5959 7381 8554
0938 2098 4749 5960 7491 8730
1031 2237 4859 6032 7503 8742
1054 2263 4877 6139 7511 8816

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 198964
2nd Prize Rs.7000/- 07077
3rd Prize Rs.3500/-
10304 10361 18900 34576 46753
47019 64544 71232 76337 90382
4th Prize Rs.200/-
2213 2260 2606 2954 3501 4098 5483
6797 9500 9860
5th Prize Rs.100/-
0233 0572 1447 3141 3403 3577 4143
7999 9153 9851
6th Prize Rs.50/-
0115 1392 2680 4585 6485 8087 9345
0170 1543 2714 4741 6507 8091 9391
0210 1605 2759 4829 6577 8097 9451
0358 1626 2822 5106 6711 8123 9494
0365 1713 2837 5190 6872 8152 9546
0456 1873 2903 5245 6931 8273 9563
0511 1912 2961 5562 6985 8525 9647
0625 1986 2979 5858 7004 8618 9772
0681 2011 2987 5895 7270 8686 9897
0725 2226 3197 5934 7368 8783 9982
0750 2265 3323 5965 7552 8922
0988 2365 3427 6066 7615 8936
1080 2484 3557 6126 7631 8969
1144 2566 3924 6224 7698 8985
1337 2629 4161 6394 7749 9154

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 434251
2nd Prize Rs.7000/- 44595
3rd Prize Rs.3500/-
01802 09679 11904 57758 70873
71168 81575 85851 87265 93270
4th Prize Rs.200/-
4489 5390 5500 5746 6362 7231 8112
8347 8875 9848
5th Prize Rs.100/-
0006 1275 2223 2977 3042 4147 4894
6275 8116 9633
6th Prize Rs.50/-
0072 1640 2794 4491 6132 7957 9051
0128 1669 2809 4567 6284 7960 9105
0326 1818 2870 4773 6380 7989 9545
0354 2134 3013 4945 6664 8144 9566
0465 2233 3049 4997 6773 8199 9710
0635 2296 3086 5005 7076 8261 9760
0671 2376 3374 5198 7208 8358 9832
0795 2445 3509 5228 7224 8487 9926
1081 2479 3730 5379 7359 8618 9955
1120 2490 3762 5484 7458 8636 9978
1218 2559 3802 5497 7459 8686
1299 2640 3999 5574 7602 8781
1359 2648 4148 5688 7735 8808
1465 2652 4194 5880 7805 8954
1612 2654 4263 6049 7889 9005

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 253734
2nd Prize Rs.7000/- 54839
3rd Prize Rs.3500/-
01441 03189 06549 17048 25779
35157 46853 55974 71338 92023
4th Prize Rs.200/-
0626 3718 5061 7593 7854 8166 8210
8491 9260 9389
5th Prize Rs.100/-
1206 1678 2892 3191 3830 3862 4731
4875 7555 9678
6th Prize Rs.50/-
0192 1173 2409 3731 5599 7274 8945
0212 1275 2536 3851 5605 7371 8950
0270 1529 2714 4520 5773 7381 8992
0379 1543 2834 4548 5875 7416 9115
0503 1562 2943 4684 5967 7492 9203
0553 1605 2984 4749 6077 7998 9427
0575 1950 2991 5000 6084 8244 9559
0583 2101 3043 5092 6126 8302 9671
0588 2127 3276 5205 6325 8521 9691
0608 2138 3304 5213 6476 8585 9874
0609 2248 3407 5218 6656 8723
0669 2251 3515 5233 6676 8737
0845 2347 3559 5399 6679 8812
0929 2366 3574 5430 6782 8844
1103 2380 3714 5466 7016 8936

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 348867
2nd Prize Rs.7000/- 73428
3rd Prize Rs.3500/-
07409 24022 27811 40533 41696
52066 57074 74175 76192 86118
4th Prize Rs.200/-
0044 1835 2264 3322 5539 7032 7727
8342 9773 9790
5th Prize Rs.100/-
1093 2491 2501 4347 4543 4830 5444
5866 6806 8094
6th Prize Rs.50/-
0069 1109 2826 4171 6016 7857 9092
0127 1178 2979 4184 6019 7912 9145
0185 1223 3040 4316 6191 7968 9253
0193 1390 3073 4371 6215 8065 9277
0282 1844 3249 4388 6294 8118 9386
0364 1918 3371 4895 6436 8127 9409
0383 1932 3581 5067 6475 8183 9446
0393 1979 3618 5169 6689 8263 9494
0496 2440 3637 5230 6850 8315 9733
0549 2441 3711 5503 6870 8472 9980
0669 2488 3714 5635 7129 8523
0671 2492 3720 5653 7370 8625
0822 2534 3818 5675 7516 8739
0965 2558 3821 5876 7714 8851
1090 2560 3940 5882 7844 8928

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:15/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 831546
2nd Prize Rs.7000/- 24237
3rd Prize Rs.3500/-
13594 14569 24746 35561 39561
43957 45370 69348 83625 95644
4th Prize Rs.200/-
3161 4108 4859 6053 7063 7309 7554
8141 8281 9777
5th Prize Rs.100/-
0417 2216 3139 5136 5585 6255 7304
8291 8807 9942
6th Prize Rs.50/-
0009 1628 2961 4701 6034 7319 8626
0155 1634 2977 4785 6042 7340 8805
0270 1656 2989 4855 6056 7450 8870
0542 1740 3005 4861 6104 7479 8949
0709 1821 3070 4948 6115 7489 8978
0934 1842 3244 5038 6149 7516 9049
0983 1853 3249 5424 6281 7520 9166
1067 2020 3584 5447 6641 7563 9274
1325 2028 3650 5532 6654 7630 9604
1333 2058 3692 5695 6702 7704 9726
1344 2133 3780 5746 6703 7801
1357 2164 3897 5787 6737 8164
1465 2286 4092 5833 6878 8254
1499 2511 4297 5891 6929 8332
1618 2746 4392 5944 7121 8364

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 685379
2nd Prize Rs.7000/- 96453
3rd Prize Rs.3500/-
18566 24576 24703 35143 49789
52343 74228 83752 84561 94648
4th Prize Rs.200/-
0258 0399 2094 4143 4712 5683 6372
7967 8863 9281
5th Prize Rs.100/-
0469 2377 2899 3068 3781 4614 4678
5913 5927 7703
6th Prize Rs.50/-
0086 2265 3648 5428 6739 8174 9109
0490 2287 3698 5473 6829 8240 9132
0711 2336 3751 5474 7139 8308 9381
0775 2385 3883 5977 7151 8386 9388
0800 2480 3901 6061 7196 8493 9450
1198 2870 3976 6070 7218 8517 9593
1282 3049 4026 6144 7244 8658 9600
1762 3069 4219 6311 7265 8717 9754
1828 3242 4350 6472 7305 8725 9781
1839 3292 4539 6479 7350 8749 9853
1850 3378 4871 6483 7541 8810
2081 3404 4967 6485 7565 8821
2083 3417 5147 6526 7577 8935
2154 3534 5181 6666 7585 8939
2222 3614 5225 6707 7900 9026



# 17న మెట్లోత్సవం

## 18న సప్తగిరి సంకీర్తనా గోష్టిగానం

**తిరుమల, మార్చి 15ప్రభాతవార్త ప్రతినిధి:** తాళ్ళపాక అన్నమాచార్యుల 520వ వర్ధంతి వేడుకల సందర్భంగా తాళ్ళపాక, తిరుమల, తిరుపతిలో జరగనున్న కార్యక్రమాలకు సంబంధించి గోడపత్రికలను బుధవారం టిటిడి పరిపాలన భవనంలో ఆవిష్కరించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాలరావు, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణ శర్మ పాల్గొన్నారు. ఈనెల 18వతేదీ నుంచి 1వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో 17వతేదీ శుక్రవారం తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద ఉదయం 6గంటలకు మెట్లోత్సవం జరుగుతుంది. 18వతేదీ శనివారం సాయంత్రం తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో కళాకారులతో "సప్తగిరి సంకీర్తనా గోష్టిగానం"నిర్వహిస్తారు. తిరుపతిలోని అన్నమాచార్యకళామందిరంలో 18న సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం, 19నుంచి 21వరకు సాహితీసదస్సులు, సాయంత్రం సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి. 18నుంచి 21వరకు తాళ్ళపాకలోని ధ్యానమందిరం, 108అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద సాయంత్రం 6.30 గంటల నుంచి 9.30గంటల వరకు సంగీతం, హరికథ కార్యక్రమాలు జరగనున్నాయి.

# కాపు యువతను రెచ్చగొట్టి లబ్ధిని పొందాలనే భ్రమలో పవన్

## -పేర్ని నాని

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** కాపు యువతకు రెచ్చగొట్టి లబ్ధిని పొందాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ భ్రమలో ఉన్నారని ఏపీ సమాచార శాఖ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు.బందరులో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో ఆయన ఏమీ మాట్లాడారో ఆలోచిస్తే ఆయన ఉద్దేశం ఏమిటో అర్ధమైందన్నారు. పవన్ నిన్నా మొన్నటి దాకా తనకు కులం లేదంటూ చెప్పుకొచ్చారన్నారు.ఇప్పుడు ప్రత్యేకించి జెఎస్పీ ఆవిర్భావ సభలో కాపుకులాలను రెచ్చగొట్టే స్థితికి ప్రయత్నాన్ని విపరీతం చేసారని ఆరోపించారు. కాపులను చంద్రబాబుకు ఊడిగం చేయమని పరోక్షంగా చెప్పారన్నారు.అందరు ఏకమైనా తమ వైకాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేరన్నారు.,బీసీ కార్పోరేషన్లు ఏర్పాటును ఆయన తప్పుపట్టారన్నారు.పలు కులాల పేర్లు పలు పర్యాయాలు ఎత్తారన్నారు.ఆయన ఎవ్వరికి ఏమీ చేయడం లేదంటూ ప్రస్తావించిన కులాలన్నింటికి అండగా ఉందన్నారు.తమను సీఎం జగన్‌కు బానిసలన్నట్లు పవన్ మాట్లాడారన్నారు.ఆయన చంద్రబాబుకు ఊడిగం చేస్తున్నారా? అని ప్రశ్నించారన్నారు. కాపులకు జగన్ అండగా నిలబడ్డారన్నారు. 60శాతం కాపులు జగన్‌తోనే ఉన్నారన్నారు.

# పద్మావతి ఆలయంలో శాస్త్రోక్తంగా క్షీరాధివాసం

**తిరుమల, మార్చి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** చెన్నైనగరంలోని జిఎన్‌చెట్టి వీధిలో నూతనంగా నిర్మించిన పద్మావతి అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట, మహాకుంభాభిషేకంకార్యక్రమాల్లో భాగంగా బుధవారం సాయంత్రం క్షీరాధివాసం జరిపించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి విశేష అభిషేకాలు చేశారు. టిటిడి పాంచరాత్ర ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒలు గుణభూషణ్‌రెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.

# తీరని రిఫండ్ బెంగ!

## గది ఖాళీచేసి 21రోజులు కావస్తున్నా జమకాని నగదు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులు బసచేసే 50,100 రూపాయలు అద్దె గదులనుంచి ప్రముఖులు వసతిపొందే 6,800రూపాయలు అద్దెగదుల వరకు తిరుమల తిరుపతి దేవస్థానం కాషన్ డిపాజిట్ రూపంలో భక్తుల నుంచి డిజిటల్ పేమెంట్స్‌రూపంలో నగదు స్వీకరిస్తోంది. ఈ నగదును గదిపొందిన భక్తులు తిరిగి ఖాళీచేసిన 48గంటల్లోపే డిపాజిట్ మొత్తం భక్తులఖాతాల్లోకి జమకావాలి. అయితే ఈ కాషన్‌డిపాజిట్ విధానం పునరుద్దరణ జరిగినప్పటినుంచి భక్తులకు డిపాజిట్ నగదు తిరిగి సకాలంలో జమకావడంలేదనే ఆరోపణలు, ఫిర్యాదులు అధికశాతం భక్తుల నుంచి వినిపిస్తోంది. 50,100 రూపాయలు అద్దె గదులకు సంబంధించి టిటిడి 500 రూపాయలు కాషన్ డిపాజిట్ వసూలుచేస్తుంది. ఆ పై అద్దెఉన్న గదులకు అంతే సమానంగా డిపాజిట్ స్వీకరిస్తుంది. గదిని ఖాళీ చేసిన సమయంలో భక్తులకు 48గంటల్లో ఈ డిపాజిట్ జమకావాలి. అయితే నెలరోజులు కావస్తున్నా భక్తుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం గతనెల 25న తిరుమలకు వచ్చారు. గదిని పొందారు. ఆ గదిని 26వతేదీ మధ్యాహ్నం ఖాళీచేసి వెళ్లారు. అయితే వీరికి ఇప్పటివరకు కాషన్‌డిపాజిట్ నగదు జమకాలేదనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా చాలామంది భక్తులకు రెండువారాలు అయినా డిపాజిట్ తిరిగి జమకాలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు వసతి కోసం బుక్‌చేసుకున్న గదులకు సంబంధించి నగదు రీఫండ్ విషయంలో భక్తులు అయోమయం చెందుతున్నారు. సామాన్యభక్తులకు సౌకర్యాల కల్పనలో పెద్దపీట వేస్తున్నా, తిరుమలేశుని దర్శనాలు సులభతరం చేసినా గదులు పొందిన భక్తులు డిపాజిట్ నగదు రీఫండ్‌కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తోందని అధికశాతంమంది భక్తులు చెబుతున్నారు. భక్తులు గదులు ఖాళీచేసిన 48గంటల్లో వారివారి బ్యాంకు ఖాతాల్లోకి (గదుల కోసం డిజిటల్ పేమెంట్స్ చేసిన ఏటిఎం (డెబిట్/క్రెడిట్‌కార్డు)కార్డు దారుల అకౌంట్‌కు నగదు జమ చేయబడుతుందని అధికారుల వివరణ. గదులు పొందిన భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకున్నాక 24గంటల్లో గదులు ఖాళీచేయడం జరుగుతుంది. 50,100,250 రూపాయలు గదుల అద్దెకు 500 రూపాయలు డిపాజిట్ స్వీకరిస్తుంటారు. ఈ డిపాజిట్‌ను గది ఖాళీచేసిన 48గంటల్లో సంబంధిత భక్తులకు తిరిగి జమచేయాలి. అయితే చాలావరకు భక్తులకు తక్కువ మొత్తంలో డిపాజిట్ నగదు కూడా వారంరోజులు , ఆపై రెండు వారాలు సమయం కూడా పడుతుందని భక్తుల నుంచి వినిపిస్తున్న విమర్శలు. భక్తులకు వీలైనంత త్వరగా డిపాజిట్ నగదు తిరిగి జమచేసేలా చూడాలని భక్తులు టిటిడిని కోరుతున్నారు.

# నేడే ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

**అనంతపురం, మార్చి 15 ప్రభాతవార్త బ్యూరో:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుండటంతో గెలుపు ఎవరిదన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికకు సంబంధించి 49 మంది ఎన్నికల బరిలో నిలిచారు. 6 జిల్లాల పరిధిలో 2,44,307 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి 24 టేబుళ్లను అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 12 మంది అభ్యర్థులు బరిలో నిలవగా 25,884 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా కౌంటింగ్ కోసం 14 టేబుళ్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 25, 884 మంది ఓటు హక్కు వినియోగించుకోవంతో గురువారం సాయంత్రం లోపు మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరైనా గెలిచారా లేదా అన్నది నిర్ణయం తేలే అవకాశం ఉంది. ఒకవేళ 50 శాతం ఓట్లు రాకపోతే ఎలిమినేషన్ ప్రక్రియ మొదలైనప్పటికీ ఒకరోజులోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం తేలనుంది. మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 2 నుంచి 3 రోజులు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగే అవకాశం కనిపిస్తోంది. అయితే పట్టభద్రులు స్థానానికి సంబంధించి వైఎస్సార్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి, టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి వైఎస్సార్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డితో పాటు, ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డిల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో రెండో ప్రాధాన్యత ఓట్లు గెలుపు ఓటములు నిర్ణయించే పరిస్థితి ఉండటంతో ప్రస్తుతం నిర్వహించిన ఎన్నికల్లో అభ్యర్థులు ముందుగా కేవలం మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎవరికి వారు తామే గెలుపొందుతామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సుదీర్ఘంగా జరిగే ఓట్ల లెక్కింపునకు సిబ్బందిని మూడు బ్యాచులుగా నియమించి నిరంతరాయంగా కౌంటింగ్ నిర్వహించేలా దాదాపు 400 మంది సిబ్బందిని పట్టభద్రుల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు రెండు బ్యాచులను ఏర్పాటు చేసి 167 మంది సిబ్బందిని కౌంటింగ్ కోసం నియమించారు.

# ఊహాజనిత జీవితంలోకి వెళ్లొద్దు



బుధవారం ఎఎన్‌యులో మాట్లాడుతున్న రామ్ గోపాల్ వర్మ

## లక్ష్యం చేరుకోవాలంటే ఇష్టంఉండాలి

## మీ తలరాతను మీరే రాసుకోండి

## ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ

## ఎఎన్‌యులో అకడమిక్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి15, ప్రభాతవార్త:** సంచలనాలకు కేంద్రబిందువుగా నిలిచే రామ్ గోపాల్ వర్మ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇచ్చిన సందేశాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. తన మాటలతో, సినిమాలతో, చర్చాగోష్టిలతో ప్రత్యేకతలను సంతరించుకుంటున్న తరుణంలో ఆర్‌జివి మాటలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అకడమిక్ ఎగ్జిబిషన్-2023ను బుధవారం ఆయన ముఖ్యఅతిధిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఊహాజనిత జీవితంలోకి వెళ్లొద్దని సూచించారు. యదార్థవంతంగా జీవించాలంటే ముందు కోరికలను అదుపు పెట్టుకోవాలని సూచించారు. కష్టం కంటే ఇష్టంతో చేసే పనిలో విజయాలు ఉంటాయని విద్యార్థులు నిత్యం పుస్తకాలతో చేసే కుస్తీతో కొంచెం ఇష్టం కూడా పెంచుకోవాలన్నారు. తనకు ఊహల్లో బ్రతకడం ఇష్టం ఉండదని, వాస్తవ జీవితాన్ని తాను అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు. తన ఇష్టం వచ్చిన విధంగా జీవించాలంటే తనకు నచ్చినట్లు ఉండటం ఉత్తమం అన్నారు. ఈక్రమంలో తన జీవితంలో ఓటమి గురించి ఎప్పటికీ భయపడలేదన్నారు. రామాయణం, ఇతిహాసం, మార్క్సిజం వంటి అంశాలపై తనదైన శైలిలో విద్యార్థులతో మాట్లాడారు. అపారమైన కోరికలను కలిగినవారు మోక్షం గురించి ఆలోచించరని అన్నారు. మీ తలరాతలను మీరే రాసుకోవాలని పేర్కొంటూ విద్యార్థులకు అడిగిన ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వీసి ఆచార్య రాజశేఖర్ రామ్‌గోపాల్ వర్మను ఆధునిక తత్వవేత్తగా అభివర్ణించారు. తాను అనుకున్న విషయాలపట్ల సినిమాలు తీస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారన్నారు. సమాజ సంబంధ అంశాలపై ఎప్పటికప్పుడు స్పందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంలో 1984లో ఏఎన్‌యు అనుబంధ కళాశాలగా ఉన్న సిద్దార్థ ఇంజ నీరింగ్ కళాశాలలో పూర్తి చేసిన బి.టెక్ డిగ్రీ పట్టాను ఆర్‌జివికి అందజేశారు.

విద్యా, శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులు చొరవచూపాలని దేశ ప్రగతిని ప్రపంచం నలువైపులా విస్తరించేయాలని విద్యార్థులకు సూచించారు. అకడమిక్ ఎగ్జిబిషన్ కన్వీనర్ ఆచార్య కె.మధుబాబు మాట్లాడుతూ మానవత్వ సంక్షేమం కోసం ప్రపంచశాస్త్రం అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌లో సృజనాత్మక ధోరణి విద్యార్థుల్లో పెంపొందించడమే ముఖ్యఉద్దేశ్య మన్నారు. సమసమాజ నిర్మాణానికి అవసరమైన ఆవిష్కరణలు వెలుగులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు రోజుల ఈ ఎగ్జిబిషన్‌కోసం 180 స్టాల్స్ ద్వారా 850 ప్రదర్శనలు ఏర్పాటుచేసినట్లు వివరించారు. ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రో-వీసి ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలకు ఇటువంటి కార్యక్రమాలు నెలవుగా నిలుస్తాయన్నారు. అ కార్యక్రమంలో ఆయా కమిటీల కన్వీనర్లు, అధికారులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 3నుంచి వెంకన్నకు వసంతోత్సవాలు

## 4న ఉదయం స్వర్ణరథం, ఆర్జితసేవలు రద్దు

**తిరుమల, మార్చి 15ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగే నిత్య,వార,మాస,వార్షిక ఉత్సవ సేవల్లో అత్యంత విశిష్టమైన "వసంతోత్సవాలు" ఏటా నిర్వహిస్తారు. ఈ ఏడాది రానున్న ఏప్రిల్ 3వతేదీ సోమవారం నుంచి 5వతేదీ బుధవారం వరకు మూడురోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేలాగా ఆలయానికి పశ్చిమాన ఉన్న వసంతమండపంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. 3వతేదీ ఉదయం 7గంటలకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి నాలుగు మాఢవీధులలో ఊరేగుతూ వసంతమండపానికి చేరుకుంటారు. ఇక్కడ వసంతోత్సవ నివేదనలు పూర్తయిన తరువాత తిరిగి ఉత్సవమూర్తులు ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు ఏప్రిల్ 4వతేదీ ఉభయదేవేరులతో కలసి స్వామివారు ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాఢవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతమండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 5వతేదీ శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామితో బాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణీ సమేత కృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగిసాయంత్రం ఆలయానికి చేరుకుంటారు.

ఈ మూడురోజులు ప్రతిరోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు పాలు,తేనె, పెరుగు, చందనం, పసుపు, కొబ్బరిజలంతో స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6గంటల నుంచి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వసంతోత్సవంలో వసంతమండపాన్ని సహజసిద్ధ ప్రకృతి వనంగా తీర్చిదిద్దడంతోబాటు సుగంధపుష్పాలు, పండ్లు నివేదిస్తారు. ఈ ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో 4వతేదీ మంగళవారం అష్టదళపాద పద్మారాధన, 3వతేదీ నుంచి 5వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.



# వైఎస్సార్సీ కార్యాలయానికి న్యూఢిల్లీలో భూమి కేటాయించండి

## కేంద్రమంత్రి హార్‌దీప్ సింగ్ పూరీని కోరిన వైఎస్సార్సీ ఎంపీలు

**విశాఖపట్నం మార్చి 15, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నిర్మాణానికి న్యూఢిల్లీలో స్థలం కేటాయించాలని కేంద్ర హౌసింగ్, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హార్‌దీప్ సింగ్ పూరీని వైకాపా ఎంపీల బృందంకోరింది. రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి, లోక్‌సభ ఫ్లోర్‌లీడర్ మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో ఏంపీ బృందం బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి ఈమేరకు వినతిప్రతం అందించారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో ఎంపీలు సత్యవతి, ఎంవీవీ సత్యనారాయణ, మాధవ్, బెల్లన చంద్రశేఖర్. బ్రహ్మానంద రెడ్డి, తలారి రంగయ్య తదితరులు ఉన్నారు. అలాగే విజయ సాయిరెడ్డి కేంద్ర న్యాయ మంత్రి కిరణ్ రిజిజుని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఏపికి సంబంధించి అనేక న్యాయపరమైన అంశాలపై చర్చించారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను కేంద్రమంత్రికి అందించారు.

## శాసనమండలిలో ఎమ్మెల్సీల

# సంతాప తీర్మానం

**సచివాలయం, మార్చి15, ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఇద్దరు ఎమ్మెల్సీల మృతికి శాసన మండలిలో శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు ఆమోదం తెలిపి వారిని గుర్తు చేసుకునేందుకు సభ్యులకు అవకాశం కల్పించారు. టీడీపీకి చెందిన బచ్చుల అర్జునుడు, వైఎస్సార్సీకి చెందిన చల్లా భగీరథ రెడ్డిలు అకాల మృతి చెందడం సభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం 10వ శాసనసభా వివరాలను సభ్యులుగా వివరించి శాసనమండలి కార్యక్రమాలను గురువారానికి వాయిదావేశారు.


**బలహీనవర్గాలు పెద్ద దిక్కును కోల్పోయారు: డిప్ వరప్రసాద్**

పార్టీపరంగా టిడిపిలో ఉన్నప్పటికీ బచ్చుల అర్జునుడు బలహీన వర్గాల సమస్యలపై ముందుండే వారని ఆయన మృతి బలహీనవర్గాలకు తీరని లోటుగా ఎమ్మెల్సీ, డిప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. అదే విధంగా చల్లా భగీరథరెడ్డికి చాలా రాజకీయ భవిష్యత్తు ఉండేదని మరి ముఖ్యంగా వైఎస్సార్సీకి భగీరథరెడ్డి మరణం తీరని లోటు అని.. గొప్ప నాయకుడిని కోల్పోయామన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారె సంప్రదాయం

## ధార్మికతకు పెద్ద పీట

## ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు



నల్లగంగమ్మకు సారె అందిస్తున్న ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు

**శ్రీకాళహస్తి,మార్చి 15 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి దక్షిణ భారత దేశంలో ఎక్కడ ఉత్సవాలు జరిగినా సారె అందించే సరికొత్త సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టినట్లు ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పట్టణం లోని బహాదూరుపేట నల్లగంగమ్మ అలయం జరుగుతున్న గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి సారె అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచభూత లింగాలు వెలసిన దివ్యక్షేత్రాలకు శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచిసారెను అందించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. గతంలో కేవలం ఆలయ పాలనకే పరిమితమైనదని తాము గత మార్చి 1న బాధ్య తలు చేపట్టిన తరువాత కొత్త సంప్రదాయాలకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో జరిగే మహోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి పట్టువస్త్రాలను, సారె అందించే సత్ సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టామన్నారు. అంతేకాక పంచభూతలింగాల్లో ఒక్క వాయులింగేశ్వరుడు మాత్రమే అంధ్ర దేశంలో ఉందని మిగిలిన నాలుగు లింగాలు తమిళనాడులో వెలసి ఉన్నాయన్నాయని గత ఏడాదిగా అక్కడ జరిగే ఉత్సవాలకు పట్టు వస్త్రాలను శ్రీకాళహస్తీశ్వ రాలయం నుంచి అందించి ఈ దివ్యక్షేత్రం ప్రాశస్త్యంను ఇనుమడింపజేయటానికి తమ వంతు కృషి చేసామన్నారు.

**శక్తి ఆలయాలకూ సారె:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే కాకుండా తిరుపతి జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న జాతర లకు సారె అందించే సంస్కృతి సంప్రదాయాలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రముఖ శక్తి ఆలయాలకు సారె అందించటం వల్ల ధార్మికతను విస్తృపరచటానికి మార్గం సుగమం అయ్యిందన్నారు.తనకు ధార్మిక సేవను నిర్వహించేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందనీయులన్నారు. అంతేకాక తన ధార్మికతను గుర్తించి స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి పోరాడి తనకు ఛైర్మెన్‌గా పదవి అవకాశం కల్పించా రన్నారు. ఆయనకు మంచిపేరు తీసుకురావటానికి రెండు శివరాత్రి బ్రహ్మోత్సవాలను నభూతో అన్నట్లు నిర్వహింవజేసామన్నారు. నల్లగంగమ్మ ఆలయంలో సారెను అందించి మూలవిరాట్టుకు అలంకరింపజేసామని ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.

ఈ కార్యక్రమాల్లో దేవ స్థానం ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, వేదపండితులు వశిష్టశర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, పసల సుమతి, రమా ప్రభ, లక్ష్మీ, ఆలయాధికారులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ దాము,సుదర్శనం రెడ్డి,నాగరాజులు పాల్గొని సారెను నల్లగంగమ్మ కమిటి ఛైర్మెన్ కంఠా రమేష్‌కుఅందజేసారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు స్వర్ణమూర్తి, పూల కృష్ణమూర్తి,నక్కా రాజేంద్ర, కొట్టే అనిల్ నరేష్,కొట్టే సత్యనారాయణ, పత్తిమణి తదితరులు పాల్గొన్నారు.


**JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్**

కార్పోరేట్ గుర్తింపు నెం. U65999MH2016PLC288534

నమోదిత కార్యాలయం: 7వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠే మార్గ్, ప్రభాదేవి, ముంబాయి-400025.

JM FINANCIAL HOME LOANS

**స్వాధీనతా ప్రకటన**

**(రూల్ 8(1) ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్‌అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద JM ఫైనాన్షియల్ హోం లోన్స్ లిమిటెడ్, నమోదిత కార్యాలయము 7వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠే మార్గ్, ప్రభాదేవి, ముంబాయి-400025 ప్రకారముగా దిగువ సంతకందారు కంపెనీకి అధీకృత అధికారి అయినందున, మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క విభాగము 13(12) రూల్ 3 యందు ఇవ్వబడిన అధికారములను వినియోగిస్తూ నోటీసు యందు పేర్కొనబడిన దిగువ రుణగ్రహీతలు ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయిపడిన మొత్తాన్ని చెల్లించాల్సిందిగా డిమాండ్ నోటీసును జారీ చేసియున్నారు. సదరు రుణగ్రహీతలు బకాయి పడిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 విభాగము 13 ఉప విభాగము (4) ద్వారా చదువదగు విధముగా గల రూల్ 8 ద్వారా దిగువ తెలుపబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి దిగువ సంతకందారు ఈ క్రింద పేర్కొనబడిన ఆస్తులను స్వాధీనం చేసుకొన్నట్లుగా తెలియజేయబడుచున్నారు.

| రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/ హామీదారులు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం | స్థిరాస్తి వివరములు | స్వాధీనతా తేదీ |
|---|---|---|---|
| Mr. ఇనపకుర్తి జాన్ అప్పారావ్<br>Mr. ఇనపకుర్తి లిఖిత<br>LAN:HRAJ21000017864 | అక్టోబర్ 28, 2022 రూ.16,43,028/- (రూపాయలు పదహారు లక్షల నలభై మూడు వేల ఇరవై ఎనిమిది మాత్రమే) | ఇం.నెం.5-3-4/78, ఫ్లాట్ నెం.ఎ2, 3వ అంతస్తు, శ్రీ సాయి బాలాజీ టవర్స్, ఫ్లాట్ నెం.1,2,3,15,16,17, సర్వే నెం. 564/2, 566/1,2, 6వ లేను, సాయి బాలాజీ టౌన్‌షిప్, నూకాలమ్మ గుడి ఎదుట, మార్కెట్ యార్డు సమీపాన, జంగారెడ్డి గూడెం, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్- 534 447. | మార్చి 13, 2023 |

సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి రుణగ్రహీతకు హెచ్చరించునది ఏమనగా పైన తెలిపిన ఆస్తికి సంబంధించి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ ఏదేని లావాదేవీలు జరిపినట్లయితే అట్టి వానికి JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ వారికి బకాయి పడిన మొత్తానికి మరియు భవిష్యత్ వడ్డీకి బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇక తెలుపబడిన చట్టపు విభాగము 13 ఉప విభాగము (8) యొక్క నియమాల పట్ల రుణగ్రహీత దృష్టికి తేవడం ఏమనగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందుటకు అవకాశం కలదు.

తేదీ: మార్చి 15,2023
ప్రదేశము: రాజమండ్రి

సం/-అధీకృత అధికారి,
JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ తరఫున.

వార్త

ప్రజాస్వామ్యం, సోషలిజం రెండూ మార్గాలే కానీ గమ్యాలు కావు.

-నెహ్రూ

# అధికార వికేంద్రీకరణే పరిష్కారం!

గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలోకూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, విధులు, ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు చేశారు. రాజ్యాంగాన్ని కూడా సవరణ చేశారు. కానీ అవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. నిధులు, విధులు అనేవి స్థానిక సంస్థలకు అప్పగించడంలో ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డుతున్నారనే చెప్పొచ్చు. వాస్తవంగా చూస్తే పంచాయతీరాజ్ వ్యవస్థకు తొలినాళ్లలో ఎన్నో అధికారాలు, నిధులు ఉండేవి. కానీ రానురాను ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారనే చెప్పొచ్చు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు అధికారంలో ఉన్న పెద్దలు పదేపదే చెప్పుకుంటున్నారు. ఎన్నోకమిటీలు వేశారు. ఆ కమిటీలు దేశవ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గూర్చి పటిష్టమైన సిఫారసు చేశారు. కానీ అవన్నీ అటకెక్కించారు. పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీ రాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుపెట్టినవారే. తమ అధికారాలకు ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతస్థాయికి ఎదిగిన కొందరు నాయకులు కూడా పంచాయతీలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం బాధాకరం. పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉంది. చంద్రగుప్తుడికంటే ముందు గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ కూడా ఎంతో ప్రాధాన్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒకరూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒకప్రతిపత్తి కల్పించారు. స్వాతంత్ర్యం తర్వాత మన నేతలు కూడా ఆ వైపు దృష్టిపెట్టారు. 1952లో మొదటి పంచవర్షప్రణాళికలో కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ప్రారంభించింది. దాదాపు వంద గ్రామాలను సుమారు లక్ష జనాభాతో యూనిట్‌గా ఏర్పాటుచేసి సామాజిక అభివృద్ధికార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంతకాలం జరిగిన తర్వాత ఇవి ఏమేరకు లక్ష్య సాధనలో ఉపయోగపడుతున్నాయి? ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు ఏమైనా మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు 1957లో బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని వేశారు. ఆ బృందం దేశంలోని అనేక ప్రాంతాలు పర్యటించి సమగ్రంగా పరిశీలించిన అనంతరం 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం, స్వేచ్ఛ, స్థానిక సంస్థలకు ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని తదితర స్పష్టమైన సూచనలుచేసింది. ఆ సూచనల మేరకే మొదట రాజస్థాన్, ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామ పంచాయతీల చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత ఎన్నో కమిటీలు అధ్యయనాలు, నివేదికలను అందించాయి. దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలన్న ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30 తేదీ నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలని కొత్త పదవులు సృష్టించారు. ఒకపక్క వార్డుమెంబర్లు, సర్పంచులు, మండల అధ్యక్షులుండగా వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో? అసలు వారు ఏమి చేయాలో ప్రజలకే కాదు వారికి కూడా రెండున్నర దశాబ్దాలు దాటిపోయినా తెలియకుండాపోయింది. ఇది ఓవర్లాపింగ్ అవుతుందని ఎంతమంది చెప్పినా ఆనాటిపాలకుల తలకెక్కలేదు. ఇక 73వ రాజ్యాంగసవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలు కేటాయించడానికి చేతులు రావడం లేదు. మరొకపక్క విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, వనరుల రక్షణసమితులు అంటూ పంచాయతీలకుసమాంతరంగా ఏర్పాటు చేసి సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా మార్చారు. రాజ్యాంగం ప్రకారం వారికి కేటాయించిన 29 శాఖలకు సంబంధించి విధులు, నిధులు అప్పగించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఇన్నేళ్లయినా ఇప్పటికీ అందులో సగం శాఖలకు సంబంధించి నిధులు, విధులు, అధికారాలు అప్పగించలేదనే చెప్పొచ్చు. అప్పగించిన వాటిలో కూడా చాలావరకు కాగితాలకే పరిమితమయ్యాయి. ఫలితంగా సర్పంచులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొని నిధులు కేటాయించలేకపోతున్నారు. నిధుల కొరత సర్పంచులను అడుగుముందుకు వేయలేకుండా చేస్తున్నది. తాము పుట్టిన, పెరిగిన గ్రామానికి ఎంతో చేయాలనే తపన, ఆరాటంతో సర్పంచుగా ఎన్నికై, అప్పులు చేసి అభివృద్ధిపనులు చేపట్టి బిల్లులురాక, వడ్డీతోసహా అప్పులు చెల్లించాలనే ఒత్తిడులు పెరిగి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయంటే ప్రజాస్వామ్యవాదులంతా ఆలోచించాల్సిన తరుణమిది.

> అసూయతో అలమటిస్తున్నప్పటికీ, అభినందించడం తప్ప మార్గాంతరం లేని పరిస్థితిని కల్పించడమే అసాధారణ ప్రతిభకు చిహ్నం.



రోజ్ షోకాల్

> ప్రతి జీవరాశి తన ఆదాయానికి మించి జీవించాలన్న విశ్వవ్యాప్తమైన అంతర్గత తపనే ప్రగతికి మూలం.



శామ్యూల్ బట్లర్

# ప్రజావాక్కు



## వెకిలి వ్యాఖ్యలు తగదు!

రాష్ట్రమంత్రి దాడిశెట్టి రాజాగారు కాపులు, బిసిలు చంద్రబాబు పల్లకి మోయాలాఅని వ్యాఖ్యానించడం సరికాదు. తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయపార్టీ. ఆ పార్టీ విధానాలు నచ్చిన వారు వారికి మద్దతు ఇస్తారు. అలాగే నచ్చనివారు వ్యతిరేకిస్తారు. ఇక్కడ పల్లకీలు మోయడం ఏమిటి? అంటే దాడిశెట్టి రాజా జగన్ మోహన్‌రెడ్డి పల్లకీ మోస్తున్నారా? తునిలో రాజాకి ఓట్లు వేసినవారు రాజాపల్లకి మోస్తున్నారా? ప్రజలకు చేసింది ఏమీ లేక, ఇలా చచ్చు, పుచ్చు వ్యాఖ్యలతో ప్రజల్లో మరింత అభాసుపాలవుతున్నారు. ప్రజలు తగిన సమయంలో తప్పక గుణపాఠం చెబుతారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పరిశోధనలకు విద్యార్థులు దూరం

ఉన్నత విద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ-పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్యక్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారత స్థాయిలో ఉన్నత విద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లంచేస్తుంది. పిహెచ్‌డి చేసినవారికి సరైనఉద్యోగ అవకాశాలు లేనందువల్ల ఈకోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ కోర్సు పూర్తి చేసిన వారు నిరాశలోఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పలు విశ్వవిద్యాలయాల్లో సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. ఒకప్పుడు పిహెచ్‌డి సాధించడం గొప్ప గౌరవంగా భావించేవారు. ఇప్పుడు గౌరవంతోపాటు ఉపాధి కూడా ముఖ్యమైన భావనలో యువత ఉండటం వల్ల పరిశోధన చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం లేదు. ఈ విషయంలో యువతకు దిశానిర్దేశం చేసి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు నిపుణులు కృషిచేయాలి.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. అయితే ధరలు ఇలామండిపోవడానికి గత ప్రభుత్వాలతీరే కారణమని ప్రధానినరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని, ఇప్పుడుదేశంలోని మధ్యతరగతి ప్రజలుభారం మోయాల్సి వస్తోందని ఆయన అన్నారు. మరి ఆర్థిక పరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును కోరుతూ ఎన్నో ఏళ్లుగా తమతమ వ్యాపారాలను, కుటుంబాలను పక్కన పెట్టి అనేక ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించి అక్రమ కేసులు, బైండోవర్స్ అయిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జార్ఖండ్‌రాష్ట్ర ఏర్పాటుకోసం ఉద్యమించిన ఉద్యమకారులను జార్ఖండ్‌ప్రభుత్వం గుర్తించిసముచిత స్థానం కల్పించిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం కూడా అలాగే గుర్తించి ఉద్యమ కారులకు సముచిత స్థానం కల్పించాలి.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

## వారసత్వం లేనిదెక్కడ?

తమతండ్రుల ద్వారా పరిచయమైన హీరోలు సినిమా రంగంలో చాలామంది ఉన్నారు. ఆ రకంగా వచ్చిన హీరోలు తెలుగు సినిమా రంగంలో నిన్నమొన్నటి వరకు నటించారు. ఇప్పటికి అడపాదడప నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉన్నారు. అలానే రాజకీయ రంగంలో నెహ్రూ కుటుంబానికి చెందిన వారుదేశాన్ని చాలా సంవత్సరాల పాటు పాలించారు. ఇప్పటికి కూడా నెహ్రూ కుటుంబానికి చెందిన వారు రాజకీయాలలో ఉన్నారు. వారిలానే ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో కెటిఆర్, జగన్, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌లు మరికొన్ని రాష్ట్రాలలో ఇలాంటి వారు ఉన్నారు. అయితే వీరంతా తండ్రుల ద్వారా ఆయా రంగాలకు పరిచయమయ్యారు. కాని మంచి పేరు సంపాదించుకున్నది ప్రజల అభిమానాన్ని చూరగొన్నది మాత్రం తమ ప్రతిభ సమర్థతలతోనే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అంబులెన్సుల నిర్వహణ లోపభూయిష్టం!

రాష్ట్రంలో 108 అంబులెన్స్ సేవలు నానాటికీ తీసికట్టుగా ఉంటున్నాయి. వాహనాలు మరమ్మతులకు నోచుకోక, నిర్వహణ సరిగా లేక మూలన పడుతున్నాయి. ప్రమాదాలకు లోనైనవారు వాహనాలు సమయానికి రాక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అంబులెన్స్ సిబ్బందికి వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వని దుస్థితి నెలకొంది. పాలకుల ప్రచారఆర్భాటంతప్పితే క్షేత్రస్థాయిలో సేవలుపూర్తిగా క్షీణించాయి. అసమర్థ, అవగాహనారాహిత్య పాలనతో ప్రజలు తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలను ప్రభుత్వాలు కల్పించినప్పుడే ప్రభుత్వాలపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రోడ్డు ప్రమాదాలకు కారకులెవరు?

**ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గడం లేదు. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల బతుకులు గాల్లో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారులు గల పరిసర ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రమాదాల నివారణ కోసం జాతీయ, రాష్ట్ర రహదారులపై రోడ్ సేఫ్టీ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసింది. అంతేకాకుండా లేజర్ గన్స్, స్పీడ్ గన్స్, బ్రీత్ ఎనలైజర్, ఫస్ట్ ఎయిడ్ వైద్యం సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. రోడ్డు భద్రతలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ నిత్యం వాహన తనిఖీలను చేస్తూ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నది. ఇలా చేయడం వల్ల గతం కంటే ప్రమాదాలను కొంతవరకు నివారించగలిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వమే కాకుండా వాహనదారులు ఎవరికి వారే స్వచ్ఛందంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవు.**

మోటె చిరంజీవి

అతివేగం హానికరం. భద్రతా నియమాలు పాటించు భరోసాగా జీవించు. ఏంటి కొటేషన్లు చెబుతున్నారు అనుకుంటున్నారా? రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ మాట చెప్పవలసి వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా యేటా రహదారి ప్రమాదాల్లో 13 లక్షలమంది చనిపోతుంటే, అయిదు కోట్లమంది క్షతగాత్రులవుతున్నారు. ప్రతి మూడు నిమిషాలకో మరణం జరుగుతోంది. ప్రపంచంలో అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరిగే దేశం మనదే. ప్రగతి భాగ్యరేఖలైన రహదారులు ప్రతిరోజూ నెత్తురోడ్డుతున్న దేశం మనది. దేశీయ రహదారుల పొడవు 47లక్షల కిలోమీటర్లు. 27 శాతానికిపైగా రోడ్డు ప్రమాదాలు నేషనల్‌హైవేల మీదనే నమోదవుతున్నాయి. రోజుకు పాతికమంది పద్దెనిమిదేళ్లలోపు పిల్లలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న దేశం మనది. రహదారి ప్రమాదాలు, రహదారి మీద సంభవించే ప్రమాదాలను రహదారి ప్రమాదాలు అంటారు. రహదారి ప్రమాదాలలో సాధారణంగా వాహనాలు ఒక దానికొకటిగాని, లేదా రహదారి మీద నడిచే పాదాచారుల్ని లేదా జంతువుల్ని ఢీకొట్టడం ద్వారా జరుగుతున్నాయి. రహదారి ప్రమాదాల వలన రహదారి మీద ప్రయాణించే ప్రయాణికులకు, జంతువులకు గాయాలు, కొన్ని సందర్భాలలో మరణాలు సంభవిస్తాయి. వాహనాలకు నష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయి. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడటం, హెల్మెట్ ధరించకపోవడం, సైలెన్సర్లు తీసేసి భారీ శబ్దంతో హారన్‌లు మోగించుకుంటూ ఆకతాయిల్లాగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ పోలీసులతో తగాదాకు దిగడం అలవాటైపోయింది. రహదార్లు బాగుండవు. సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా పనిచేయదు. పాదచారులకు కేటాయించిన ఫుట్‌పాత్ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రమాదాలకు గురవుతున్నారు. కేంద్ర రోడ్డురవాణా, రహదారుల మంత్రిత్వశాఖ ప్రతీ సంవత్సరం దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాలకు సంబంధించి ఒక నివేదికని విడుదల చేస్తుంది. లేటెస్ట్ ఆక్సిడెంట్స్ ఇన్ ఇండియా 2019 రిపోర్టు ప్రకారం 2019 సంవత్సరంలో దేశం మొత్తంలో 4,49,002 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. గత పది సంవత్సరాలతో పోల్చుకుంటే 2019లోనే ఈ సంఖ్య తక్కువగా ఉంది. 2019లో 63 శాతం నుంచి 73 శాతం రోడ్డు ప్రమాదాలకు, అలాగే 62 శాతం నుంచి 70 శాతం రోడ్డు ప్రమాదాల మరణాలకు అతివేగం కారణం. 2020-2023 మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాల మరణాల రేటు గతం కంటే మూడు శాతం నుండి ఐదు శాతం ఎక్కువ పెరిగింది. మద్యంసేవించి వాహనాలు నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, రెడ్‌లైట్ బ్రేక్ చేయడం, డ్రైవింగ్ చేస్తున్న సమయంలో మొబైల్ వినియోగం, మొదలైన ఇతర కారణాలు కూడా రోడ్ ఆక్సిడెంట్లకి దారి తీస్తున్నాయి. చాలా ప్రమాదాలు ర్యాష్ డ్రైవింగ్, మితిమీరిన వేగం వల్ల జరుగుతున్నాయి. పెరుగుతున్న జనాభా, వలసల కారణంగా నగరాల్లోని రోడ్లన్నీ వాహనాలతో దట్టంగా మారుతున్నాయి. ఇరుకైన రోడ్లు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల సమస్యపై ప్రభుత్వం తక్షణమే వ్యవహరిస్తుంది. అయినప్పటికీ టోల్ పెరుగుతూనే ఉంది. చాలా సందర్భాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వ్యక్తులే రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇరవై ఒకటవ శతాబ్దం ప్రారంభం నుండి భారతదేశంలో రోడ్లు సరిగా వేయబడ్డాయి. హైవేలు, ప్రధాన రహదారులు మంచి నాణ్యతతో



ప్రమాదాలు సంభవించే అవకాశాలు నివారిస్తాయి. అయితే అసాధారణమైన సందర్భాల్లో, ఇతర వైఫల్యాల కారణంగా వాహనాలు మీడియన్‌లు లేదా డివైడర్‌లను ఢీకొట్టి ప్రాణాపాయంకలిగిస్తాయి. రోడ్డు ప్రమాదాల జరగడానికి మద్యం తాగి వాహనాలు నడపడం మరో కారణం. ఈ బాధ్యతారహిత పౌరులు ప్రమాదాలకు కారణం కావడమే కాదు అదే సమయంలో వారు దాని బారినపడుతున్నారు. అనుభవం లేని వాహనాలు నడిపేవారు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇవి కాకుండా మనదేశంలో జరుగుతున్న మొత్తం ప్రమాదాల్లో దాదాపుయాభైశాతం ర్యాష్ డ్రైవింగ్ వల్లనే జరుగుతున్నాయి. ఓవర్ స్పీడ్‌వేగం పరిమితులు దాటి వెళ్లడం ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం. రోడ్డు ప్రమాదాల్లో 70 శాతానికిపైగా మితిమీరిన వేగం వల్లే జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల వల్ల 65శాతం మరణాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. రోడ్డు ప్రమాదాల మరణాలలో ఆరు శాతానికిపైగా క్రమశిక్షణారాహిత్యం కారణంగానే సంభవిస్తున్నాయి. డ్రైవర్ తన వాహనాన్ని తన సొంత లేన్‌లో ఉంచడం విఫలమైతే వారు ఇతర వాహనాలను ఢీకొట్టే ప్రమాదం ఉంది. జంపింగ్ రెడ్‌లైట్లు, ట్రాఫిక్ లైట్లు ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగ్గా నడిపించడంలో, ప్రమాదాలను నివారించడంలో సహాయపడతాయి. కొంతమంది డ్రైవర్లు, సమయం లేదా ఇంధనాన్ని ఆదా చేసేందుకు, ట్రాఫిక్ లైట్ ఎరుపు రంగులో ఉన్నప్పటికీ, వారి, ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టి డ్రైవ్ చేస్తూనే ఉన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు మరో ప్రధాన కారణం. డ్రైవింగ్‌కు చాలా ఏకాగ్రత, శీఘ్ర ప్రతిచర్యలు అవసరం. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మన ఇంద్రియాలు, అభిజ్ఞా సామర్థ్యాలు మొద్దుబారిపోతాయి. ప్రాణాంతకమైన కారు ప్రమాదాలు జీవితకాల వైకల్యాలకు కారణమవుతాయి. మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేస్తారు. దీనివల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఏదైనా ఇతర కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. ఫోన్‌లో మాట్లాడడం వల్ల ప్రమాదాలు జరగడం ఖాయం. యేడాదికి 1,50,000 మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, రానున్న రోజుల్లో మరణాలను తగ్గిస్తామని బ్రెజీలియా కన్వెన్షన్ తీర్మానంపై భారత ప్రభుత్వం సంతకం చేసింది. మరణాలను తగ్గించడానికే ఎం.వియాక్ట్-1988 సవరణ బిల్లును ముందుకు తెచ్చామని చెప్తున్న కేంద్రప్రభుత్వం రోడ్డు భద్రతకు సంబంధించి ఏ ఒక్క చాప్టర్‌ను అందులో చేర్చలేదు. వ్యక్తిగత వాహనాల సంఖ్యతగ్గించడానికి ప్రధానంగా ప్రజా రవాణా సంస్థను అభివృద్ధిచేయాలి. నిర్దిష్ట సమయాలలో ప్రజా రవాణా వాహనాలను మాత్రమే అనుమతించాలి. రోడ్ల సామర్థ్యానికి తగినట్లుగానే వాహనాలను నియంత్రించాలి. హైవేలన్నింటిలో రోడ్ల విభజన అమలు చేయాలి. యూటర్న్‌లు, లింక్ రోడ్స్ వద్ద బోర్డులు, ఇండికేటర్లు ఏర్పాటు చేయాలి. డ్రైవర్లకు ఒత్తిడి తగ్గించడానికి అధిక పనిగంటల నుండి నియంత్రణ ఉండాలి. హైవేలలో ప్రతి వంద కిలోమీటర్లు హోటళ్లు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలి. రోడ్డు భద్రతా ప్రాధాన్యత, ట్రాఫిక్ రూల్స్‌ను ఐదవ తరగతి నుంచి పాఠ్యాంశంగా చేర్చాలి. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గడం లేదు. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల బతుకులు గాల్లో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారులు గల పరిసర ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రమాదాల నివారణ కోసం జాతీయ, రాష్ట్ర రహదారులపై రోడ్ సేఫ్టీ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసింది. అంతేకాకుండా లేజర్ గన్స్, స్పీడ్ గన్స్, బ్రీత్ ఎనలైజర్, ఫస్ట్ ఎయిడ్ వైద్యం సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. రోడ్డు భద్రతలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ నిత్యం వాహన తనిఖీలను చేస్తూ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నది. ఇలా చేయడం వల్ల గతం కంటే ప్రమాదాలను కొంతవరకు నివారించగలిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వమే కాకుండా వాహనదారులు ఎవరికి వారే స్వచ్ఛందంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవు. ●

# నిర్బంధ శిబిరాలుగా మారుతున్న విద్యాలయాలు!

ఐ.పి.రావు

తల్లిదండ్రులు తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించే నిమిత్తం ముక్కుపచ్చలారని వయసులోనే అనగా నిండా మూడు సంవత్సరాల వయస్సు నిండకుండానే ప్రైవేట్ పాఠశాలల్లో చేరిపిస్తూ, రెండు ఇంగ్లీష్ మాటలు, నాలుగు రైమ్స్ చెబుతుంటే మురిసిపోతూ వేలు, లక్షల రూపాయలు కడుతూ చాలా మంది తమ జీవితాలను గడుపుతున్నారు. అమ్మనాన్నల ప్రేమ, అనుగారానికి చిన్నతనం నుంచే దూరం అవుతూ, బాల్యం నుంచే మార్కులు, గ్రేడులే లక్ష్యంగా జీవిత ప్రయాణం కొనసాగుతోంది. ఇక ఉన్నత విద్య, ఇంటర్మీడియేట్ విద్య వచ్చే నాటికి రోజుల్లో దాదాపు పద్దెనిమిది గంటలపాటు రెగ్యులర్ సిలబస్‌తోపాటు, రకరకాల ప్రత్యేక పరీక్షలు పేరుతో ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తారు. విద్యార్థుల మధ్య పోటీ మొదలవుతుంది. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది. అదే సమయంలో ఉపాధ్యాయుల ఒత్తిడి పెరుగుతుంది. మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చదువు అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. అనగా ఒక వ్యక్తి శారీరక మానసిక ఆరోగ్యం మీద, పరిసరాల మీద ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో అభ్యసనా ప్రక్రియలపై ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి. ఈ విషయాలు అందరు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గ్రహించాలి. ప్రస్తుతం చదువులు అన్ని మార్కులు, గ్రేడులే లక్ష్యంగా చేసుకుని సాగుతున్నాయి. దీనికోసమే చాలా మంది. పేద, మధ్యతరగతి ప్రజలు తమ ఆస్తులను సైతం అమ్ముకుని తమ పిల్లలను చదివిస్తున్నారు. ఈ పరిస్థితిని మంచి లాభసాటి వ్యాపారంగా ప్రైవేట్ విద్యాసంస్థలు సొమ్ము చేసుకుంటున్నారు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలకు విరుద్ధంగా అనేక నూతన బ్రాంచ్‌లు, చిన్నచిన్న ఇరుకు గదుల్లో, నగరాలు, పట్టణాలు నడిబొడ్డున నెలకొల్పుతున్నారు. ఆటస్థలాలు లేని ప్రైవేట్ విద్యాసంస్థలు ఎన్నో కనబడుతుంటాయి. ఏ ప్రభుత్వాలు వచ్చినా, ఇటువంటి ప్రమాణాలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై సరైన చర్యలు తీసుకోవడం లేదు. అదే సమయంలో హాస్టల్లో చేరిపించడం వల్ల విద్యార్థి ఆరోగ్య పరిస్థితిపై దృష్టి సారించకుండా, విశ్రాంతి లేకుండా రోజంతా చదివించే పరిస్థితి నెలకొంది. ఇదే ప్రస్తుతం అత్యంత ప్రమాదకరమైనదిగా మారుతుంది. నిర్బంధంగా చది



వించే పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసం ఆనందం లేకపోవడం వల్ల తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారు. పోటీలు, ర్యాంకులు సాధన మధ్యే కొన్ని బాల్యజీవితాలు దుర్భరం అవుతున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువులు, కేవలం డబ్బు సంపాదించడం కోసమే అన్న ధోరణి నుంచి బయటపడాలి. ర్యాంకులు, గ్రేడ్‌లు అనే భావన నుంచి బయటపడాలి. ప్యాకేజీలు చూసి మురిసిపోతున్నారు. ఇది ఏమాత్రం శ్రేయోస్కరం కాదు. ప్రైవేట్ విద్యాసంస్థలు, హాస్టల్ నిర్వహణపై తరచూ తనిఖీ చేయాలి. అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితిపై దృష్టి సారించాలి. ప్రభుత్వనిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? లేవా? అని సరిచూడాలి. పాఠశాలలు, కళాశాలలు పనిగంటలు, పని దినాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అధికారులు కూడా నూతన ప్రైవేట్ విద్యాసంస్థలు మంజూరు చేసే సమయంలో తూ.చ తప్పకుండా నిబంధనలు పాటిస్తూ, అనుమతులు మంజూరు చేయాలి. విద్యావైద్య అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు, జిల్లాశాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలి. దేశ భవిష్యత్తుకు యువతే ఆధారం. అటువంటి యువత విద్యాసంస్థల నుంచే ఉద్భవిస్తారు. కావున విద్యాలయాలు వికాసం కోసం పాటుపడేవిగా ఉండాలి కానీ విద్యార్థులకు నిర్బంధ నిలయాలుగా, జైళ్లుగా ఉండరాదు. ఆత్మహత్యలకు నిలయాలుగా ప్రైవేట్ విద్యాసంస్థలు మారడం అత్యంత బాధాకరమైన విషయం. ఇదే సమయంలో ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా తనిఖీలు నిర్వహించాలి. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ఉండాలంటే విద్యాసంస్థలు యాజమాన్యాలు కూడా తగిన నిర్ణయాలు తీసుకోవాలి. ప్రభుత్వాలు, అధికారులు సరైన చర్యలు చేపట్టాలి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువులు, భవిష్యత్తుపై అత్యాశకు పోకుండా, వారి సామర్థ్యాన్ని బట్టి భవిష్యత్తు తీర్చిదిద్దుకునే అవకాశం కల్పించాలి. అప్పుడు మాత్రమే ఈ ఆత్మహత్యలు ఆగుతాయి అని గ్రహించాలి. విద్యార్థుల్లో కూడా ర్యాగింగ్ వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలి. సరైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. కొంత మంది రాజకీయ నాయకుల ఆధ్వర్యంలోనే కొన్ని పేరుపొందిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండటం వలన సరైన అజమాయిషీ చేయడానికి వీలులేని పరిస్థితులు ఉండటం గమనార్హం. ఏదిఏమైనా ప్రభుత్వాలు, అధికారులు విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని రకాల విద్యాసంస్థలను తరచూ తనిఖీలు నిర్వహించాలి. లోటుపాట్లు సరిచేయాలి. భవిష్యత్తులో భారత్ పట్టుకొమ్మలు మన విద్యార్థులే అని గ్రహించాలి. ●

# భాషతోనే మానవ మనుగడ వికాసం

బి.లలితానంద ప్రసాద్

మానవ పరిణామక్రమంలో భాషల ఆవిర్భావం, పురోగతి, వికాసంలో మనిషి సమగ్ర అభివృద్ధిలో ఇతోధికంగా దోహదపడ్డాయి. భావ పంపిణీ, మార్పిడి, వినియోగంలో భాషారహిత మానవ మనుగడ దుస్సాధ్యం. ప్రాణులన్నింటిలో మనిషి తన ప్రత్యేకతను, విశిష్ట ఆధిక్యతను ప్రదర్శించడంలో భాషదే కీలకస్థానం. మనిషి తన నిరంతర జిజ్ఞాసతో తన జీవనం అర్థవంత, ఆనందకర, ప్రయోజన, ప్రగతిశీలకై సృష్టించుకున్న కళలు, తత్వం, శాస్త్రం లాంటివన్నీ భాషా సమ్మిశ్రయాలే. అందువల్లనే ఆయా ప్రాంతాలలో, కాలాల్లో సంస్కృతుల్లో భాష అంతర్భాగం. విశ్వవ్యాప్తంగా భాష రెండు రకాలు. ఒకటి మౌఖికం. రెండోది లిఖితం. అలాగే మరో రెండు విభాగాలు. ఒకటి స్వభాష, మరొకటి పరభాష. స్వభాష మాతృభాష లేక అమ్మభాష. ఎవరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా ఈ మాతృభాష సరైనది. సమంకాగలిగింది లేదు. ఉండదు. మాతృమూర్తి, మాతృదేశంలో అనుసంధించబడి ఉండడం వలన ఎవరి మాతృమూర్తి భూమివారికి ఎంత ఉన్నా వారికి వారి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం అంత గొప్పది. మాతృభాష అటువంటిది. అది హృదయభాష. మాతృభాష ప్రతి ఒక్కరికి పుట్టక ముందు నుండే అబ్బుతుంది. తల్లి గర్భంలో ఉన్నప్పుడు తల్లి రక్తం, శ్వాసతోపాటు ఆ అమ్మ అమృతమయ భాషను అంతర్లీనంగా వించుకుంటాడు బిడ్డ. అంతర్లీన అమృతపు అంతర్జ్యోతిలో వెలుగులు ఎన్నడూ మృతం కావు. కాబట్టి ఏ బిడ్డ అయినా పసిప్రాయంలో మాతృభాష వాడకంలో ఎలాంటిప్రయాస లేకుండానే అలవోకగా మాట్లాడగలుగుతారు. జన్మతోపాటు తల్లి బిడ్డకు ఇచ్చే దివ్యవరప్రసాదం మాతృభాష. తల్లి స్తన్యం గ్రోలి పెరిగే ప్రతిబిడ్డ తల్లిభాషను అనుదినం గ్రోలుతుంటాడు. అందుకే అమృతతుల్యమైన మాతృభాష తల్లిపాల వంటిది. దీనికి మరేదీ సాటిరావు. పోటీపడి లేవు. ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో మాతృభాష వాడుక భాషగా తన ప్రత్యేకతను, ప్రాధాన్యతను ఎంతగానో ఎల్లప్పుడూ నిరూపించుకుంటుంది. దీని వాడుకకు ఎలాంటి శిక్షణలు, నైపుణ్యాలో అవసరం లేదు. కుటుంబ, పరిసరాల ప్రభావంతో అతి సునాయసంగా లేత ప్రాయంలోనే అబ్బుతుంది. కడవరకూ కొనసాగుతుంది. అన్ని కాలాల్లో అన్ని ప్రాంతాల్లోని సంస్కృతిలో మాతృభాష శిఖర ప్రాయంగా ఉంటుంది. ఆ సంస్కృతిని ఉద్దీపనంగా గావిస్తుంది. తనదైన ప్రత్యేక ప్రభావం కలిగి ఉంటుంది. ఆయా రూపాల్లో ఇంతటి కీలక స్థానంలో ఉండటం వల్లనే దేశీయ సంస్కృతిని విధ్వంసం చేయు ప్రక్రియలో మాతృభాషపై దాడికి అన్యులు పూనుకుంటారు. ప్రలోభపెడతారు. స్వదేశీయులు అప్రమత్తతో కాపాడుకొనకపోతే భాషా సంస్కృతులు అంతరించే ప్రమాదం ఎప్పుడూ పొంచి ఉంటుంది. మాతృభాషలో మధురిమల సరిగమలు అన్యభాషల్లో ఆస్వాదనకు ఆస్కారం తక్కువ. మాతృభాష వ్యక్తి శరీరంలో అణువణువునా నిండి ఉండడంతో దానికి సంబంధించిన ప్రతి అక్షరం తనివితీరా ప్రతికణమూ కమ్మగా కౌగిలించుకుని కలుకుతుంది. ప్రతిభాషా తనకే సొంతమైన నుడికారం, పలుకుబడులు, సొగసులు, వగైరాలు మన సామెతలు. పొడుపు కథలు, మాండలికాలు లాంటివి సొంత వ్యక్తిత్వాన్ని విశిష్టతను ప్రకటిస్తాయి. నిలబెడతాయి. తన స్వీయ ఔన్నత్యాన్ని ఎలుగెత్తి చాటుతాయి. ఉదాహరణకు మన జానపదాలు, నిజానికి అవి జనపదాలు. జ్ఞానపదాలు. అంతా మౌఖికం. తరం తర్వాత తరానికి నిరంతరంగా వీటి విన్యాస, విఖ్యాత విశేష, అశేష సొగసులు పరభాషలో ఎంత పాకులాడినా పట్టుబడవు. పరభాషా ప్రవీణులకవి కృత్రిమంగా ఉండొచ్చు. సహజసిద్ధంగా మాత్రం ఉండవు. మాతృభాషా పరిరక్షణ అంటే తప్పనిసరిగా జానపద సాహిత్యపరిరక్షణ, పోషణ, ప్రచారం కూడా. సృష్టిలో మనిషికి ప్రత్యేకమైనవి ఆలోచన, అనుభూతి, అభివ్యక్తులు. వీటి నమ్మిశ్రమంలో ఉన్న ప్రతి వ్యక్తి ఓ భావోద్వేగాల పుట్ట. ప్రతి సందర్భంలో సంఘటనలు, సన్నివేశాలు, స్పందనలు ప్రతి స్పందనలలో ఈ భావోద్వేగాలు పలుసార్లు అసంకల్పితంగా, అనూహ్యంగా బయటపడతాయి. వీరికి సరైన వాహిక మాతృభాషే. అప్పుడే అవి అత్యంత స్పష్టంగా, స్వచ్ఛంగా, స్వేచ్ఛగా, సహజాతి సహజంగా సముత్తమంగా, యధేచ్ఛగా నిండుగా, నిర్మలంగా, మనిషి మాట ఉంటుంది. వ్యక్తి అంటేనే వ్యక్తం చేయగలవాడు. అలాంటి అభివ్యక్తి పరిపూర్ణంగా పరిపుష్టంగా జరగాలంటే అందుకు అమృతం లాంటి అమ్మభాషా లేక మాతృభాష మమకార వినియోగం తప్పనిసరి. అది వ్యక్తికి విషయానికి స్వీకర్తకు సమగ్ర జీవజీవాలను ఇస్తుంది. కర్తవ్యదిశగా పురిగొల్పుతుంది. సమస్త సమాచార వ్యవస్థలో ముఖ్యమైన చదవటం, రాయడం, వినటం, చెప్పడం లాంటివి అద్భుతంగా చేయొచ్చు. సృజనలలో, స్వభావంలో, వృత్తిలో, ప్రవృత్తిలో సర్వత్రా సుహృద్భావ వాతావరణం ప్రోది చేయొచ్చు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సాంకేతిక పాలనాపర న్యాయ, విద్య, వైద్యవ్యవస్థలలో ఎంతగా మాతృభాష, మమకారంతో వినియోగం పెరిగితే అంతగా ఆయా రంగాలు పూర్తిసామర్థ్యాన్ని నిజాయితీగా నిరూపించుకునే అవకాశం ఉంటుంది. వ్యవస్థ లకు, వ్యక్తులకు మధ్య గల అడ్డుగోడలు తొలగించగలవు. సమస్త మానవ, సామాజిక కుటుంబ, వ్యక్తిగత, వృత్తిపర సంబంధాల పరిపుష్టికి మాతృభాష వినియోగం అన్నివిధాల తప్పనిసరిచేయాలి. అందుకు సంబంధిత అధికారులు తగు సత్వర చర్యలు గైకొనాలి. మాతృభాష విద్యార్థులకు అన్నింటా ప్రాధాన్యతనివ్వాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. మానవ మనుగడ వికాసానికి మొక్కుబడిగా కాక నిండు మనసుతో మమకారంతో మాతృభాష వినియోగం తప్పనిసరి చేయాలి. ●




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# జౌళి కార్మికుల సమర్థ్ పథకం పురోగతిని వివరించండి

**లోక్ సభలోఎంపీ అనురాధ**

అల్లవరం, మార్చి 15, ప్రభాత వార్త :

జౌళి పరిశ్రమలోని కార్మికుల సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు కేంద్రం చేపట్టిన సమర్థ్ పథకం ద్వారా జరిగిన పురోగతి, ప్రస్తుత ప్రరిస్థితిని గురించి లోక్ సభలో అమలాపురం ఎంపీ చింతా అనురాధ ప్రశ్నించారు. బుధవారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర జౌళి శాఖ మంత్రి పీయూష్ గోయల్ సమాధానమిచ్చారు. సమర్థ్ పథకాన్ని జౌళి పరిశ్రమలో కార్మికుల సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని, దీని ద్వారా 2017 - 2020 సంవత్సరాలలో 10 లక్షల మందికి

- మిగతా 6 లో..



# ఇంటర్ మొదటి రోజు పరీక్షకు 13 మంది గైర్హాజరు

6 లో..

# పడకేసిన వైద్యం..!

- కొన్ని రోజులుగా డ్యూటీకి దూరమైన గైనకాలజిస్ట్
- సెలవు తీసుకున్నారన్న సూపరింటెండెంట్
- ఇబ్బందుల్లో ప్రసూతి సేవలు..?
- లీవ్ పూర్తయినా రాకపోవడంతో అనుమానాలు




కొత్తపేట మార్చ్15, ప్రభాతవార్త :

అది ఒక మంచి లక్ష్యంతో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి.. ప్రైవేట్ ఆస్పత్రులను కాదని, ఆయన వైద్యం బాగుంటుందని పలువురు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలకు మొగ్గుచూపారు. ఆపరేషన్లు అవసరం లేకుండానే ఎక్కువ కేసులు ఆయన వచ్చిన తర్వాత నార్మల్ గా డెలివరీ చేసేవారు.. వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆయన మంచి పేరు తెచ్చుకున్నారు... ఇదీ కొన్ని రోజుల క్రితం పరిస్థితి... కానీ ఇప్పుడు అక్కడ వైద్యం చేయించుకోవడానికి చాలామంది వెనుకాడుతోన్న పరిస్థితి.. ఇక ప్రసవాలైతే చెప్పనక్కర్లేదు.. వేలకు వేలు పోసి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించు కుంటున్నారు కానీ అక్కడి వైద్యానికి ఆమడదూరం లో ఉంటున్నారు..

పుట్టే బిడ్డ, తల్లి ఆరోగ్యంగా ఉండాలని ఎంత ఖర్చైనా ప్రైవేట్ ఆసుపత్రులనే ఆశ్రయిస్తున్న పరిస్థితి.. అయితే అప్పటికి ఇప్పటికీ ఎందుకంత మార్పు.. ఒకసారి పరిశీలిస్తే.. కొత్త కారంగా పనిచేసిన గైనకాలజిస్ట్ సెలవు పై వెళ్లడం కారణంగా తెలుస్తోంది.. ఒకప్పుడు ఆ వైద్యుడు వచ్చిన

- మిగతా 6 లో..



# మట్టి తొలగించకపోతే నోటీసులు జారీ

- ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్

8 లో..

# నియోజకవర్గ సేవా కార్యక్రమాల్లో రాజాకు సరిలేరు



# ఇరిగేషన్ కాలువ గట్టు ఆక్రమణ చేస్తే సహించేది లేదు

- మాకినీడి శేషు కుమారి




కాకినాడ రూరల్ , మార్చి 15 (ప్రభాత వార్త) : రూరల్ మండలం వలసపాకల గ్రామంలో గంగరాజు నగర్ సర్వే నెం 71 ఇరిగేషన్ కాలవగట్టు అక్రమణ చేస్తే సహించేది లేదని పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషు కుమారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ కాలువ గట్టు గా చెప్పుకుని స్థలాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి ఆక్రమణ చేస్తున్నారని, స్థానిక ప్రజా ప్రతినిధి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.

తరువాయి 6లో..




# కో-ఆపరేటివ్ ప్రెసిడెంట్ గడువు పెంపు రద్దు చేయాలి కోపరేటివ్ డైరెక్టర్స్

యానాం మార్చి 15, ప్రభాతవార్త:

యానాం నియోజకవర్గం యానాం కోపరేటివ్ స్టోర్స్ ప్రెసిడెంట్,కమిటీ గడువు ఈనెల 31తో ముగియనుండటంతో మరో మూడు నెలలు పెంచుతూ పుదుచ్చేరి కోపరేటివ్ డైరెక్టర్ బుధవారం జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ కమిటీ డైరెక్టర్లు పలువురు స్థానిక పరిపాలనాధికారి మునిస్వామికి వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు మీడియాతో డైరెక్టర్లు మాట్లాడుతూ కోఆపరేటివ్ ప్రెసిడెంట్ పొన్నాడ విగ్నేశ్వరుడు ఎన్నిక సరైనది కాదని అప్పటినుండి తాము అనేక సార్లు ఫిర్యాదులు చేయడం జరిగిందని ఆ కమిటీ డైరెక్టర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 31 తో తమ కమిటీ గడువు ముగియనుందని అయితే తమకు వేరే కారణాలు చెప్పి సంతకాల

- మిగతా 6లో..

# డీఈఓ ఆకస్మిక తనిఖీ



ముమ్మిడివరం మార్చి 15 ప్రభాతవార్త :

జిల్లా విద్యాశాఖ అధికారిని ఎం కమల కుమారి జెడ్పి బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు విద్యా సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఆరు ఏడు తరగతుల విద్యార్థులను ఇంగ్లీష్ క్లాసు తనిఖీ చేయగా ఒక విద్యార్థి కూడా ఆమె అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోవడంతో ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

ఇరువురు విద్యార్థులను సిలబస్ లో ఉన్న ప్రశ్నలకు సంబంధించి భేటీ బచావో బేటి పడావో వో కు అర్థం చెప్పమని అడగ్గా ఒక విద్యార్థి కూడా సరైన సమాధానం చెప్పలేదు పదో తరగతి సంబంధించి ప్రీ ఫైనల్ పరీక్షలు జరగడంతో బుధవారం జరుగుతున్న లెక్కల సబ్జెక్టు సంబంధించి ఒక సమస్యను ఉపాధ్యాయులతో బోర్డుపై రాయించి ఇరువురు విద్యార్థులను ఆ సమస్యను పరిష్కారం చేయమనగా వారు చేయలేకపోయారు ఆ ఇరువురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీచేసి 24 గంటల్లోపు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు పాఠశాల ఇచ్చాం

తరువాయి 6లో..

# న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే .. దాడికి పాల్పడతారా..?

- దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల, టిడిపి నేతలు



రావులపాలెం, మార్చి 15 (ప్రభాతవార్త) :
అ ధికారం అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకుల ఆగడాలు రోజురోజుకీ పెరిగి పోతున్నాయని, రావులపాలెం మండలం కొమరాజులంకలో మాజీ ఉప సర్పంచ్ గుర్రాల నాగభూషణం ఇంటిపై వైసీపీ వర్గీయులు దాడి చేయడమే దీనికి నిదర్శనమని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే .. దాడికి పాల్పడతారా..?

4 లో..

## జౌళి కార్మికుల సమర్థ్ పథకం

# పురోగతిని వివరించండి..

(9 లక్షల మంది సంఘటిత రంగం నుండి మరియు 1 లక్ష మంది అసంఘటిత రంగంలోని) శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. అయితే కోవిడ్ వలన ఈ శిక్షణా కార్యక్రమం ఒడిదుడుకులకు గురైందని, ఇప్పటి వరకూ దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి 1,53,047 మందికి శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. సమర్థ్ పథకాన్ని మార్చి 2024 వరకూ పొడిగించి ఇందుకు రూ. 390 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

## ఇంటర్ మొదటి రోజు

# పరీక్షకు 13 మంది గైర్హాజరు

**రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త. :** అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో పరీక్షా కేంద్రంలో బుధవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సర తెలుగు పేపర్..1 పరీక్షకు 13 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్, ఏ. పీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.విజయ్ మోహన్ రావు తెలిపారు. రాజవొమ్మంగి ప్రభుత్వ కళాశాల, అల్లూరి కళాశాల, ఏపీఆర్ కళాశాల నుండి 305 మందికి 292 మంది హాజరయ్యారన్నారు. పరీక్షా కేంద్రాన్ని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బాజీలాల్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రం ఆవరణలోకి సెల్ ఫోన్ లను అనుమతి లేదన్నారు. వైద్య శిబిరాన్ని పీహెచ్ సి డా.శ్రీదుర్గ ఆద్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే ..

# దాడికి పాల్పడతారా..?

అని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం కొమరాజులంకలో నాగభూషణం ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ , టీడీపీ నాయకులు, తదితరులు మాట్లాడుతూ కొమరాజులంక గ్రామంలో ఉన్న పట్టా భూముల్లో మట్టిని అక్రమంగా తరలిస్తుంటే కొమరాజులంక మాజీ ఉప సర్పంచ్, గ్రామస్తులు కలిసి న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. న్యాయస్థానం ద్వారా మట్టి మాఫియాకు అడ్డు తగలడంతో ఇళ్లపై దాడులకు దిగి భయభ్రాంతులకు గురిచేసి వారు పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని మట్టి మాఫియా చెలరేగిపోతోందన్నారు. ధన దాహంతో కొట్టుమిట్టాడుతున్నారని, వారిని ప్రశ్నించినా, అడ్డు తగిలినా ఇంటి మీదకు వచ్చి దాడులకు దిగుతున్నారని అన్నారు. దళిత సోదరులను పావులుగా చేసి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని, ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వాస్తవ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అమలాపురం జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేసామని చెప్పారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టవలసిందిగా జిల్లా ఎస్పీని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గుత్తుల పట్టాభి రామారావు, కంఠంశెట్టి శ్రీనివాసరావు, ధర్నాల రామకృష్ణ, బండారు సత్తిబాబు , ముత్యాల బాబ్జి సయ్యపరాజు రామకృష్ణంరాజు, చిలువూరి సతీష్ రాజు, త్సామా బాబు, కాసా విజయసాగర్, మాసాబత్తుల ఆనందరావు, గుబ్బల మూర్తి ,పల్లి ఏసు, మేడపాటి కాసురెడ్డి, యర్రంశెట్టి బుజ్జి, మిరపయల రాము, సిద్దిరెడ్డి శ్రీను, పెచ్చట్టి చిన్నారావు, దొమ్మేటి శ్రీను, సింహ,బద్ద ఏసు తదితరులు పాల్గొన్నారు.


# డీఈఓ ఆకస్మిక తనిఖీ

ఉపాధ్యాయుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు మధ్యాహ్న భోజనం సంబంధించి 394 మందికి 327 మంది విద్యార్థులు హాజరు కాగా కేవలం 146 మంది విద్యార్థులు మాత్రమే భోజనం చేయడంపై ఆమె ఆశ్చర్య వ్యక్తం చేశారు ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని గోరుముద్ద పథకం అమలు చేస్తుంటే తక్కువ మందిభోజనం చేయడంపై నివేదిక ఇవ్వాలని హెచ్ఎం ను ఆదేశించారు పాఠశాల పరిసరాలు శుభ్రత లేకపోవడంపై హెచ్ ఎం ను హెచ్చరించారు హెచ్ఎం, ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆమె వెంట ఎంఈఓ బొజ్జ రమణశ్రీ సిఆర్పి కేఎస్ఆర్ శ్రీనివాసు లు ఉన్నారు.

## అద్దె వసూలు హక్కును బహిరంగ

# వేలం ద్వారా కేటాయించాలి

**అయినవిల్లి, మార్చి 15 ( ప్రభాత వార్త ) :** వినాయక సదన్ నిర్వహణ , వివాహ వేదికలకు అద్దెకు ఇచ్చి వసూలు చేసుకొనుటకు దేవస్థానానికి భారంగా ఉండటం వల్ల నిర్వహణ బాధ్యతలు అద్దె వసూలు హక్కును బహిరంగ వేలం ద్వారా కేటాయించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి నిర్ణయం తీసుకుంది.ఆలయ చైర్మన్ నంబూరి వెంకన్న బాబు రాజు అధ్యక్షతన బుధవారం జరిగిన ధర్మకర్తల మండలి సాధారణ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి దేవస్థానం బడ్జెట్ రూ. 9 కోట్ల 70 లక్షలు గాను , ప్రస్తుత అన్న ప్రసాద భవనం ఎదురుగా ఉన్న 31 సెంట్లు ఖాళీ స్థలమును అన్నప్రసాద ట్రస్టుకు కొనుగోలు చేసి భవనాన్ని నిర్మాణం చేపట్టేందుకు సభ్యులు తీర్మానం ఆమోదం తెలిపారు.అంతేకాకుండా అయినవిల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు నరహరిశెట్టి వెంకట్రావు వారసులు శ్రీ కేశవ స్వామి, శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయాలు పునర్నిర్మాణం బాధ్యతలు చేపడతామని హామీ ఇచ్చారని ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రణాళిక రూపొందించాలని అంగీకరిస్తూ సమావేశంలో సభ్యులు నిర్ణయించారు.ఈ నేపథ్యంలో దాతలను అభినందించారు.



# పడకేసిన వైద్యం.!

**మొదటి పేజీ తరువాయి**

తర్వాత పరిస్థితి మారిందని.. కానీ నేడు ఆ డాక్టర్.. ఆసుపత్రికి రావడం లేదని.. దీంతో వైద్యం పడకేసిందని... ప్రసూతి సేవలకు అవరోధం కలిగిందంటున్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్ని నెలల కిందట డాక్టర్ భీమేశ్వర నాయక్ అనే గైనకాలజిస్ట్ చేరారు. ఆయన వచ్చిన తర్వాత ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరుగుతూ వచ్చింది.. ఆయన వైద్యం బాగుంటుందని చాలామంది చెప్పుకున్నారు కూడా. ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ భీమేశ్వర నాయక్ ఆసుపత్రికి రావడం మానేశారు. ఆయన లీవ్ లో ఉన్నారని కొద్ది రోజులు రారంటూ ప్రచారం జరిగింది. అలాగే నాలుగు నెలలుగా జీతం రాకపోవడంతో డ్యూటీకి రావడం లేదని పలువురు అనుకున్నారు. ఇంకొందరైతే ఆయన బాగా వైద్యం చేస్తుండడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు డెలివరీ కోసం వెళ్లే వారి సంఖ్య తగ్గిందని చెప్పుకున్నారు.ఈ నేపథ్యంలోనే కొందరు ఆయనపై ఒత్తిడి తీసుకురావడంతో మానేసి ఉంటారని బయట పుకార్లు నడుస్తున్నాయి.ఇదిలా ఉంచితే ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేంద్ర ప్రసాద్ రావు కొన్ని రోజులుగా గైనకాలజిస్ట్ భీమేశ్వర నాయక్ డ్యూటీకి రావడం లేదని తెలిపారు. ఆయనకు హెల్త్ బాలేదని లీవ్ తీసుకున్నారని చెప్పారు.12 రోజులు లీవ్ ఇచ్చామని చెప్పారు. అటు ప్రసవాలకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా ఒక గైనకాలజిస్ట్ ను ఏర్పాటు చేశామన్నారు. సుమారు పది రోజులుగా ఆమె ఆపరేషన్లు, ప్రసవాలు చేస్తున్నారని వెల్లడించారు. అయితే రెగ్యులర్ డాక్టర్ అయిన భీమేశ్వర నాయక్ సెలవులు పూర్తయినా రావడంలేదన్నారు. అటు ఆయనకు నాలుగు నెలల పెండింగ్ ఉన్న జీతం ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. జీతం వచ్చినా, సెలవులు పూర్తయినా ఎందుకు రావడం లేదనేది అర్థం కావడం లేదని సూపరిండెంట్ నాగేంద్ర ప్రసాద్ రావు వాపోయారు. బయట మాత్రం ఆయన ఎందుకు రావడం లేదు అనేది పెద్ద ప్రశ్న గానే మిగిలిపోయింది. వైద్యం బాగా చేస్తుండడంతో ఎవరైనా ఆయనపై ఒత్తిడి తీసుకు వచ్చారా..? జీతం పడలేదని మానేశారా..? ఇక్కడ కాకుండా వేరే చోటికి ఎక్కడికైనా వెళ్లాలనుకుంటున్నారా..? అనే ప్రశ్నలు కొత్తపేట వాసుల మదిలో మెదులుతున్నాయి. ఎవరు ఎన్ని అనుకున్నా అసలు విషయం ఏంటి అనేది డాక్టర్ భీమేశ్వర్ నాయక్ కే తెలియాల్సి ఉండగా పేదలు వైద్య సేవలు పొందే ప్రభుత్వ దావాఖానల్లో భీమేశ్వర్ నాయక్ సేవలు మరల అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇరిగేషన్ కాలువ గట్టు

# ఆక్రమణ చేస్తే సహించేది లేదు

ుధవారంనాడు కాకినాడ రూరల్ మండలంలోని వలసపాకల గంగరాజు నగర్ రోడ్1లో సర్వే నెం 71 ఇరిగేషన్ కాలవగట్టును ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారని, ముందుగా స్కూలుకు సంబంధించిన బస్సులు పెడుతూ కప్పేడుతున్నామని స్థానిక ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారని మాకినీడు శేషు కుమారి రణరంగం చేశారు. రెవెన్యూ అధికారులు కబ్జాలను నిలువురించడం జరిగింది. ప్రభుత్వ స్థలాలను ఎవరూ కబ్జా చేయకూడదని అటువంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మాకినీడి శేషు కుమారి మాట్లాడుతూ మా తాతయ్య అయినా మంచ్చేం గంగరాజు రిటైర్డ్ పోలీస్ అధికారిని 16 ఎకరాల భూస్వామి కావడంతో ఆనాడు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కాలవ నిమిత్తం 8 కిలోమీటర్ల మేర భూమిని సేకరించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా పూర్వికులు నుండి ఆ భూమి గంగరాజు వారసులుగా మాకు హక్కు కలిగి ఉండడం జరిగిందన్నారు. అయినప్పటికీ నేటి వరకు ఆ భూమిని కావాలని గాని పేద ప్రజలను ఖాళీ చేయమని గాని ఏనాడు కోరడం లేదని కానీ ఆదిత్య విద్యాసంస్థల అధినేత శేషారెడ్డి పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి కాలువ గట్టు భూములను ఆక్రమణ చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధి అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ కాలవ గట్టు న్యాయస్థానంలో పెండింగ్లో ఉందని అయినప్పటికీ కొంతమంది ప్రజాప్రతినిధులు అందరితో కబ్జాలు చేస్తున్నారన్నారు. గతంలో కూడా కాలువ గట్టు ఆక్రమించి ప్రహరీ నిర్మించిన నేటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, మళ్లీ తిరిగి కాలువ గట్టుపై కన్నేసి పేద ప్రజల నివాసాలను తొలగించి కబ్జాకు యత్తనం చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు అండగా నిలవాల్సిన కాకినాడ రూరల్ శాసనసభ్యుడు ఫోన్ చేసి మరి శేషారెడ్డికి అడ్డు తగలకండి అంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కబ్జాల ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఎక్కడ చూసినా కబ్జాలు చేయడమే పాలనగా చేస్తున్నారన్నారు. కాలవ గట్టు పేద ప్రజల నివాసాలకు కాలనీ ప్రజల సామాజిక స్థలంగా భావించడం జరుగుతుందన్నారు. దీనిపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని శేషు కుమారి పేర్కొన్నారు.

**ఆక్రమణల పై చర్యలు :** కాకినాడ రూరల్ మండలంలోని వాకలపూడి రెవెన్యూ పరిధిలోని వలసపాకల గంగరాజు నగర్ 1లో సర్వేనెంబర్ 71 ఆక్రమణలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల తాహసిల్దార్ వీరవల్లి మురార్జీ పేర్కొన్నారు. ఇరిగేషన్ కాలవగట్టు ఆక్రమణ చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ అధికారులు నిలుపుదల చేయడం జరిగిందని,ఆక్రమలపై సర్వే చేసి ఎంత మేర జరిగిందో చూసి జిల్లా అధికారులకు విన్నవించడం జరుగుతుందన్నారు. ఇరిగేషన్ కాలువల ఆక్రమణలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పిడబ్ల్యుడి అధికారి పితాని భాస్కరరావుని

# విధుల నుండి తొలగించాలి

**యానం మార్చి 15, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాం పిడబ్ల్యుడి అధికారుల నిర్లక్ష్య వైఖరితో యానంలో మంచినీటి ఎద్దడి వచ్చే అవకాశం ఉందని పలుమార్లు ఇప్పటికే పరిపాలన అధికారి మునిస్వామికి వినతిపత్రలు ఇచ్చామని అయినప్పటికీ పిడబ్ల్యుడి అధికారులు కాళ్ల నాగరాజు, పితాని భాస్కరరావులకు చలనం లేదని వాళ్ళను విధుల నుండి తొలగించాలని బిజెపి మాజీ ప్రెసిడెంట్ మగాపు సుబ్బారావు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం పండు సిద్ధార్థ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు పరిపాలన అధికారి మునిస్వామిని కలిసి తాగునీటి సమస్యపై వేసవికాలంలో రాబోయే ఇబ్బందులను వివరించారు. పిడబ్ల్యుడి అధికారులు నిర్లక్ష్య వైఖరి వల్లే తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉందని తక్షణం వారిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మగాపు సుబ్బారావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కి ఉన్న మంచి పేరు చెడగొట్టే విధంగా ఆయనపై కక్ష సాధింపుతో అధికారులు ఒక పథకం ప్రకారం కావాలనే యానంలో



మంచినీటి సమస్య వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సబ్బతి శ్రీనివాస్, మేల్లం చిన్న, నక్కల సుబ్బన్న,సబ్బతి లోకేష్, వై శేషగిరిరావు,పెట్టా హరిబాబు,కొమ్ము కుమారి, ఆకుల సత్యనారాయణ, చెక్కల అరుణ్, నల్లం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అపజయం విజయానికి

# తొలిమెట్టు : రఘురామ్


**జగ్గంపేట మార్చి 15 ప్రభాతవార్త :** అపజయం విజయానికి తొలిమెట్టు అని ఫెయిల్యూర్ అయిన వారి నిరుత్సాహ పడకుండా మళ్ళీ ప్రయత్నించాలని డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఒమ్మి రఘురామ్ అన్నారు. బుధవారం కాలేజీలో జరిగిన ఐ సి ఐ సి ఐ బ్యాంక్ కు సంబంధించిన జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన ఆరుగురు యువతీ యువకులకు రఘురాం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ప్రిన్సిపాల్ ఇ చంద్రనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా



పాల్గొని ప్రసంగించారు. యువత డిగ్రీ సాధించినంతనే ఉద్యోగం రాదని, సర్టిఫికేట్ తో పాటు ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలను కూడా సాధించాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి నెల మన కళాశాలలో జాబ్ మేళా జరుగుతుందని యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ పృథ్వీ రాజ్ జగ్గంపేట ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాదికారం రుచి చూపిన కాన్షిరాం

**అమలాపురం, మార్చి 15,ప్రభాతవార్త :** బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సీరామ్ 89వ జయంతి మహోత్సవం డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిఎస్పి ఆధ్వర్యంలో అమలాపురంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సత్యా చింతా ముందుగా కాన్సిరాం చిత్రపటానికి పూలమాలంకరణ చేశారు. జిల్లా ఇన్చార్జ్ కాశి లక్ష్మీ భవాని కేక్ కట్ చేశారు.వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాధికార సిద్ధాంతాన్ని భారతదేశంలో బహుజనులకు అందించిన కాన్షిరాం నిజమైన అంబేద్కర్ వారసుడన్నారు. భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసి బహుజనులకు రాజ్యాధికార ఫలాలు రుచి చూపించారన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని ఆ దిశగా బహుజనులు పయనించాలని అప్పుడే బహుజనులకు నిజమైన మానవ హక్కులు అందుతాయని ఆయన



అన్నారు.ఈ జయంతి సభలో జిల్లా ఇన్చార్జ్ కాంగ్రేగుల నరసింహం,జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమ వెంకటేశ్వరరావు,ట్రెజరర్ సాకా రాజారావు,కోలా త్రిమూర్తులు,ఈదా మహలక్ష్మీ, తాడి రాంబాబు, ములపర్తి చందు,తాడి రమేష్, వాకపల్లి భీమారావు,బుడితి దయా మహేష్,పెండెం శ్రీనివాస్ జె.ఎస్.డి.రాజు,లెనిన్,సాగర్,నెల్లి బాలు,మోకా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కో-ఆపరేటివ్ ప్రెసిడెంట్ గడువు పెంపు

# రద్దు చేయాలి కోపరేటివ్ డైరెక్టర్స్

చేయించుకుని కమిటీ కాలపరిమితిని పెంచే విధంగా పుదుచ్చేరి నుంచి అనుమతులు ప్రెసిడెంట్ రప్పించుకోవడం జరిగిందన్నారు. అయితే ఇతను ప్రెసిడెంట్ గా ఉన్నటువంటి గత కాలంలో జరిగిన కోఆపరేటివ్ వ్యాపార లావాదేవీల్లో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని సిబ్బందికి వేతనాలు ఇవ్వకపోగా కోఆపరేటివ్ లిక్కర్ షాపులకు రెన్యూవల్ చేయించడానికి సైతం డబ్బులు లేవనటం ఆశ్చర్యంగా ఉందన్నారు.లక్షలాది రూపాయలు ఆదాయం వచ్చినట్లు రికార్డులు ఉన్నప్పటికీ తమ వద్ద ఒక్క రూపాయి కూడా లేదని ప్రెసిడెంట్ చెప్పడం కనీసం ఒక్క నెల జీతం అయినా ఇవ్వాలని సిబ్బంది కోరినప్పటికీ జీతాలకే కాదు ఈఎస్ఐ,పిఎఫ్ కట్టడానికి కూడా తమ వద్ద డబ్బులు లేవనడం దారుణం అన్నారు.ఈ మేరకు ప్రెసిడెంట్ గా ఉన్న కాల పరిమితి మొత్తం జరిగిన వ్యాపారాలు లావాదేవులు ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని వినతిపత్రంలో పేర్కొన్నామని డైరెక్టర్లు మట్టపర్తి మంగ,నల్లానాగలక్ష్మి,సుబ్బలక్ష్మి,ఎమ్ డి బేగమ్ తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఏనుగు మహల్ వద్ద రోడ్డు ప్రమాదం

## ముగ్గురికి తీవ్ర గాయాలు



**కొత్తపేట మార్చ్15 ప్రభాతవార్త :** కొత్తపేట మండలం ఏనుగు మహల్ సెంటర్ వద్ద రావులపాలెం నుండి అమలాపురం వైపు వెళుతున్న మారుతి రిడ్జ్ కారు వేగంగా దూసుకు వచ్చి ఒక ఆటో రెండు బైక్లను ఢీ కొట్టి పక్కనే ఉన్న చికెన్ షాప్ లోకి దూసుకుపోయింది. గాయల పాలైన వారిని చికిత్స నిమిత్తం కొత్తపేట హాస్పిటల్ తరలించారు ఈ ప్రమాదంలో రెండు బైకులు ఒక ఆటో పూర్తిగా దెబ్బతిన్నాయి కొత్తపేట పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు.

# గోదావరి వంతెన పైనుండి దూకి వ్యక్తి ఆత్మహత్య



**రావులపాలెం, మార్చి 15 (ప్రభాతవార్త) :** రావులపాలెం గౌతమి బ్రిడ్జిపై నుంచి బుధవారం ఒక వ్యక్తి గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒక వ్యక్తి రావులపాలెం - జొన్నాడ గౌతమి బ్రిడ్జిపై నుంచి గోదావరి నదిలోకి దూకినట్లు సమాచారం అందుకున్న రావులపాలెం ఎస్సైలు ఎం. వెంకట రమణ, సి.హెచ్.సురేంద్ర, హైవే పెట్రోలింగ్ పోలీసులు వి.ఎ.బి స్వామి, సి.హెచ్.రామ్మోహనరావు, తదితరులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని గోదావరి నదిలోకి నావపై వెళ్లి సుమారు అరగంట పాటు శ్రమించి అతన్ని ఒడ్డుకు చేర్చారు. హైవే అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రునికి ప్రథమ చికిత్స అందించారు, అనంతరం హైవే అంబులెన్స్ లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి వివరాలు సేకరించారు. రామచంద్రాపురంకు చెందిన దూళ్ళ సత్యనారాయణ (35) గా గుర్తించి అతని కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అయితే చికిత్స పొందుతూ అతను మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు.


# విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలు



**అమలాపురం రూరల్, మార్చి 15, (ప్రభాతవార్త):** ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం అన్న నినాదంతో అమలాపురం రూరల్ మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలు వేశారు. కామనగరువు గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు, నియోజకవర్గ సర్పంచుల ప్రతినిధి నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలు వేశారు. జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు కూడా విద్యార్థుల చేత డీవార్మింగ్ మాత్రలు మింగించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో కె విజయప్రసాద్, పిహెచ్సీ వైద్యురాలు పి శాంతిలక్ష్మి, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, పంచాయితీ కార్యదర్శి ఏఎస్ వీఎస్ ఎస్ రాజేశ్వరరావు, జెఎబిసి ఆదినారాయణ, హెల్త్ సూపర్వైజర్ కామేశ్వరరావు, హెచ్ఎం ప్రసాద్,ఏఎన్ఏంలు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే పేరూరు గ్రామ సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలు వేశారు. కార్యదర్శి ఆర్ ఎస్ఎస్ సూరపరాజు, హెచ్ఎం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణ పై అవగాహణ

**సఖినేటిపల్లి, మార్చి 15,ప్రభాత వార్త:** ఆయుస్మాన్ భారత్ కార్యక్రమములో భాగంగా హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రములో నిర్వహించిన హెల్త్ మేళా కార్యక్రమము లో క్షయ వ్యాధి వ్యాప్తి మరియు నివారణ చర్యల పై అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశం లో రాజోలు టి.బి. యూనిట్ ఇంఛార్జి వైద్యాధికారి డా.ఎం. డి.ఎం. ఏ. యూనుస్ మాట్లాడుతూ ఒక వారం పైబడి దగ్గు,సాయంత్రం సమయం లో జ్వరం రావడం, దగ్గినప్పుడు ఛాతీ లో నొప్పి, ఆకలి మందగించటం, బరువు తగ్గడము వంటి లక్షణములు కల వారు ప్రతి సచివాలయం లో గల హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రములో కళ్లే నమూనా ఇచ్చి వ్యాధి నిర్ధారించుకోవలని ఒకవేళ టి.బి.నిర్ధారణ అయితే మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండా జాన్ బాబు, హెల్త్ సూపర్వైజర్ పి.ఎల్.ఎన్.స్వామి, టి.బి.సూపర్ వైజర్ యు.హరి ప్రసాద్,సిబ్బంది ఎం.మౌనిక, కె.అనిత కుమారి, ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.



## చిత్తులాట కేసులో ఐదుగురు అరెస్టు

**రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాత వార్త** : రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి శ్రీరామ్ నగర్ లో 14 తేదీ రాత్రి చిత్తులాట ఆడుతున్న రాజవొమ్మంగి గ్రామానికి చెందిన ఐదుగురుని పట్టుకొని వారి వద్ద నుండి రూ.1,450లు నగదుని స్వాదీనం చేసుకున్నామని రాజవొమ్మంగి ఎస్.ఐ తొర్లపాటి గోపి నరేంద్ర ప్రసాద్ తెలిపారు. పట్టుబడ్డవారిపై కేసు నమోదుచేసినట్లు ఎస్ ఐ వెల్లడించారు.

## పిహెచ్‌సినీ తనిఖీ చేసిన ఎంపీపీ బంధం శ్రీదేవి



**రంపచోడవరం మార్చి 15 ప్రభాతవార్త** : రంపచోడవరం మండలం పెద్ద గెద్దాడ పీ హెచ్ సీ ని ఎమ్మెల్యే ధనలక్ష్మి సూచనల మేరకు బుధవారం నాడు ఎంపీపీ బంధం శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ తో మాట్లాడుతూ ఆసుపత్రికి వైద్యానికి వచ్చిన ప్రతి ఒక్కరికి సరైన వైద్యం అందేలా చూడాలని అలాగే గర్భిణీ స్త్రీలను 15 రోజుల ముందుగా ఆసుపత్రిలో చేర్పించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చుట్టుపక్కల నుండి ఆదివారం రంపచోడవరం సంతకు ప్రజలు బాగా వస్తారని కాబట్టి ఆదివారం అయినా ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులను సూచించారు. రక్త నమోనాలను వెంటనే పరీక్షించి రోగులకు వారి ఆరోగ్య పరిస్థితి గూర్చి తెలియజేయాలని అన్నారు. నిర్ణీత సమయంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఆస్పత్రి చైర్మన్ గా పదవి చేపట్టి 18 నెలలు అవుతున్న ఒక్క సమావేశం కూడా నిర్వహించకపోవడం సోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంజం వంశీ , మాజీ ఎంపీపీ అరగాటి సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు గంగరాజు, పాల ప్రసాదు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవనంలో బోరు నిర్మాణం



**గోకవరం, మర్చి15 ప్రభాత వార్త** : పాత బస్టాండ్ సమీపంలో కొన్ని సంవత్సరాలుగా నిరుప్రాయంగా ఉన్న బిల్డింగును ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు తూర్పుకాపు, వెలమల సంఘాలకు వారికి కమ్యూనిటీ భవనంగా కేటాయించడం జరిగింది. ఇందులో భాగంగా బోరు నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు నాయకులు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జెడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, సొసైటీ అధ్యక్షుడు గాజనం సత్తిబాబు,మాజీ సొసైటీ అధ్యక్షుడు దాసరి తమ్మన్నదొర, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. భవనం నిర్మాణానికి అంగీకరించిన ఎమ్మెల్యే చంటిబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. భవనం అభివృద్ధికి మండల పరిషత్ నిధులనుంచి 5 లక్షల రూపాయలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే తన తల్లి జ్ఞాపకార్థం లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. అదేవిధంగా జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ ఐదు లక్షల రూపాయలు విధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుంకర వెంకటరమణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పాలురి బోసుబాబు, వరసాల ప్రసాద్, దాసరి చిన్నబాబు, పులపర్తి బుజ్జి, ఆయా సంఘాల నాయకులు తుమ్మల చిన్నాబ్బు, చింతల అనిల్ కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కవికత్తిమండ పేరిట అభిమానం సంఘం



**సఖినేటిపల్లి, మార్చి 15,ప్రభాత వార్త:** రచయితలకు, కవులకు అభిమానులు ఉండటం సహజమే కానీ ఏకంగా అభిమానసం ఘంగా ఏర్పడటం అరుదే.ప్రముఖ రచయిత,కవి,పూర్వ సాహిత్య అకాడమీ రాష్ట్ర సభ్యుడు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ , ప్రపంచ తెలుగు సాహిత్య ,సాంస్కృతిక అకాడమి చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ పేరిట బుధవారం డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఫ్యాన్స్అసోషియేషన్ ఏర్పాటయింది.ఆంధ్ర ,తెలంగాణా రాష్ట్రాలలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడం విశేషం.820 మంది సభ్యులు గల ఈ అసోషియేషన్ ద్వారా సాహిత్య కార్యక్రమాలు చేయడం ,సామాజిక కార్యక్రమాలు చేయడం , ప్రతాప్ రచనలను అందరికి అందేలా చూడటం . గుర్తింపుకు నోచుకోని కవులను ప్రోత్సహించడం చేస్తుంది . ఆన్లైన్లో ప్రతాప్ రచనలు పొందుపరచడం తదితర అనేక కార్యక్రమాలను ఈ సంఘం చేస్తుంది.ఈ కమిటీలో గుత్తా హరిసర్వోత్తమ నాయుడు,డా. బత్తల అశోక్ కుమార్ , వడ్డి సుధాకర్ , చిన్నారి అనిల్ కుమార్ ,తాటి హరీష్, అరవ జయపాల్ .వి. రెడ్డి ,చోళేశ్వరాచారి,లీలా మనోహర్ భానుతేజశ్రీ , అక్షిత ,నవీన్ పాటూరి ,జి ఓబులేసు ,రాకేశ్ , తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ తన పేరిట అభిమాన సంఘం ఏర్పడటం ఆనందంగా ఉందన్నారు .రచయితగా ఇరు రాష్ట్రాల్లో తొలిసారిగా నాకు ఈ అరుదైన అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు .

## ఘనంగా కాన్సిరాం జయంతి



**ముమ్మిడివరం మార్చి 15 ప్రభాతవార్త :** బీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్సిరాం 89వ జయంతిని ముమ్మిడివరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు స్థానిక పోలమ్మ చెరువుగట్టున గల జై బుద్ధ పార్కు లో విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు అధ్యక్షతన జయంతి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ కాన్సి రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో నడిచి రాజ్యాధికారం సాధించిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు మాయావతి ని ముఖ్యమంత్రి చేసిన ఘనత ఆయనదే అన్నారు బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన లో నిస్వార్థంగా ప్రజా పోరాటం చేశారన్నారు ఈ కార్యక్రమంలో కాశి బాలకృష్ణ వడ్డీ ఏడుకొండలు పుణ్యమ%శీ%తుల రజిని మెండి కమల, తిరుకోటి శాంతి సుధ, గుత్తాల డాన్ బాబు, దొనిపాటి విజయలక్ష్మి, కాశి అచ్యుత రామయ్య, జి సాగర్, రేవు శ్రీను, మెండు కొండబాబు, మెండి రాజశేఖర్, మెల్లం శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పథకాన్ని కూలీలు

# అదరూ సద్వినియోగం చేసుకోవాలి

**డ్వామా పథక సంచాలకులు వెంకటలక్ష్మి..**




**ప్రత్తిపాడు మార్చి 15 ప్రభాతవార్త** : క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పథకం పని అందరికీ దక్కాలి అని డ్వామా పథక సంచాలకులు అడప వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం నందు ప్రత్తిపాడు మండలం లో అడపా వెంకటలక్ష్మి పథక సంచాలకులు డ్వామా కాకినాడ జిల్లా వారు ప్రత్తిపాడు మండలము నందు ఉత్తరకంచి మరియు రాచపల్లి గ్రామ పంచాయితీలు నందు జరుగుచున్న ఉపాధి పనులు ను పరిశీలించి కొలతలు ప్రకారం పని చేసి రోజు వేతనం 257 రూపాయలు వేతనము తీసుకొన వలసినదిగా మరియు క్షేత్ర సహాయకులు కు మొదటి ఫోటో తీసిన నాలుగు గంటలు తరువాత రెండవ ఫోటో ను ఎన్.ఎం.ఎం.ఎస్. ఆప్ లో అప్లోడ్ చేయవలసినది ఆదేశించి యున్నారు.తరువాత ప్రత్తిపాడు మండల పరిషత్ సమావేశపు హాలు నందు ప్రత్తిపాడు మండలము లో గల23 గ్రామ పంచాయితీల క్షేత్ర సహాయకులు తో పథక సంచాలకులు అద్యక్షతన సమావేశము ఏర్పాటు చేసి యున్నారు. సదరు కార్యక్రమములో ప్రత్తిపాడు 2021-22 ఆర్థిక సంవత్సరముకు గాను పూర్తి చేసిన పని దినాలు 595145 టార్గెట్ గా ఇచ్చి యున్నారు.2022-23 ఆర్థిక సంవత్సరముకు పూర్తి చేసిన పని దినాలు 299702 చేసి యున్నారు. మిగిలిన 295443 పని దినాలు పూర్తి చేయవాలసినదిగా ఆదేశిస్తూ ఇచ్చిన లేబర్ టార్గెట్ తగ్గకుండా ఉపాధి వేతన దారులకు డిమాండ్ ఇచ్చి పని కొలతలు ప్రకారం చేయించి ఉపాధి వేతనం 257 రూపాయలు వచ్చే విధముగా పని చేయించవలసినదిగా ఆదేశిస్తూ తగు సూచనలు ఇచ్చియున్నారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎస్.వెంకటచలం, ఎ.పి.ఒ ఎ.వి.బి నాయుడు, సాంకేతిక సహాయకులు మరియు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు చేయూత



**ప్రత్తిపాడు మార్చి 15 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ప్రత్తిపాడు లో అటవీ తనిఖీ కేంద్రం సమీపంలో నివాసముంటున్న మధులత కుటుంబం అగ్ని ప్రమాదానికి గురై నిరాశ్రయులయ్యారు. వీరిని ప్రతిపాడు సిఐ కిషోర్ బాబు ఎస్ఐ పవన్ కుమార్ తదితరులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.. వారిని ఆదుకునేందుకు పలువురు నాయకులు గ్రామస్తులు ముందుకు రావాలని సూచించడం జరిగింది. వారి పిలుపుమేరకు ఆ కుటుంబానికి ప్రత్తిపాడుకు చెందిన యువత సహాయం అందించారు. గ్రామ ప్రముఖుడు జనసేన నాయకుడు గోపిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో 25 వేల రూపాయల సామాగ్రి తో పాటు ఐదు వేల రూపాయల నగదును కూడా అందజేశారు. అగ్ని ప్రమాదానికి గురై కట్టు బట్టలతో మిగిలిన చిన్నారులను, ఆ మహిళను ఆదుకోవడం కోసం గోపిశెట్టి మిత్ర బృందం ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ స్టవ్వు ఫర్నిచర్, తోపాటు బియ్యం నిత్యవసర వస్తువులు, 5000 రూపాయలు నగదును ఆ కుటుంబానికి అందించి వారందరికీ బాసటగా నిలిచారు. ఇటువంటి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తే మనమంతా బాగుంటామని ఈ యువత ముందడుగు వేశారు.. ఇదే ప్రమాదం జరిగి ఇంతమంది నిరాశ్రయలవడం చాలా దురదృష్టకరమని ప్రభుత్వం కూడా ఆదుకోవాలని వారన్నారు. అలాగే ప్రత్తిపాడు సిఐ.కె.కిషోర్ బాబు ఎస్సై ఎం.పవన్ కుమార్ లు సహకారం అందించడం చాలా గొప్ప విషయం అని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత బొబ్బర ప్రసాదు, లాజర్, మూర ప్రసాదు,తమ్మన్న నాని, తదితరులు పాల్గొన్నారు.

# తొత్తరమూడి డ్రైన్ పై అక్రమ కట్టడాలు

**పూడిక తీయడంలో తొలగని ఇబ్బందులు**






**అయినవిల్లి, మార్చి 15 ( ప్రభాత వార్త ) :** కొట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టిన ఆ డ్రైనేజీ పై కొంతమంది బడా వ్యాపారులు, రాజకీయ బ్రోకర్లు అక్రమంగా కట్టడాలు నిర్మించడంతో డ్రైనేజీలో మురుగు నీరు దిగువకు పారకపోవడంతో డ్రైనేజీలో మురుగు నీరు రహదారిపై పొంగి పొర్లడమే కాకుండా దుర్వాసన వెదజల్లడంతో బాటసారులు, స్థానికులు పలు ఇబ్బందులు పడుతున ఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామం ముక్తేశ్వరం మెయిన్ రోడ్ ను ఆనుకుని చోటుచేసుకుంది.ఈ నేపథ్యంలో తొత్తరమూడి గ్రామపంచాయతీ పరిధిలోగల ముక్తేశ్వరం మెయిన్ డ్రైన్ పూడికతీత పనులను బుధవారం ఆ గ్రామ సర్పంచ్ వార జయ సావిత్రి లక్ష్మీనరసింహారామ్ జెసిబి సహాయంతో చేపట్టారు. కాగా డ్రైన్ పైనే కొంతమంది బడా వ్యాపారులు,స్వార్ధ రాజకీయ బ్రోకర్లు పక్కా కట్టడాలు నిర్మించడంతో పూడికతీత పనులకు ఆటంకం ఏర్పడింది.డ్రైనేజీపై ఆక్రమణలు తొలగించకుండా పూడికతీత పనులు చేపట్టడంతో సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.రూ.లక్షలు ఖర్చు చేసి పూడికతీత పనులు చేసి అయ్యిందని అనిపించుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీలో ప్లాస్టిక్ సంచులు ఎక్కువగా అడ్డుపడి ఉండటం వలన పూడికతీత పనులకు ఇబ్బందికరంగా ఉందని, షాప్ యజమానులు అందరూ సహకరించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేస్తున్నా వినే నాధుడే కరువయ్యారు.ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు కలుగజేసుకుని డ్రైనేజీ పై అక్రమ కట్టడాలు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

### పారిశుద్ధ్యం విషయంలో కార్యదర్శులు

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా పంచాయతీ అధికారి విక్టర్**



**యు.కొత్తపల్లి, మార్చి 15 (ప్రభాతవార్త) :** పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధిలైట్ల విషయంలో పంచాయితీ, గ్రామ సచివాలయ కార్యదర్శులు కచ్చితంగా జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్. విక్టర్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి, వాకతిప్పలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా జాతిపిత మహాత్మ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పంచాయతీ, గ్రామ సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. గ్రామాలలోని ప్రజలకు పారిశుద్ధ్యం, త్రాగునీటి, వీధిలైట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలి. వీధిలైట్లు పగలే వెలగడంపై జగనన్నకు చెబుదాం తోపాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు తరచూ అందుతున్నాయి. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని పశువులకు స్థానిక చెరువులలో త్రాగునీటి వసతి కచ్చితంగా ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా పక్షులకు, వీధి కుక్కలకు కూడా తాగునీటి వసతి కల్పించాలి. వీధి కుక్కలని చంపడం తరలించడం ఎట్టి పరిస్థితులలోనూ చేయకూడదు. వాటి సంతానోత్పత్తిని తగ్గించడానికి మాత్రమే పశు వైద్య సిబ్బందితో కలిసి పనిచేయాలి. ఇంటి పన్నులు విఏ దృష్టి పెట్టి పూర్తిస్థాయిలో వసూలు చేయడానికి . ముందుగా ఉద్యోగులు, ధనవంతులు, మోతుబరులు తదనంతరం సామాన్య ప్రజలు వద్ద వసూలు చేయడానికి ప్రణాళికలు చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో భాస్కరరావు ఉన్నారు.



## అన్నదానం కు విరాళం అందించిన ద్వారంపూడి

**బిక్కవోలు ప్రభాత వార్త మార్చి 15 :** బిక్కవోలు మండలం కుంకుదురు గ్రామం బుడతల మామిడి వద్ద శ్రీ బాల త్రిపుర సుందరి సమేత లింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద సహస్ర కలశాభిషేకము నిర్వహించుచున్న శుభ తరుణంలో ఆలయ బ్రహ్మ రమణ శర్మ కోరిక మేరకు విచ్చేసినటువంటి భక్తులకు అన్నదాన నిర్వహణ నిమిత్తం 25000 రూపాయలను లయన్స్ క్లబ్ గొల్లలమామిడాడ శ్రీ సూర్య అధ్యక్షులు లయన్ ద్వారంపూడి వెంకటరెడ్డి చింతపండు గొల్లలమామిడాడలో తన చాంబర్ నందు రమణ శర్మ కి అందజేశారు. అనేక మంచి కార్యక్రమం లకు తన వంతు సాయం అందిస్తూ వెంకటరెడ్డి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అభిమాన పాత్రుడు అయ్యాడు అని స్థానికులు కొనియాడారు.

## ఆదిత్య ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**గండేపల్లి మార్చి 15 (ప్రభాతవార్త) :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో ఆదిత్య సిబ్బందికి ప్రత్యేక కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.సంకురాత్రి ఫౌండేషన్ కాకినాడ శ్రీ కిరణ్ నేత్ర శస్త్ర చికిత్సా లయం వారి సహకారంతో పెద్దాపురం విభాగం నేతృత్వంలో సుమారు 200 మందికి ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్ కొరకు, మరికొందరిని కంటి అద్దాల కొరకు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో ఆదిత్య సిబ్బందికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందిస్తున్న సేవలు పట్ల విద్యార్థులను ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్.ఐ.వి.వీరాంజనేయులు తదితరులను అభినందించారు.శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి పెద్దాపురం విభాగం డా. కళ్యాణి,సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో డీన్ డా. ఎస్. రమాశ్రీ, జె.డి. వెంకటేష్,ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్ లు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

## ఆర్‌బికేలలో రికార్డులను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్ వి.బోసుబాబు



**కోరుకొండ మార్చి 15 (ప్రభాతవార్త)** కోరుకొండ మండలంలో గల గాడాల, బుచ్చింపేట, జగన్నాధపురం, రైతు భరోసా కేంద్రాలనురాజ మహేంద్రవరం వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి బోసుబాబు బుధవారం పరిశీలించడం జరిగిందని, మండల వ్యవసాయా ధికారిని ఏ గౌరీ తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేస్తున్న ఈ క్రాఫ్ లిస్టుని, అన్ని ఆర్.బి.కె. కేంద్రాలలో డిస్ప్లే చేయాలని,ఏమైనా ఫిర్యాదులు వస్తే ఈ నెల 17వ తేదీ లోపు తీసుకోవాలని సూచించారన్నారు. ఆర్.బి.కె.లలో ఉన్న అన్ని రిజిస్టర్స్ ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బికే మల్లికార్జునరావు, సచివాలయ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారన్నారు.

# మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణం

**కోరుకొండ డీఎస్పీ కడలి వెంకటేశ్వర రావు**



**గోకవరం, మర్చి 15 ప్రభాత వార్త** : మితిమీరిన వేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అలాగే ప్రతి వాహనానికి రికార్డులు2తప్పనిసరిగా ఉండాలని డీఎస్పీ కడలి వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం గోకవరం పోలీస్ స్టేషన్ ని డీఎస్పీ పరిశీలించారు. ఎస్సై శివనాగబాబుతో కొన్ని ప్రత్యేక విషయాలు గురించి మాట్లాడారు. స్టేషన్ వద్ద సీసీ కెమెరాల రిమోట్ సిస్టం పరిశీలించారు. ఏ ఏ ప్రధాన సెంటర్లో సీసీ కెమెరాలు ఉన్నాయి, వాటి గురించి అడిగారు.. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, వాహనాలు అతి వేగంగా నడపొద్దని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. మితిమీరిన వేగంగా వల్ల ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

## తమపై దాడి చేసిరంటూ పిర్యాదు.. కేసు నమోదు చేసిన పోలీసులు

**రావులపాలెం, మార్చి 15 (ప్రభాతవార్త) :** రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామ పరిధిలోని గోదావరి లంక భూముల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్న వైనంపై ప్రశ్నించిన వారిని ఇంటికి వెళ్లి కొందరు దాడి చేసి కొట్టిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం. వెంకటరమణ తెలిపారు. గ్రామ పరిధిలోని గోదావరి లంక భూముల్లో సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై ప్రశ్నించడంతో మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన యార్లగడ్డ గణేష్, యార్లగడ్డ సత్తిపండు మరి కొంతమంది తమ ఇంటికి వచ్చి దాడి చేసి కొట్టారని గుర్రాల పుల్లేశ్వరరావు, గుర్రాల సత్యనారాయణలు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## శ్రీ వాగ్దేవిని వరించిన "గురుబ్రహ్మ "అవార్డ్



**అమలాపురం టౌన్, మార్చి 15 ప్రభాతవార్త** : సుచిరిండియా ఫౌండేషన్ వారు ప్రతీయేటా నిర్వహిస్తున్న వివిధ కాంపిటేటివ్ పరీక్షలలో విద్యార్థుల ప్రదర్శనను, పాఠశాల నిర్వాహణ సామర్థ్యాన్ని, విజయవంతమైన, ప్రత్యేకమైన విధానాల రూపకల్పన మరియు కార్యదక్షతను గుర్తించి స్థానిక శ్రీ వాగ్దేవి పాఠశాలను ఉత్తమ పాఠశాలగా, గుర్తించి, పాఠశాల డైరక్టర్ భరత్ ప్రతిష్టాత్మకమైన "గురుబ్రహ్మ" అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరక్టర్ భరత్ మాట్లాడుతూ విద్యార్థి అంతర్గత నైపుణ్యాలను వెలికితీసే వివిధ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహించడం, అందుకు తగినట్లుగా బోధనా విధానాలను రూపొందిస్తూ, విద్యార్థులను విజయపథంలో నడిపించాలనే సంకల్పంతో, సమిష్టి కృషితో శ్రీ వాగ్దేవి. అప్రతిహతంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రామ చంద్రమూర్తి, ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఇతర ఉపాధ్యాయులు డైరక్టర్ భరత్ను అభినం దిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## రౌతులపూడిలో
## ఆర్ఆర్ సినిమా సందడి

**రౌతులపూడి, మార్చి 15( ప్రభాతవార్త):** రౌతులపూడి మహాలక్ష్మి థియేటర్లో ఆర్.ఆర్ సినిమా విడుదల సందర్భంగాన టీనటులు,దర్శక నిర్మాతలుబుధవారం సందడి చేశారు. ఓం శ్రీ సత్య దేవాయ ఫిలిమ్స్ నిర్మాణంలో ఆర్.ఆర్ సినిమా నిర్మించామని చిత్ర నిర్మాత కోటిపల్లి బుజ్జి తెలిపారు. రౌతులపూడి మండలంలోని పరిసర ప్రాంతాల్లో కొన్ని సన్నివేశాలను చిత్రీకరించామని ఆయన అన్నారు. ఈ చిత్రానికి మొదట విడుదలైన థియేటర్లలో ప్రేక్షకుల ఆదరాభిమానం లభించిందని, ఆ విధంగానే ఇక్కడ ప్రేక్షకుల ఆదరాభిమానం చూపిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత కోటిపల్లి బుజ్జి, డైరెక్టర్ వి. ఎస్. వి. వి. మణికంత, థియేటర్ యజమాని జి దిలీప్, జెసిబి నాయుడు, తాతారావు, సత్యనారాయణ, రాజుతదితరులు పాల్గొన్నారు.



## సింగంపల్లి గ్రామంలో శిశువు
## మరణం పై విచారణ

**రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త :**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయితీ సింగంపల్లి గ్రామానికి చెందిన 3 నెలల 14 రోజుల ఆడ శిశువు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ ఈ నెల 13వ తేదీ రాత్రి చనిపోయిన విషయం తెలిసినదే. 15 తేదీన వార్త సింగంపల్లికి చెందిన శిశువు మృతి అంటూ వార్త వెలువడింది.. 15 తేదీన ఈ శిశుమరణంపై ఐసిడియస్ దూసరపాము సెక్టార్ సూపర్ వైజర్ నాగ జయలక్ష్మి సింగంపల్లి గ్రామంలో శిశువు తల్లిని విచారించినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. సింగంపల్లి గ్రామానికి చెందిన కెళల బుల్లెమ్మ మూడో కాన్పుగా గత ఏడాది నవంబర్ 28వ తేదీన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో 8వ నెలలో ఆపరేషన్ చేయగా 1.400 గ్రాముల బరువు తక్కువ గల ఆడ శిశువుకు జన్మనిచ్చినట్లు తమ రికార్డులో నమోదు కావడం జరిగిందని అన్నారు. కాకినాడ అడ్డతీగల హాస్పటల్లో శిశువు బరువు పెరగడానికి ప్రత్యేక సేవలు అందిచ్చామన్నారు.

సింగంపల్లి అంగన్వాడీ కేంద్రంలో గత ఏడాది జూన్ 18వ తేదీన బుల్లెమ్మ నమోదు కావడం జరిగిందన్నారు. ఈ నెల 13వ తేదీన శిశువుకు అస్వస్థత చేయడంతో రాజవొమ్మంగి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ వైద్య పరీక్షలు చేసి ఆక్సిజన్ పెట్టి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయగా అక్కడ వైద్య సేవలు పొందుతూ అదే రోజు రాత్రి 8:30 ని. లు కు చనిపోయిందన్నారు. శిశువు బరువు పెరిగిందని తల్లి ఇచ్చిన వివరాలు నమోదు చేశామన్నారు. శిశువు బరువు తక్కువగా పుట్టడంతో పాటు ఎదుగుదల లేదని సూపర్ వైజర్ నాగ జయలక్ష్మి వివరాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ నాగ జయలక్ష్మి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, హెచ్ వి రమాబాయి, హెల్త్ అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, అంగన్వాడీ కార్యకర్త సరస్వతి, ఏఎన్ఎమ్ సన్యాసమ్మ, ఆశ వర్కర్ కోనా అమ్మిరాజు.



# నియోజకవర్గ సేవా కార్యక్రమాల్లో
# రాజాకు సరిలేరు

**శంఖవరం / ప్రత్తిపాడు, మార్చి 15( ప్రభాత వార్త) :** ప్రత్తిపాడు నియోజకవర్గం జనహృదయనేతగా పేరొందిన వరుపుల రాజా నియోజకవర్గ సేవా కార్యక్రమాల్లో సరిలేరు అనిపించుకున్నారు. ఆయన అకాల మృతి నేటికీ ఎంతో మంది హృదయాలను కదిలిస్తుంది. ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నియోజవర్గ ప్రజలు ప్రార్థిస్తున్నారు. భౌతికంగా ప్రజల మధ్య లేకపోయినా జన హృదయాల్లో ఆయన స్థానం ఎంతో గొప్పదని పలువురు ముక్తకంఠంతో వెల్లడిస్తున్నారు. పార్టీకి, కార్యకర్తకు వెన్నుదన్నుగా ముందుండేవారని పేర్కొంటున్నారు. ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో ముందుండే వారు అంటున్నారు. కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా ఆదుకునే వ్యక్తి రాజా ఇక లేరనే వార్తతో జీర్ణించుకోలేకపోతున్నారు. పదవులతో సంబంధం లేకుండా రాజకీయాలకతీతంగా సేవలందించిన మహానేత రాజా మరణాన్ని మరువలేమంటున్నారు. తన తండ్రి వరుపుల తమ్మారావు ఫౌండేషన్ను 2016 లో స్థాపించి ఇంటింటికి వైద్యం - అందరికీ ఆరోగ్యం కల్పించిన వ్యక్తి వ రుపుల రాజా ఒక్కరే అంటున్నారు. అదేవిధంగా సదరం క్యాంపులు నిర్వహించి ఎంతోమంది విభిన్న ప్రతిభావంతులకు మెడికల్ సర్టిఫికెట్లు అందించిన మహా నేత ఆయనే అంటున్నారు. మెడికల్ క్యాంపు



ల ద్వారా కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు, ఆరోగ్య పరీక్షలు, గుండె పరీక్షలు, ఆపరేషన్లు చేయించారంటూ పలువురు పేర్కొంటున్నారు. వీటితోపాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి నోటు పుస్తకాలు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, డ్రైవింగ్ లైసెన్సులు అందించిన సేవకుడు రాజా ఒక్కరే అని నియోజవర్గ ప్రజలు వెల్లడిస్తున్నారు. కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా తమ కష్టంగా భావించి సత్వర పరిష్కారానికి చొరవ చూపారాంటున్నారు.



ప్రజా సమస్యపై తమ ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి కడుపునిండా భోజనం పెట్టి పంపించే వ్యక్తి రాజా ఇక మా మధ్య లేకపోవడం చాలా బాధాకరమని నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు గుండెలు శోభిల్లు తున్నారు. రాజా! మీ సేవలు మాకు ఎవరిస్తారని ఎదురుచూస్తున్నా ము. మీ ఆశయాన్ని వారిద్వారా నెరవేరుస్తా అంటున్నారు.

# మట్టి తొలగించకపోతే నోటీసులు జారీ
## ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్

**గోకవరం, మర్చి 15 ప్రభాత వార్త** : సాగునీటి కాలువను ఆక్రమించుకోవడానికి జరిగిన ప్రయత్నాన్ని అధికారులు అడ్డుకుంటున్నారు.. కొన్ని సంవత్సరాలుగా రైతుల పొలాలకు నీటిని సరఫరా చేస్తున్న పంట కాలువను కబ్జా చేయటానికి చూస్తున్న పద్ధతి పై అధికారులు సీరియస్ అయ్యారు.. మట్టిని తొలగించకపోతే నోటీసులు జారీ చేస్తామని చెప్పారు..ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ వీటికి సంబంధించిన వివరాలు తెలిపారు. గోకవరం గ్రామ చివారులో ప్రధాన రోడ్డు పక్కన లే అవుట్ ఉంది. ఇక్కడ పంట కాలువను ఆనుకుని సరిహద్దు ప్రహరీ నిర్మించారు. ఇక్కడ వరకు ఎటువంటి ఇబ్బంది లేదు. కానీ ప్రహరీ ఇవతల పంట కాలువను మట్టితో ఆక్రమించే ప్రయత్నం చేశారు. ప్రహరికి సమాంతరంగా మట్టిని వేశారు. దీనికి సంబంధించి పత్రికల్లో భారీగా కథనాలు రావడంతో ఇరిగేషన్ అధికారులు స్పందించారు. ఇక్కడ జరుగుతున్న అన్ని విషయాలు వాట్సప్ ల్లో అధికారులకు ఫొటోస్ పెట్టడం జరిగింది. రైతులు సాగునీటి కాలువను కబ్జా చేస్తున్నారని అధికారులకు వివరించడం జరిగింది. దీని పై ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ వెంటనే స్పందించారు. పనులు నిలుపుదల చేశారు. కాలువలో ఉన్న మట్టిని తొలగించాలని, లేకపోతే నోటీసులు జారీ చేస్తామని చెప్పారు.. ప్రస్తుతం పనులు ఆగిపోయాయి.. మట్టి తొలగిస్తారా, రాజకీయ పలుకుబడి ఉపయోగించి ఆక్రమణలు సాగిస్తారా వేసి చూడాలి..



## వైభవంగా యువ గణపతి స్వామి వారికి పుష్పోత్సవం

**అంబాజీపేట, మార్చి 15, ప్రభాతవార్త :** మండలంలోని మాచవరం గ్రామపంచాయతీ వీధిలో వేంచేసియున్న సిద్ధి,బుద్ధి శ్రీ యువ గణపతి స్వామి వారి పుష్పోత్సవ కార్యక్రమం మంగళవారం రాత్రి వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ కొడమంచిలి వెంకట కృష్ణ నాగేశ్వరరావు శర్మ బ్రహ్మత్వంలో తాళం రామకృష్ణ, గోపికృష్ణ దంపతుల ఆధ్వర్యంలో పుష్పోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈనెల 9న రాత్రి సిద్ధి, బుద్ధి సమేత శ్రీ యువ గణపతి స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. స్వామివారి పుష్పోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని భక్తులు వివిధ రకాల మిఠాయిలను స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో దంపతులతో పాటు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమానంతరము ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదములు వితరణ చేశారు.



## బీటలు వారిన చేలల్లో
## మోటారు సైకిల్ నడిపి నిరసన

**అమలాపురం రూరల్, మార్చి 15, ప్రభాతవార్త:** అమలాపురం మండలం నల్లమిల్లి జనుపల్లి నడిపూడి రావులచెరువు గ్రామాలలో దాల్వా సాగునీటి ఎద్దడి కారణంగా ఎండిపోయిన చేల్లో మోటార్ సైకిల్ నడిపారు రైతులు. ఎకరానికి రూ. 25వేల పెట్టుబడి పెట్టిన తర్వాత సాగునీరు లేకపోవడం వలన పొలాలు బీటలువారి ఎండిపోతున్న పరిస్థితి తలెత్తిందని వాపోయారు. ఈ పరిస్థితుల్లో బుధవారం జనపల్లి గ్రామంలో ఇరిగేషన్ అధికారులు వ్యవసాయ అధికారుల సమక్షంలో రైతులు పొలాల్లో మోటార్ సైకిళ్ళు నడుపుతూ నిరసన తెలిపారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పొలాలన్నీ ఎండిపోవడం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వ అధికారులు వ్యవసాయ అధికారులు ఇరిగేషన్ అధికారులు అందరూ కూడా వెంటనే స్పందించి ఎండిపోతున్న ఈ పొలాలకు నీరిచ్చి అవసరమైతే డ్రైన్ ద్వారా



ఉన్న నీటిని తోడి దాల్వపంటను రక్షించి రైతులను అప్పుల బారి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.

## అంధుల పాఠశాలకు
## జనసేన విరాళం

**అమలాపురం, మార్చి15,ప్రభాతవార్త :** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకులు డి.యం.ఆర్.శేఖర్ స్థానిక లూయిా అంధుల పాఠశాలకు 25 వేల రూపాయలను విరాళంగా అందించారు.ఈ విరాళాన్ని అంధ విద్యార్థిని విద్యార్థులకు భోజనాల నిమిత్తం ఖర్చు చేస్తామని పాఠశాల నిర్వాహకులు శ్రీనివాస్ తెలిపారు. జనసేన ఆవిర్భావం నుండి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతి యేటా ఇలా సహకరిస్తున్న పార్టీ నాయకులను, కార్యకర్తలను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎంఆర్ సతీమణి దుర్గా భవాని, దళిత నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, లింగోలు పండు, ఆర్.డి.యస్.ప్రసాద్, ఆకుల సూర్యనారాయణ మూర్తి, పోలిశెట్టి బాబులు, కొప్పుల నాగ మానస, డి.యస్.యన్.కుమార్, తిక్కా సరస్వతి, నల్లా వేంకటేశ్వర రావు, పాలూరి నారాయణ స్వామి, నిమ్మకాయల రాజేష్, యర్రంశెట్టి సతీష్, నల్లా దుర్గారావు, సలాది కన్నా మరియు నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# హెల్త్ సూపర్వైజర్ ప్రవర్తన పై విచారణ

**అంబాజీపేట, మార్చి 15 ,ప్రభాతవార్త** : మండలంలోని ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న నెల్లి మధుబాబు ప్రవర్తనపై విచారణ చేపట్టినట్లు డి.ఎం.అండ్ హెచ్.ఓ. ఎం. దుర్గారావు దొర తెలిపారు. ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన బుధవారం విచారణ చేపట్టారు. ముక్కామల పీహెచ్ సీ పరిధిలోని కె.పెదపూడి గ్రామంలో ఎంఎల్ హెచ్ పీ గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగినిపై అసభ్యకరంగాను, విధులకు ఆటంకం కలిగిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో హెల్త్ సూపర్వైజర్ మధుబాబు పై విచారణ చేపట్టామని తెలిపారు. ముక్కామల పీహెచ్సీ వైద్యురాలు ఎ. ఇంద్రావతిని మధుబాబు ప్రవర్తన పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సీ లో విధుల నిర్వహణ, తోటి ఉద్యోగులు, వైద్య సిబ్బంది పట్ల మధుబాబు ప్రవర్తనపై విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని దుర్గారావు దొర తెలిపారు. పీహెచ్సీ వైద్యురాలు ఇంద్రావతి మాట్లాడుతూ హెల్త్ సూపర్వైజర్ మధుబాబు గత ఐదు రోజులుగా లీవ్ లో ఉన్నారని, బుధవారంతో గడువు ముగుస్తున్న కారణంగా గురువారం విధులకు హాజరు కావాల్సి ఉందని తెలిపారు. ఈమెతోపాటు మరో వైద్యురాలు జి.వి.గీతాంజలి ఉన్నారు



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# ఎండిన ఆకులు, పూలతో సబ్బులు..

**రాలిపోయిన ఆకులూ, ఎండిపోయిన పువ్వులూ కనిపిస్తే తీసి పడేయడమే మనికి తెలుసు. వీటితో కూడా సౌందర్య ఉత్పత్తులు తయారు చేస్తున్నారు విశాఖపట్నానికి చెందిన కాకొల్లు వాసవీకాంత్. మరెందరో గిరిజన మహిళలకు ఉపాధినీ కల్పిస్తున్నారు. ఆ అనుభవాల్ని తెలుసుకుందాం.**

మన ఆలోచనల్లో స్పష్టత ఉంటే.. ఎవరేం అనుకున్నా, ఎందరు కాదన్నా కూడా అనుకున్నది సాధించొచ్చు. ఇంతా నా స్వీయానుభవం. లక్షల ఆదాయాన్నిచ్చే బ్యూటీ క్లినిక్‌లను తీసేసి, సౌందర్య ఉత్పత్తుల తయారీ మొదలుపెట్టినప్పుడు అంతా నన్ను విమర్శించినవారే. ఇప్పుడు ఇబ్బందులు దాటి విజయపథంలో పరుగులు తీస్తుంటే అంతా శభాష్ అంటున్నారు. నేను పుట్టి పెరిగింది అంతా విజయవాడలో, ఇంటర్మీడియట్ అవగానే పెళ్లయ్యింది. మా ఆయన కేవీమూర్తి స్టీల్ ప్లాంట్‌లో మేనేజర్. దాంతో మేం విశాఖ పట్నంలో స్థిరపడ్డాం. నాకు చిన్నప్పటి నుంచీ వ్యాపారం చేయాలన్న భావన బలంగా ఉండేది. అందుకు చాలా రకాలుగా ఆలోచించా. చివరికి సౌందర్య చికిత్సలకు ఉన్న డిమాండ్ గుర్తించి ఈ రంగంలో అడుగు పెట్టా. నైపుణ్యంకోసం కాస్మెటాలజీ, అరోమా, మసాజ్ థెరపీ కోర్సులు పూర్తిచేశా.

**ఎన్నో ఎదుర్కొన్నా...** మొదట నా బ్యూటీ క్లినిక్ కోసం నిపుణుల సాయంతో సహజ పద్ధతుల్లో సౌందర్య లేపనాలు తయారు చేయడం ప్రారంభించా. అప్పుడప్పుడే బ్రాండెడ్ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్న రోజులవి. ఆకులూ, పువ్వులూ, మూలికలతో చేసిన వీటిని ఎవరు వాడతారు. ఇదంతా వృథా అంటూ చాలామంది విమర్శించారు. మన ఏం ఆహారంగా తీసుకుంటామో అదే మన చర్మ సంరక్షణకూ ఉపయోగపడుతుందని నా నమ్మకం. అందుకే ఎవరి మాటల్నీ పట్టించుకోలేదు. రెండేళ్ల ప్రయోగాల అనంతరం.. 2009లో 'సాహా' పేరుతో వాటిని మార్కెట్ లోకి తెచ్చా. ఇప్పుడు బయట దొరికే సబ్బులన్నీ కొన్ని నిమిషాల్లోనే తయారవుతాయి. కానీ రసాయనాలు లేకుండా ఒక సబ్బు తయారీకి కనీసం 4-6 వారాలు పడుతుంది. బొప్పాయి, మామిడి వంటి వాటితో సబ్బు తయారు చేస్తుంటే వాటి గుజ్జుని మాత్రమే వాడి చేస్తాం. మేం అనుసరించే పద్ధతుల వల్ల ఓ సమయంలో వచ్చే ఆదాయం కంటే వాటిని తయారు చేయడానికి అయ్యే ఖర్చే ఎక్కువగా ఉండేది. దీంతో బంధువులూ, కుటుంబ సభ్యులూ అంత నాణ్యమైన వస్తువులు అందించి ఏం సంపాదిస్తున్నావు అనేవారు. అయినా, ఎప్పుడూ వెనకడుగు వేయాలను కోలేదు. సహజ ఉత్పత్తుల ప్రయోజనాలను గ్రామాలకు వెళ్లి వివరించేదాన్ని. అన్ని ప్రయత్నాలూ చేశాక. ఓసారి వాడిన వారు మళ్లీ మళ్లీ అడుగుతుంటే నాలో ఉత్సాహం పెరిగేది. క్రమేపీ మా ఉత్పత్తులకు ఆదరణ పెరిగింది. దీంతో బ్యూటీ క్లినిక్‌ల నిర్వహణ కష్టంగా మారడంతో 2008లో వాటిని మూసేసి పూర్తిగా సౌందర్య లేపనాల తయారీనే ఎంచుకున్నా. మేము చేసిన సబ్బులు, నూనెలు, షాంపూలు ఇతర వస్తువులను పెద్ద సంస్థలు కొన్ని వారి బ్రాండ్ పేరుతో అమ్ముతుంటాయి. యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా వంటి చోట్లకీ మా ఉత్పత్తులు వెళుతున్నాయి.

**గృహిణుల కు ఉపాధి...** సౌందర్య ఉత్పత్తుల తయారీకి అవసరమైన ఆకులూ, పువ్వులూ, పండ్లూ వంటి వాటిని ప్లాంట్ బ్యాంక్ పేరుతో గ్రామీణ మహిళల నుంచి సీజన్‌లవారీగా సేకరిస్తాం. వాటిని కొబ్బరినూనెలో ఉంచి తర్వాత వాడతాం. ప్రస్తుతం మా సంస్థలో 30 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం జూనియర్ ఛాంబర్స్ ఇంటర్నేషనల్ (జెసిఐ) వైజాగ్ యునికార్న్స్‌కి ప్రెసిడెంట్‌గా మహిళల వ్యాపారాభివృద్ధికి కృషి చేస్తున్నా. ❑

## చెలి చిట్కా

పసిపిల్లలు న్యాపీరాష్ తో బాధపడు తుంటే.. ఆ ప్రాంతంలో కొద్దిగా ఆలివ్‌నూనె రాస్తే క్రమంగా సమస్య తగ్గుతుంది.



# నిలదీయొద్దు.. నేర్పించండి !



చిన్నారుల్ని పెంచలేక అవస్థ పడుతున్నప్పుడల్లా.. పూర్వం డజనుమంది పిల్లల్ని కూడా ఎలా పెంచేవాళ్లో అని. ఆశ్చర్యపోతుంటాం కదూ! అప్పట్లో ఈ అంతర్జాల మాయాజాలం లేదు కాబట్టి అవలీలగా పెంచేశారు. కానీ, కాలం మారుతూనే ఉంటుందిగా. అందుకు తగ్గట్టే పిల్లలు ఎంత గడుసుతనాలు చూపినా తెలివిగా దారికి తెచ్చుకోవాలి. అందుకు నిపుణులు సూచిస్తున్న సలహాలు పాటించండి.


- పిల్లలకు ప్రపంచ పరిజ్ఞానం ఎక్కువైంది. దాంతో అమ్మా నాన్నలు చెప్పిందల్లా బుద్ధిగా వినడం కంటే మారాం చేయడాలూ, మొండికేయడాలూ ఎక్కువయ్యాయి. అలాంటప్పుడు వెంటనే కోపతాపాలు చూపించొద్దు. కొన్ని నిమిషాల పాటు మౌనంగా ఉండండి. శ్వాసను గమనించండి. కమ్ముకొచ్చిన ఆవేశం తగ్గి ప్రశాంతత వస్తుంది. అప్పుడు కంఠం హెచ్చించకుండా వీలైనంత సౌమ్యంగా మాట్లాడండి. కోప్పడుతున్నట్లో, నిలదీస్తున్నటో ్ల కాకుండా చేసిన తప్పు గ్రహించేలా చెప్పండి రాబోయే అనర్థాలను వివరించండి. 2. మీ స్వరం శాంతంగా ఉన్నప్పటికీ ఆలోచనలు స్థిరమని చిన్నారికి అర్థం కావాలి. మీరు చెప్పిన నియమాలేంటో, వాటిని అమలుపరచపోతే పరిణామాలు ఎలా ఉంటాయో స్పష్టంగా చెప్పండి. మరోసారి తప్పు జరిగితే ఉపేక్షించనని నెమ్మదిగానే అయినా గట్టిగానే చెప్పండి.
- చిన్నతనంలో చెప్పింది వినకపోతే పెద్దయ్యాక ఎన్ని అగచాట్లు ఉంటాయో ఉదాహరణలతో చెప్పండి. పిల్లలు వినయంగా ఉంటే ఎంత ముచ్చటేస్తుందో, ఎదురుచెబితే ఎంత అసహనం కలుగుతుందో కథల ద్వారా అర్థమయ్యేలా చెప్పండి. ఇలాంటి కథలూ, ఉదంతాలూ చక్కటి వ్యక్తిత్వానికి దారి చూపిస్తాయి.
- చిన్న మంచి పని చేసినా తప్పకుండా మెచ్చుకోండి. ప్రశంసలు ప్రోత్సాహాన్నిచ్చి మరిన్ని మంచి పనులకు కారణమవుతాయి. అలాగే ఏదైనా తప్పు చేస్తే ఇష్టమైంది ఇవ్వకుండా శిక్షించండి. ఇంకోసారి జాగ్రత్తగా ఉంటారు.
- పిల్లలు ఎంత కోపం తెప్పించినా తల్లీ తండ్రీ ఒకేసారి దుండించొద్దు. ఒకరు కోపడినప్పుడు ఆ ఆవేశం నిజమేనని సమర్థిస్తూనే ఇంకోసారి చేయొద్దంటూ రెండోవారు ఊరడించాలి. అప్పుడు చిన్నారికి తన తప్పు తెలిసొస్తుంది. ఒంటరి తనపు దుఃఖమూ ఆవరించదు. ❑

# చిట్టి చేతులకే.. ఈ నెయిల్ పాలిష్ !



బుజ్జాయి గోళ్లు అందంగా కనిపించడానికి ఓ అమ్మ చక్కటి రంగుతో నెయిల్ పాలిష్ వేసేస్తుంది. పెద్దవాళ్లను చూసి 'నాకూ గోళ్లకు రంగు కావాలి' అంటూ మారాం చేసేస్తుంది. ఓ పాప. అందం కోసం అద్దుకునే గోళ్ల రంగులు.. రసాయనాలు లేకుండా సహజ సిద్ధమైన రంగులూ, నూనెలూ వాడి తయారు చేసిన పిల్లల గోళ్ల రంగులూ చాలా రకాలే అందుబాటులో ఉన్నాయి. వీటిల్లోనే కొన్నైతే నాన్ టిక్సిక్ నెయిల్ పాలిష్' పేరుతో పీల్ అప్ చేసేవీ ఉన్నాయి. అన్ని రంగుల్లో ఉండే ఈ నెయిల్ కలర్లను పిల్లల చేతిగోళ్లకు సులువుగా పెట్టొచ్చు. వద్దనుకున్నప్పుడు పొట్టు తీసినట్టుగా తీసి పారేయొచ్చు. ❑

# బియ్యంపిండి, పచ్చి బఠాణీ రోటీ



రోజూ రుచిగా తినాలి కానీ.. అద్దం నిండి పోతోంది. ఏం చేయాలి? మితిమీరిన బరువు వద్దు. వ్యాయామం మరీ ఎక్కువ చేయలేం. మరేం చేయాలి? బరువు తగ్గాలంటే.. ఏం తినాలో చాలా మంది చెప్తారు.

**కావలసినవి :** బియ్యంపిండి-కప్పు, పచ్చి బఠాణీ-కప్పు, ఉల్లిపాయ-1 , కొత్తిమీర తరుగు-3 టీ స్పూన్‌లు పచ్చిమిర్చి-3, జీలకర్ర-టీ స్పూన్, కరివేఆకు- 2 రెమ్మలు, ఉప్పు- తగినంత, నూనె-టీస్పూన్

**తయారీ :** బఠాణీలను కడిగి ఉడికించి, నీటిని మరో పాత్రలోకి వంపి పక్కన ఉంచాలి. బఠాణీలను మిక్సీలో కచ్చాపచ్చాగా గ్రైండ్ చేయాలి. అందులో ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర, కరివేపాకు, బియ్యపిండి, జీలకర్ర, మిర్చి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి. మిశ్రమం మరీ గట్టిగా అనిపిస్తే బఠాణీలు ఉడికించిన నీటిని తగినంత తీసుకుంటూ గారెల పిండిలా కలపాలి. అరిటాకు లేదా పాలిథిన్ పేపర్‌కు నూనె రాసి పై మిశ్రమాన్ని పెద్ద ఉల్లిపాయంత తీసుకుని సమంగా అరిశెలాగవత్తాలి. మధ్యలో ఐదారు చోట్ల చిల్లు పెట్టాలి. పెనం మీద కొద్దిగా నూనె వేసి ఈ రోటీని పేపర్ మీద నుంచి జాగ్రత్తగా పెనం మీద జార్చాలి. మీడియం మంట మీద రెండు వైపులా కాల్చాలి. ❑

# సింగారంగా సిగ





**జుట్టు లేకపోయినా కొప్పేయాలనుకున్న అమ్మాయిలు ఇదివరకు సవరాలు వాడేవారు. ఆ తర్వాత క్షణాల్లో కొప్పును తెప్పించే హెయిర్ ఎక్స్‌టెన్షన్ క్లిప్పులు పెట్టి, బంగారు బిళ్లలతో సింగారించుకున్నారు.. ఇక ఇప్పుడేమో ఆ అలంకరణలేవీ అవసరం లేకుండానే చక్కగా ముస్తాబు చేసిన రెడీమేడ్ కొప్పులే దొరుకుఉన్నాయి ?**



ఒకప్పుడు జుట్టు అందమంతా కొప్పుతోనే ముడిపడి ఉండేది. కానీ ఫ్యాషన్ రంగంలో వచ్చిన మార్పులతో సరికొత్త హెయిర్‌స్టైల్స్ పుట్టుకొచ్చాయి. కామానే తప్ప పుల్‌స్టాపులుండని ఫ్యాషన్ ప్రపంచంలో ఎప్పటికప్పుడు కొత్తదనం వస్తుంటుంది కదా. అందుకే పాత వాటికి కొత్త పూతలు అద్దుతుంటారు. అందులో భాగంగానే కొప్పు సింగారం మళ్లీ ఈ తరాన్నీ పలకరించేసింది. చీరకట్టుకు ఏ జుట్టు స్టైల్ అయినా నప్పుతుందో లేదో తెలియదు కానీ సిగ మాత్రం కచ్చితంగా అదరిపోతుంది. చూసినవాళ్లంతా 'కొప్పు చూడు కొప్పందం చూడు' అంటూ పొగిడేయాల్సిందే. అందుకే ఇప్పటి అమ్మాయిలకు తగ్గట్టు పోనీటెయిల్ ఉన్నా కొప్పు పెట్టుకునేలా రెడీమేడ్ ముడులొచ్చాయి. ఇప్పుడు వాటిల్లోనే అలంకరించినవీ దొరుకుతున్నాయి. పొడవైన కురుల్ని మూడుసార్లు అలా తిప్పి ఇలా ముడివేసుకుంటే సరిపోదు. ఆ కొప్పు కుదురుగా రావాలంటే దానికి ఎంతో ఓర్పూ, నేర్పూ కావాల్సిందే అంతేనా.. దాని అలంకరానికి ఎంతో సమయమూ అవసరమే మరి. అదంతా కాసేపు పక్కనపెట్టేయండి ఏది ఏమైనా సరే. పెళ్లికో, పేరంటానికో ప్రత్యేక ఆకర్షణగా నిలవాలంటే చక్కని చీరకట్టి, హుందాతనాన్ని వెంటతెచ్చుకునే కొప్పు వేసుకోవడమంటేనే మాకిష్టం అనే అమ్మాయిలూ లేకపోలేదు. అలాంటి వారికోసమే వాళ్ల ఆనందాన్ని తీరుస్తూ, ఆ పనినీ క్షణాల్లో చేసిపెట్టడానికి ఇదివరకు కొప్పుల క్లిప్పులు వస్తే.. ఇప్పుడేమో స్టోన్ వర్క్, ఆర్టిషియల్ ఫ్లవర్ డెకరేషన్, యాక్సెసరీస్‌తో రెడీమేడ్ బన్స్ వచ్చాయి. ఎలాస్టిక్ బ్యాండ్‌లా సాగే ఈ కొప్పును మన ముడిపైన తగిలించుకుంటే చాలు. రకరకాల ముత్యాలూ, మెరిసే రాళ్లూ, రంగుల పూలూ, చిన్న చిన్న క్లిప్పులతో తయారుచేసిన ఆ కొప్పులు-సిగకి ప్రత్యేక సింగారం అవసరమే లేకుండా చేస్తున్నాయి. ❑



# చికిత్స, చట్టాన్ని నమ్ముకోండి !


## వ్యధ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** పేదరికం వల్ల వ్యసనపరుడైన వ్యక్తిని పెళ్లి చేసుకోవలసి వచ్చింది. మార్చుకోవచ్చన్న నమ్మకం నీరుకారింది. సర్దుకుని సంసారం చేసి ఇద్దరు పిల్లలకు తల్లినయ్యాను. భార్యా పిల్లలకంటే ఆయనకు వ్యసనాలు, తిరుగుళ్లు ముఖ్యమయ్యాయి. బ్రతిమాలినా, బెదిరించినా ఆయనలో మార్పురాలేదు. పైగా మరింత దిగజారి పోయారు. చేసేది చిన్న ఉద్యోగం అయినా 20 లక్షలు అప్పులు చేశారు. మూడు రూపాయల నుంచి పదిరూపాయల వరకు వడ్డీ చెల్లిస్తున్నారు. ఒక అప్పుకు వడ్డీ చెల్లించలేక మరొక అప్పు చేస్తూ, అప్పుల ఊబిలో కూరుకుని పోయారు. అప్పుల వారికి భయపడి సెల్‌ఫోన్ ఆపేసి, ఇంటికి రాకుండా బయట తిరుగుతున్నారు. అప్పుల వారు నాపైన, మా అత్తమామలపైన ఒత్తిడి తెస్తున్నారు. మా మామగారు కష్టపడి సంపాదించి కట్టుకున్న ఇల్లు అమ్మేసి బాకీలు తీర్చమంటున్నారు. మా ఆయన కూడ మా మామపై ఒత్తిడి తెచ్చి ఇంటిని అమ్మేసి తన వాటా సొమ్ముతో అప్పులు తీర్చమంటున్నారు. అయితే మా మామ, మరిది ఉన్న ఇల్లు అమ్మి, అప్పులు తీర్చివీధిన పడవలసిన పనిలేదని అంటున్నారు. ఇల్లు అమ్మి అప్పులు తీర్చకపోతే తాను ఆత్మహత్య చేసుకుంటానని మావారు బెదిరిస్తున్నారు. ప్రస్తుతం ఇంటి అద్దె చెల్లించలేక ఇల్లు ఖాళీ చేసి మా అత్తమామలతో కలిసి ఉంటున్నాము. ఉన్న ఇల్లు అమ్మి అప్పులు చెల్లిస్తే నిలువ నీడకూడ ఉండదని మా మామ అంటున్నారు. ఇల్లు అమ్మితే 70 లక్షల వరకు వస్తుంది. మాకు మూడవవంతు ఇచ్చి నా అప్పులకు సరిపోతుంది. మళ్లీ ఆయనలో మార్పు రాకపోతే మాకు బ్రతుకు భారమవుతుందని మా మామ అంటున్నారు. ఆయన ఒక ప్రైవేటు షాపులో పనిచేస్తూ కష్టపడి పైకి వచ్చారు. మావారు ఇంటర్ వరకు చదివి ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. ఆయనకు ఇప్పుడు 15 వేలు జీతం వస్తోంది. ఆయన తీరు బాగలేనందున రెండు సార్లు ఉద్యోగం నుంచి తొలగించారు. నేను వెళ్లి ప్రాధేయ పడితే దయతలసి తిరిగి కొనసాగించారు. నేను పదవతరగతి వరకు చదువుకున్నాను. ఏదైనా ప్రైవేటు సంస్థలో పని చేస్తే నెలకు పదివేలైనా వస్తుంది అయితే నేను ఉద్యోగం చేయడం ఆయనకు ఇష్టం లేదు. మా ఆయన గంజాయి, మందుకు బానిసయ్యారు. అలాగే క్లబ్బులకు కూడ వెలుతుంటారు. ఆడవాళ్ల పిచ్చి కూడ ఉంది. ఈ నేపథ్యంలో ఆయనలో మార్పు తీసుకరావడం ఎలాగో అర్థం కాలేదు. మాకు తెలిసిన ఒక లాయరును అడిగితే అప్పులు కట్టేస్థితిలో లేనందున కోర్టులో ఇన్‌సాల్వెంట్ పిటిషన్ (ఐపి) వేయమని సలహాఇచ్చారు. మా మామ కట్టుకున్న ఇల్లు ఆయన స్వార్జితం అయినందున మాకు అందులో హక్కు లేదని చెప్పారు. కోర్టులో ఐపి పెట్టి అప్పులు ఎగ్గొట్టడం ధర్మం కాదని నా భావన. మా నాన్నను అడుగుదామంటే వారి పరిస్థితి బాగలేదు. అవమానాలు భరించడంకంటే ఆత్మహత్య చేసుకుందామనిపిస్తోంది. అయితే ఇద్దరు పిల్లలు దిక్కులేని వారవుతారన్న బాధ చావకుండా ఆపుతోంది. బ్రతికి ఉంటే నాలుగిళ్లలో పనిచేసి పిల్లలను చూసుకోవచ్చని అనిపిస్తోంది. అయితే మానసిక సంఘర్షణవల్ల నిద్ర పట్టడం లేదు. నాలో నేను ఏడుస్తుంటాను. ఒక్కోపూట అన్నంకూడ మానేస్తున్నాను. నా వయస్సు 30 ఏళ్లు మావారికి 36 సంవత్సరాలు. ఈ సమస్యలనుంచి బయటపడే మార్గం చెప్పండి.


**- ఒక సోదరి,నెల్లూరు.**




**జవాబు:** అమ్మా మీ సమస్య అర్థమయ్యింది. మీరు అన్ని సమస్యలను గజిబిజిగా ఆలోచించడం వల్ల చిక్కు ముడిలా తయారయ్యింది. సమస్యను క్రమ పద్ధతిలో శాస్త్రీయంగా ఆలోచించి పరిష్కారమార్గాలు అన్వేషించండి. మొదట మీ సమస్యకు కారణమైన వ్యసానాల నుంచి మీ వారిని బయటకు తీసుకునిరండి. తీవ్రమైన వ్యసనాలకు బానిసలు అయిన వారికి బుద్ధి మాటలు రుచించవు. తల్లి, తండ్రి భార్య, పిల్లలులాంటి సెంటిమెంట్లు పని చేయవు. సైకాలజిస్టుల కౌన్సెలింగ్ వల్ల పూర్తిగా మార్పు వస్తుందన్న నమ్మకం లేదు. బెదిరింపులు పనిచేయవు. కాబట్టి వెంటనే ఆయనను బలవంతంగా అయినా సరే వ్యసనవిముక్తి (డి-అడిక్షన్) కేంద్రంలో చేర్పించండి. అక్కడ డాక్టరు పర్యవేక్షణలో మందులు ఇస్తూ కౌన్సెలింగ్ కూడ చేస్తారు. పదిహేను రోజుల నుంచి నెలలోపల ఆయనలో మార్పు వస్తుంది. ఒక వేళ ఇంకా ఆలస్యం అయినా విసుగు ప్రదర్శించకుండా చికిత్స చేయించండి. ఇక అప్పుల విషయానికి వస్తే మీ వారి జీతం సంపాదనతో ఎప్పటికీ తీర్చలేరు. మీ మామ ఇల్లు అమ్మి అప్పులు తీర్చి రోడ్డునపడటానికి ఇష్టపడుతారని అనుకోలేము. వృద్ధాప్యంలో ఉన్న నీడ పోగొట్టుకోవడానికి ఎవరూ ఇష్టపడరు. చట్టం ప్రకారం స్వాజీతం అయిన తండ్రి ఆస్తిలో పిల్లలకు హక్కు ఉండదు. ఆయన ఇష్ట పూర్వకంగా రాసివ్వాలి, లేదా ఆయన చనిపోయిన తరువాత హక్కు వస్తుంది. అయితే ఆయన బ్రతికి ఉండగా ఎవరికైన రాసిచ్చినా, వీలు నామా రాసిచ్చినా దాని ప్రకారం చేయవలసి ఉంటుంది. కాబట్టి లాయర్ చెప్పినట్టు కోర్టులో ఐపి పెట్టడం ఒకటే మార్గం. ఇది అధర్మం అయినా చట్టబద్ధం. నెలకు 15వేల జీతం వచ్చే వ్యక్తికి అధిక వడ్డీలకు ఆశపడి లక్షల్లో అప్పులు ఇచ్చిన వారిది కూడ తప్పేనని నా భావన. స్వధర్మం అన్ని ధర్మాలకంటే గొప్పదని పెద్దలు చెపుతారు. కాబట్టి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి చట్టాన్ని ఉపయోగించుకోవడం తప్పు కాదని గుర్తించండి. ❑

## ఆధ్యాత్మికం

# ఏకత్వం





**సాయిబాబా** ఫిబ్రవరి **27**, 1912న ఒక గాథను చెప్పారు. 'సాయి బాబా తామొక పొలంలోకి వెళ్లామని, అక్కడ పెద్ద చిలకలు ఉన్నాయని చెప్పారు. వారు అక్కడ ఉండటంతో అవి చెదరిపోయాయట' అని. చిలకలు ఎందుకు ఎగిరిపోయాయి? సరిగ్గా ఇటువంటి గాథే తుకారాం జీవిత చరిత్రలో చూడవచ్చు. ఒకసారి తుకారాం ఆళంది వెళ్లాడు. జ్ఞానేశ్వరుడు సమాధి చెందిన పుణ్య ప్రదేశం అది. ఆళంది వెళ్లగానే ఈ సృష్టికర్త అయిన భగవానునికి వందనం చేశాడు. అక్కడ అప్పుడు అజాన్ వృక్షంపై ఉన్న పక్షులు తమ ముక్కలతో పండ్లను తింటున్నాయి. తుకారాంను చూడగానే అవి ఎగిరి పోయాయి. తుకారం విషణ్ణుడయ్యాడు 'ఏమిటి నేను ఎన్నో జయించాను. ఇదంతా వృథాయేనా? బ్రహ్మాజ్ఞానంతో ఈ శరీరాన్ని దగ్ధం చేసుకున్నాను. ఈ శరీరం ఎవరిదో వారికి అప్పగించాను. నాలో పాండురంగని కృపచే దివ్యజ్యోతి వెలిగింది. అయినా పక్షులు చూచి వెళ్లిపోయాయి. నేను సాధించినది నిరర్థకమైనా?' అని ఎంతో వ్యాకులపడ్డాడు. 'ఓ! పాండురంగా! నీవే నన్ను కాపాడాలి' అని ధ్యానం చేశాడు. 'పక్షులు మరల భయంపోయి తిరిగి వచ్చినప్పుడే నాకు నిష్కృతి' అని తలచి చేనులోని దిష్టి బొమ్మలా చేష్టలుడిగి నిలబడి పోయాడు. నిమిషము, రెండు నిమిషాలు కాదు-గాలిని కూడా మరచాడు. ఆ స్థితిలో దాదాపు గంటన్నర ఉండిపోయాడు. శ్యామసుందరునకు ఈ విషయం తెలియదా? ఇక పక్షులు బిల బిల లాడుతూ తుకారామునిపై నిలచాయి నిర్భయంగా, తుకారామునకు సంతోషం కలిగింది. తన శరీరాన్ని అటు ఇటు త్రిప్పాడు. పక్షులు చెదరలేదు, కదల లేదు. ఎందుకంటే పక్షులు గాలివాన వచ్చినా ఆశ్రయ మిచ్చిన చెట్టు నుండి కదలవు గదా! అదే విధంగా అవి తుకారాముని అంటిపెట్టుకున్నాయి. చరాచరజగత్తు అంతా తానే అని భావించే వానికి దేనిని గూర్చి భయం ఉంటుంది? ఏవి భయపడతాయి! ఇక్కడ తెలే ్వది ఒకటే। మన మనస్సును కల్మష రహితం చేసుకుందాం. అది చాలు, సాయి మనసు వలె, తుకారాం మనసువలె మన మనసులను మార్చుకుందాం. ఏకత్వం అర్థం కాని పక్షులు పారిపోవచ్చు. ఏకాత్మ భావంతో నిండిపోయిన వారికి సర్వము ఒకటే!

**- యం.పి.సాయినాథ్**

# రాజస్థాన్‌లో వెకేషన్ టూర్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ఏమాత్రం తీరిక సమయం దొరికినా వెంటనే ఫ్యామిలీతో కలిసి విదేశాల్లో వెకేషన్లు ప్లాన్ చేస్తుంటారనే సంగతి తెలిసిందే.. ఇటీవలే ఆయన పుష్ప2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. హైదరాబాద్ షెడ్యూల్ ముగించి వెంటనే ఫ్యామిలీతో చిన్నపాటి వెకేషన్ ప్లాన్‌చేశారు.. వేసవి కాలం పెరగటానికి ముందుగానే ఆయన రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లారని తెలిసింది.. బన్నీ తన సతీమణి స్నేహారెడ్డి పిల్లలు ఆయాన్, అర్హలతో కలిసి చిన్నపాటి ట్రిప్‌కు వెళ్లారు. ప్రస్తుతం రాజస్థాన్-బర్వారాలో వెకేషన్‌ని ఆస్వాదిస్తున్నారు. బర్వారాలోని సిక్స్ సెన్సేస్‌ఫోర్ట్ ముందు ఫ్యామిలీతో దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా అది వైరల్‌ఆ అయ్యింది.. ఈ ఫొటోతో ఒక క్యాప్షన్ ను పెట్టారు. ఇక్కడ చాలా అందమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆస్వాదించేందుకు కావాల్సిన సమయంఉంది. కుటుంబంతో ఒక చిన్న స్వీట్ బ్రేకన..'అని క్యాప్షన్ పెట్టారు. కాగా బన్నీ ఈనెలాఖులో పుష్ప2 చిత్రీకరణను పున:ప్రారంభించనున్నారు. ఈచిత్రాన్ని సుకుమార్ తెరకెక్కిస్తున్నారు.

## 'ఫలానా అబ్బాయి ..ఫలానా అమ్మాయి' నుంచి మరో సాంగ్

యువ హీరో నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి...పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. టీజీ విశ్వప్రసాద్, దాసరి పద్మజ నిర్మాతలు. ఈనెల 17న విడుదల



కానుంది.. ఈచిత్రంనుంచి వివేక్ సాగర్ సంగీతం అందించిన 'కఫీఫీ' పాటను విడుదల చేశ్వారు. ఈ లిరికల్ వీడియోను బుధవారం విడుదల చేశారు. ఈ పాట అందరినీ ఉత్సాహంలో నింపేసింది.. ఇందులో హీరోహీరోయిన్ల డ్యాన్స్ ఆకట్టుకుంది..

## కామెడీ డ్రామాగా 'భువన విజయమ్'

సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిశోర్, ధనరాజ్, యలమంద చరణ్ హిమాలయా స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా కామెడీ డ్రామా భువన విజయమ్.. టీజర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి విడుదల చేశ్వారు.. టీజర్ ఒక ఆసక్తికరమైన వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమైంది.. ఒక హీరో,, అతని కథేంటో అతనికే తెలియదు.. ఒక ప్రొడ్యూసర్.. తనకి జాతకాల పిచ్చి.. ఒకరంటే ఒకరికి పడదు.. ఎనిమిది మంచి రచయితలు, చనిపోయినా కూడ ఇంకా మనసుల మధ్య



తిరుగుతున్న ఓ ఆత్మ. చావు బతుకుల మధ్య ఉన్న కూతురిని బతికించుకోవటానికి ఓ తండ్రి పడే వేదన.. పది లక్షలు.. ఎనిమిది మంది. ఏడు కథలు. నాలుగు గోడలమధ్య మూడు గంటల కాలంలో ఇద్దరు చావాలి... ఈ కథ తేలాలి.. అంటూ సాగిన వాయిస్ ఓవర్.. ఒక్కొక్కపాత్రను పరిచయం తీరు ఆకట్టుకుంది.. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.. శ్రీమతి లక్ష్మి సమర్పిస్తున్న ఈచిత్రంలోగోపరాజు రమణ, రాజన తిరందాసు, రాఘవ, ఆనంద్ తదితరులు నటిస్తున్నారు.. వేసవిలో ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

## చెంగారెడ్డి క్యారెక్టర్‌లో జోజు జార్జ్



పంజా వైష్ణవ్‌తేజ్ హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంయు క్తంగా నిర్మిస్తున్న చిత్రం నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశకు చేరుకున్నాయి.. వైష్ణవ్‌తేజ్ కెరీర్‌లో నాలుగో సినిమాగా రూపొందుతోంది..ఈచిత్రం ద్వారా శ్రీకాంత్ ఎన్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని నిర్మాతలు ఎస్.నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర సమర్పకులుగా వ్యవహరిస్తోంది.. వైష్ణవ్ ఈచిత్రంలో మాస్ అవతార్‌లో కన్పించనున్నారు. ఈచిత్రం నుంచి విలన్‌పాత్రధారి పాత్రను పరిచయం చేశారు.. తాజాగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశ్వారు. ప్రముఖ మలయాళ నటుడు జోజు జార్జ్ ఈచిత్రంలో చెంగారెడ్డి అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు.. పూర్తిస్థాయి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. త్వరలో చిత్రం టైటిల్, మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.

## 'విల్లా 369' ఫస్ట్‌లుక్ విడుదల




విగన్ క్రియేషన్స్ సమర్పణలో విజయ్, శీతల్‌బట్ హీరో, హీరోయిన్లుగా సురేష్ ప్రభు దర్శకత్వంలో విద్య గణేష్ నిర్మాతగా, డాక్టర్ రాకేష్ సహనిర్మాతగా కలిసి చేస్తున్న చిత్రం విల్లా 369.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు తేజ విడుదల చేశారు.. దర్శకుడు మంచి కథను ఎంచుకున్నారని ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. నిర్మాత మాట్లాడుతూ,మంచి టీంను ఎంపిక చేసుకోవటం జరిగిందన్నారు. అందరూ చక్కటి అవుట్‌పుట్ ఇచ్చారన్నారు.. మహావీర్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు.. త్వరలోఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు సురేష్ ప్రభు తదితరులు మాట్లాడారు.



## అందాల భామ బిజీబిజీ

కృతిశెట్టి.. తెలుగులో ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది కన్నడ భామ.. తొలి సినిమాతోనే హిట్ అందుకుంది.. అంతేకాదు ఏకంగా 100 కోట్ల క్లబ్‌లో ఆచిత్రం జాయిన్ అయ్యింది.. తర్వాత ఆమె చేసిన రెండు సినిమాలు హిట్‌లుగా నిలిచాయి.. ప్రస్తుతం ఈభామ నాగచైతన్య హీరోగా చేస్తున్న 'కస్టడీ'లో నటిస్తోంది.. ఈ మూవీ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఆపై శర్వానంద్-శ్రీరామ్ ఆదిత్య కాంబినేషన్‌లో సినిమాను స్టార్ చేయనుంది.. ఇందులో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇదిలా ఉంటే తమిళంలో సూర్య హీరోగా తెరకెక్కనున్న పాన్‌ఇండియా మూవీలో కృతి ఇప్పటికే హీరోయిన్‌గా ఫిక్స్ అయ్యింది. అంతేకాకుండా శివ దర్శకత్వంలో చేస్తున్న సినిమా కూడ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మలయాళంలో ట్వినో థామస్ హీరోగా తెరకెక్కనున్న పాన్‌ఇండియా మూవీలో కృతిశెట్టి హీరోయిన్‌గా కన్ఫర్మ్ అయ్యింది. ఈ మూవీతోనే మైత్రీ మూవీ మేకర్స్ మలయాళంలోకి ఎంట్రీ ఇస్తోంది..మొత్తంగా చూస్తే కృతిశెట్టి రెండు పాన్‌ఇండియా సినిమాలు, మూడు సౌత్ ద్విభాషా చిత్రాల్లో నటించనుండటం విశేషమే.

## వెయ్యినొక్క జిల్లాల వరకు..



రవితేజ తాజా మూవీ 'రావణాసుర'.. తాజాగా టీజర్ ఈచిత్రంపై క్యూరియాసిటీని పెంచేసింది.. ఇందులో రవితేజ డిఫరెంట్ లుక్స్‌లో కన్పిస్తున్నారు. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. హర్షవర్ధన్ రామేశ్వర్, బీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. మూడవ సింగిల్ వేయినొక్క జిల్లాల వరకు.. ప్రోమోతో ఆసక్తిని పెంచిన మేకర్స్ తాజాగా లిరికల్ వీడియోతో ముందుకు వచ్చారు. రెట్రో స్టయిల్‌లో ఈ పాట సాగింది.. రవితేజ క్రేజీ డాన్సులు ఆకట్టుకున్నాయి.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు.. ఏప్రిల్ 7న వేసవి స్పెషల్‌గా ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

## దిల్‌రాజుసార్ సపోర్ట్ మర్చిపోలేను: వేణు



దిల్‌రాజు సారథ్యంలో శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత నిర్మించిన చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్ జంటగా నటించారు.. ఈ చిత్రాన్ని వేణు ఎల్దండి తెరకెక్కించారు. ఇటీవల విడుదలైన ఈచిత్రం మంచి హిట్‌ను అందుకుంది. ఈసందర్భంగా దర్శకుడు వేణు మీడియాతో మాట్లాడారు ఆయన మాటల్లోనే.. 20ఏళ్లుగా నటిస్తు న్నాను. రెండు వందల సినిమాలు చేశాను.. మంచి కమర్షియల్ సక్సెస్ రాలేదు.. ఎపుడొస్తుందో తెలియదు. అప్పటి వరకు ఖాళీగా ఉండటం ఎందుకని రాయటం మొదలుపెట్టాను.. కొన్ని సినిమాలకు రాశాను.. నేను రాసిన డైలాగులు, సీన్స్ అన్ని స్క్రీన్‌పై వర్కవుట్ అవుతున్నాయి.. నన్నునేను ప్రమోట్ చేసుకుందామని, రెండు, మూడు కథలను తయారుచేసుకున్నాను.. తర్వాత రెగ్యులర్‌గా అన్పించాయి.. రొటీన్‌కు భిన్నంగా వెళ్లాలనిపించింది. మరాఠీ, మలయాళ సినిమాలు, తమిళ రా మూవీసన నాపై ఎక్కువ ప్రభావం చూపాయి.. అలా మనం ఎందుకు చేయకూడదనే ప్రాసెస్‌లోనే బలగం కథను తయారు చేసుకున్నాను.తెలంగాణ కల్చర్‌లో చేదు నోరు అనేది ఉంది. బలగం సినిమాలో చూపించిన కొమరయ్య క్యారెక్టర్ మా పెద్దనాన్న.. నేను యాక్టర్‌ను కాబట్టి నాకోసం రాసుకున్న కథ..అయితే నాపై నాలుగు కోట్ల బడ్జెట్ ఎవరుపెడ్తారు కాబట్టి నా కంటెంట్‌గా 50-60 లక్షల్లో సినిమా తీసేద్దామనుకున్నా.. ఆ సమయంలో నా స్నేహితుడు నిర్మాత ప్రదీప్ చిలుకూరి కలిసినపుడు కథ చెప్పాను.. సరదాగా చెప్పాను.. ఆ తర్వాత దీని వాల్యూ ఏంటో నీకు తెలుసా? అని అన్నాడు..కథ మామూలు యవ్వారంగా లేదు..వేరే రేంజ్‌లో ఉందన్నాడు.. అపుడు శివరాంగారు కథ గురించి మాట్లాడుతూ, ఈ కథ పెద్దవ్యక్తి చేతుల్లోఉంటే మరో స్థాయిలో ఉంటుందని దిల్‌రాజు గారి దగ్గరకు తీసుకొచ్చారు. ఆయనకు కూడ కథ నచ్చటంతో ఈసినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఇకపై నేను చేయబోయే సినిమాల్లో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. అయితే ఏ ఏమోషన్స్ ఉంటాయని ఇపుడే చెప్పలేం..యూనివర్సల్‌గా కథను చెప్పాల్సి ఉంది.. దిల్‌రాజుగారికి ఆల్‌రెడీ ఓ లైన్ చెప్పాను. ఇది కాస్త పెద్దస్పాన్‌లోనే ఉండొచ్చు..

## మోస్ట్ వాచ్డ్10వ నాన్‌ఇంగ్లీష్ సిరీస్‌గా రానా నాయుడు రికార్డు

రానా నాయుడు నెట్‌ఫ్లిక్స్‌లో అనూహ్య స్పందన రాబట్టుకుంటోంది.. అంతేకాదు ఓ అరుదైన ఘనతను సాధించింది.. గ్లోబల్ టాప్ 10 సిరీస్ జాబితాలో స్థానం దక్కించుకుంది. ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసుకుంది.. ఈసిరీస్ గణనీయ సంఖ్యలో వాచ్ అవర్స్ పొందింది.. తప్పకుండా చూడాల్సిన సిరీస్‌గా నిలిచింది.. ముఖ్యంగా రానా నాయుడు తెలుగు మార్కెట్ నుంచి ఇద్దరు ప్రముఖ స్టార్స్ కలిగిన ఉన్న మొదటి నెట్‌ఫ్లిక్స్ సిరీస్.. వీరిస్టార్ పవర్ ప్రేక్షకులను అమితంగా ఆకర్షించింది.. మొదటివారంలో రానానాయుడు 8,070, 000 వాచ్ అవర్స్ పొంది అత్యధికంగా వీక్షించిన నాన్ ఇంగ్లీష్ సిరీస్‌ల్లో 10వ స్థానంలో నిలిచింది.

## ఆస్కార్ పార్టీ ఇచ్చిన రాజమౌళి..

ఆస్కార్ వేడుక ముగిశాక దర్శకధీరుడు రాజమౌళి లాస్‌ఏంజిల్స్‌తో ఆయన అద్దెకు తీసుకున్న నివాసంలో సక్సెస్‌పార్టీ ఇచ్చారు.. ఈ పార్టీలో ఎంఎం కీరవాణి పియానో వాయిస్తూ ఆహ్లాదం నింపారు.. ఇక ఈ సెలబ్రేషన్స్‌లో ఆర్‌ఆర్‌ఆర్‌కు వచ్చిన అవార్డులు అన్నింటినీ కూడ ఒకే చోట పెట్టారు. వాటి మధ్యలో ఆస్కార్ అవార్డులను ఉంచారు.. ఇక నాటు నాటు.. సాంగ్ బెలూన్స్





ఆర్‌ఆర్‌ఆర్ బెలూన్స్‌తో ఇల్లు మొత్తం డెకరేట్ చేశారు. దీంతో ఈ ఆస్కార్ సెలబ్రేషన్స్‌ను యూనిట్ చాలా గ్రాండ్‌గా చేసుకుందని తెలిసింది.. ఇక ఇండియాకు వచ్చాక కూడ వారికి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పటాఇనకి ఆయా స్టార్లు, అభిమానులు సిద్ధం అవుతున్నారు.. అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం కూడ ఆర్‌ఆర్‌ఆర్ టీంకు ప్రత్యేకంగా అభినందించి సత్కరించాలని అందుకు సిద్ధమైందని తెలిసింది.

## నా కల నిజమైంది: సమంత

సౌత్‌స్టార్ భామ సమంత రూత్‌ప్రభు ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'శాకుంతలం'. గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ చిత్రంలో సమంత టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.. ఈచిత్రాన్ని ఏప్రిల్ 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. గుణ టీమ్ వర్క్స్ పతాకంపై నీలిమ గుణ నిర్మించారు. ఈచిత్రంలోదేవ్ మోహన్, మోహన్‌బాబు,



అనన్య నాగళ్ల తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం రిలీజన డేట్ దగ్గర పడటంతో యూనిట్ ప్రమోషన్స్‌ను వేగవంతం చేసింది.. కాగా ఈచిత్రం విజయం కోరుకుంటూ బుధవారం పెద్దమ్మతల్లి ఆశీస్సులు తీసుకున్నారు. సినిమాపై ఎంతో ఎగ్జయిటింగ్‌గా ఉన్న సమంత మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశ్వారు. ఏప్రిల్ 14న శాకుంతలం రిలీజ్ అవుతుందని, నాలో ఉన్న చిన్న పిల్ల సంతోషంతో కేకలు వేస్తోందని, నా జీవితాంతం డిస్నీ సినిమాలను ఇష్టపడతానని, అలా చివరకు అలాంటి దానిలో భాగం అయ్యానని పేర్కొన్నారు. కల నిజమైంది అంటూ పేర్కొన్నారు. సమంత చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.. ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

## 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'



బిగ్ బెన్ సినిమాస్ బ్యానర్‌లో వస్తున్న 6వ చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో.. చైతన్య రావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రం నుంచి ఫస్ట్‌లుక్‌ను సీనియర్ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలనికోరు కుంటున్నానని అన్నారు. దర్శకుడు చెంచు ముద్దు మాట్లాడుతూ, యష్ గంగినేనిగారు నా కథ నచ్చి ఈ అవకాశం కల్పించారన్నారు. యంగ్ టీంతో పనిచేయటం జరిగిందన్నారు. 1980 బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందన్నారు. స్వచ్ఛమైన ప్రేమకథగా ఉంటుందన్నారు. కొన్ని ట్విస్టులు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడ ఉంటాయన్నారు. సహజమైన నేటివిటీతో ఉండటం వల్ల చాలా మందికి వారి పాతజ్ఞాప కాలు గుర్తుకొస్తాయన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ లావణ్య, హీరో చైతన్యరావు, నిర్మాత యష్ రంగినేని తదితరులు మాట్లాడారు. షూటింగ్ పూర్తిచేసుకుని విడుదలకు ఈచిత్రం రెడీ అవుతోంది.



## ఆడియెన్స్‌కు కొత్తఅనుభూతి: అవినాష్ కొల్లా



నాని తాజాపాన్‌ఇండియా మూవీ దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదొకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ఆర్ట్‌డైరెక్టర్ అవినాష్ కొల్లా మాట్లాడారు. ఆయన మాటల్లోనే..దసరా కథా నేపథ్యం పూర్తిగా భిన్నమైంది.. తెలంగాణలోకి ఒక ఊరికి సంబందించిన కల్చర్ , అలవాట్లు, కట్టుబాట్లు ఉంటాయి.. ఆ ఊరికి కోల్‌మైన్ దగ్గరగా ఉంటుంది.. దీంతో పెద్దపెద్ద వాహనాలు ఊరి నుంచే వెళ్తాయి.. దానికారణంగా సహజంగానే రస్టిక్ టోన్ వచ్చింది. నానిగారితో జర్నీ చాలా బాగుంది.. నాకుపేరు వచ్చే కంటెంట్ ఉన్న సినిమాలు నానిగారి వల్లే వచ్చాయి.. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నా వంతు న్యాయం చేస్తున్నాను.. ఈసినిమా కథకు విధమైన ఊరు కావాలి... దాని కోసం అడవిలాంటి ఒక ఖాళీ ప్రదేశం తీసుకుని భారీ విలేజ్ సెట్ వేశాం... ఇల్లు, స్కూలు, ఒక మైదానం, బార్ ఇలా ఒక ఐదు వందల మంది నివసించే గ్రామాన్ని నాచురల్‌గా క్రియేట్ చేశాం.. 98శాతం షూటింగ్ సెట్‌లోనే జరిగింది. ఒక కొత్త దర్శకుడికి ఇంత మంచి స్పెషాలిటీ ఇవ్వటం నిర్మాతల గొప్పతనం.. ఈ కథ అంత గ్రాండ్‌నెస్‌ను కోరుతుంది.. ఇంత మంచి కథకి ఖర్చు చేయటం అవసరమే.. రాత్రిళ్లు ఎక్కువ షూటింగ్ ఉండేది.. దాదాపు 800పైగా పనిచేశారు. బుల్‌డూజర్, క్రెయిన్ ఎపుడూ సెట్‌లోనే ఉండేది. దాదాపు 23 ఎకరాల్లో సెట్ వేశాం.. కొత్తగా చేయబోయే సినిమాలు ఉన్నారు. శంకర్, రామ్‌చరణ్ గారి సినిమా, నాని 30, ఏజెంట్ చిత్రాలు జరుగుతున్నాయి.





## మేక మాంసం తిని 9మంది గిరిజనులకు అస్వస్థత

### అదే గ్రామంలో మరో చిన్నారి మృతి

**అరకులోయ, మార్చి 15 ప్రభాతవార్త:** అరకులోయ మండలంలోని గన్నెల పంచాయితీ తడక గ్రామంలో విషాదం నెలకొంది. చనిపోయిన మేక మాంసం తిని 9 మంది గిరిజనులు అస్వస్థతకు గురయ్యారు. అలాగే అదే గ్రామానికి చెందిన మరో చిన్నారి అనారోగ్యంతో మృతి చెందింది. చనిపోయిన మేకను తినడం వలన ఒకే కుటుంబానికి చెందిన 9 మంది అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే అరకులోయ మండలం, గన్నెల పంచాయితీ, తడక గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది మేక మాంసాన్ని తినడం వల్ల అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. తొమ్మిది మంది ఒకే కుటుంబానికి చెందిన వారు కాగా అదే గ్రామానికి చెందిన 5 ఏళ్ల బాలిక మామిడి మీనాక్షి మరణించినట్లు వైద్యులు తెలిపారు. అయితే చిన్నారి ఏ కారణం చేత మృతి చెందిందో తెలియాల్సి ఉందన్నారు. మంగళవారం ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది అస్వస్థతతో హాస్పిటల్లో చేరినట్టు వారికి ప్రథమ చికిత్స అందజేసినట్లు ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఐతే చిన్నారి మాత్రం మాంసం తినడం వల్ల చనిపోలేదని, వేరే ఇతర కారణాలు ఉండొచ్చని డా.కమల విలేకరులకు తెలిపారు. అస్వస్థతకు గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా గన్నెల పంచాయితీలోని తడక గ్రామంలో మేక మాంసం తిని 9 మంది గిరిజనులు అస్వస్థతకు గురయ్యారన్న వార్త మండలంలో చర్చనీయాంశం అయ్యింది.



బుధవారం హైదరాబాద్‌లో విజయరామారావు అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిగిన దృశ్యం

## అధికార లాంఛనాలతో విజయరామారావు అంత్యక్రియలు

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** మాజీ మంత్రి, సిబిఐ మాజీ డైరెక్టర్ విజయరామారావు అంత్యక్రియలు బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో పూర్తయ్యాయి. విజయరామారావు కుమారుడు ఆయన చితికి నిప్పుఅంటించి అంత్యక్రియలు పూర్తిచేశారు. అంతకుముందు గౌరవ సూచికంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. ఈసందర్భంగా పోలీసులు విజయరామారావు పార్థివ దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. విజయరామారావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈసంద ర్భంగా విజయరామారావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నిజాయతీగల అధికారి మంచి పరిపాలనా దక్షకుడని కొనియాడారు. ఈ కార్య క్రమంలో నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ,దైవజ్ఞ శర్మ, కుటుంబసభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## భార్యను నరికి చంపిన కసాయి

### నెలన్నర బాబు సంపులో పడవేత

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), మార్చి 15 ప్రభాతవార్త:** అనుమానం, మన స్పర్థలతో ఓ వ్యక్తి తన భార్యను గొడ్డలితో అతి కిరా తకంగా హతమార్చి, నెలన్నర పసికం దును సంపులోపడవేసి హత్య చేసిన సంఘ టన నగర శివారులోని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనా జ్‌పూర్ గ్రామానికి చెందిన ఏర్పుల ధనరాజ్ నాలుగు సంవత్సరాల క్రితం బండరా విరాల గ్రామానికి చెందిన లావణ్య (23)తో వివాహమైంది. కాగా వారికి రెండు న్నర సంవత్సరాల ఆద్యతోపాటు ఇటీవలే బాబు జన్మించాడు. గత నెల బాబు బారసాల అనాజ్‌పూర్‌లో జరిపి వారి అమ్మగారింటికి బండరావిరాలకు పంపిం చాడు. కాగా బుధవారం ధనరాజ్ తన భార్య ఇద్దరు పిల్లలను అనాజ్‌పూర్ లోని వారి నివాసానికి తీసుకువచ్చారు. మధ్యాహ్నం 1.30 నుండి 2 గంటల మధ్య సమయంలో గొడవపడి కోపోద్రిక్తుడైన ధనరాజ్ గొడ్డలితో భార్య లావణ్య మెడను నరికి హతమార్చాడు. పడుకుని ఉన్న నెలన్నర వయస్సు ఉన్న బాబును బయట సంపులో పడవేసాడు. అమ్మనాన్న గొడవ పడుతుం డడం చూసిన చిన్నారి ఆద్య ఏడ్చుకుంటూ బయటకు వెళ్లడంతో పక్కింటివారు ఏమైందని వాకబు చేయగా అప్పుడే ఇంట్లోనుండి ధనరాజ్ హెల్మెట్ పెట్టుకుని వచ్చి ఏమి కాలేదంటూ ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయాడు. పాప ఏడ్వడం చూసి స్థానికులు ఇంట్లోకి వెళ్లి చూడగా లావణ్య రక్తంమడుగులో పడి ఉండ డం వారుగమనించారు. బాబు కనపడకపోవడంతో చుట్టుపక్కల వెతికి, సంపు మూతతీసిచూడగా సంపులో పడిఉండడం చూసి వారు పోలీసులకు సమాచా రం అందజేశారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలను సేకరించి నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసారు.



## బిజెపి పాలిత రాష్ట్రాల్లో సిబిఐ,ఇడి దాడులు ఎందుకు జరగవు?

### ఎమ్మెల్సీ కవితకు మద్దతుగా నేడు ఢిల్లీలో అంబేద్కర్ విగ్రహం వద్దదీక్ష

### ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల కాంతం

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వేతర రాష్ట్రాల్లో ఈడీ,సిబిఐ దాడులు చేయిస్తున్న కేంద్రం బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరుగుతన్న అవినీతిపై ఎందుకు విచారణ చేయడం లేదని తెలంగాణ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే బిఆర్‌ఎస్ నేతలపై ఈడి,సిబిఐ దాడులు అంటూ బిజెపి నేతలు బెదింపులకు పాల్పడుతున్నారని ప్రజాసం ఘాల జేఏసీ చైర్మన్ మండిపడ్డారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "దేశంలో జరుగుతున్న అరాచకాలు -రాష్ట్రాలకు చేస్తున్న అన్యాయాలపై భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం "అనేఅంశంపై వివిధ కుల సంఘాల సమావేశం నిర్వహించారు. దీనికి బిసి సంఘాల జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేష్‌గౌడ్ తోపాటు వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా కాంతం మాట్లాడుతూ మోదీ అమిత్‌షాలు రాముని వారసులు కారని ..రావణాసురుడి వారసులన్నారు. దేశసంపదను ఆదానీ,అంబానీలాంటి వారికి అప్పగించి లక్షలకోట్లు వాటాను వెనకేసుకుం టున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రం గుజరాత్‌లో సిఎం, ఆర్థిక,రవాణా శాఖ మంత్రుల ఆధ్వర్యంలో వేలకోట్లు కుంభకోణం జరిగిన ఆరోపణలు ఉన్నా యని అలాంటివారిపై ఎందుక దాడులు జరగడంలేదని ప్రశ్నించారు. తెలంగాణాలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేక సిఎం కుటుంబసభ్యులపై సిబిఐ,ఈడీ దాడులు అంటూ వేధిస్తున్నా రని కవితను జైలుకు పంపిపితే ఈదేశం నుంచి బిజెపి ,ఆర్‌ఎస్‌ఎస్‌లను తరిమే పరస్థితి ఖాయమని అన్నారు. ఎమ్మెల్యే కవితకు మద్దతుగా ఛలోఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి గురువారం ఏపీ భవన్‌వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్ష చేపట్ట నున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గందం రాములు, ఎంబిసిసంఘం కోల శ్రీనివాస్, విజయేంద సాగర్, చిందం పాండు వంశరాజ్, టిబిసి జాగృతి తంగడ పల్లవి, తలారి చైతన్య,ఎంఎంహుస్సే న్, ఎస్.రమాదేవి,బత్తుల శంకర్‌లు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఏపి అగ్రస్థానం

>>పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను రూపొందించామన్నారు. ఆరు పోర్టులున్నా మరో నాలుగు పోర్టులు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.బుధవారం శాసనసభలో సిఎం జగన్ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఉద్వేగంగా మాట్లాడారు. ఎన్నికల ప్రణాళికంటే పవిత్ర గ్రంథమని నిరుపించామన్నారు.నాకు పారిశ్రామిక రంగమంటే ఎంత ముఖ్యమో, వ్యవసాయం అంతే ప్రాధాన్యమన్నారు.నాకు ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు ఎంత ముఖ్యమో అవ్వతాతలు అంతే ముఖ్యమన్నారు. గత ప్రభుత్వానివన్ని గాలి మాటలేనన్నారు. గత ప్రభుత్వం గాల్లో నడిస్తే తాను నేలపై నడుసున్నానన్నారు. నా యుద్ధం పెత్తందారులతోనే అన్నారు.నా లక్ష్యం పేదరిక నిర్మూలనేనన్నారు.ఇదే నా ఎకనామిక్స్, ఇదే నా పాలిటిక్స్,ఇదే మా నాన్న చూసి తాను నేర్చుకున్న హిస్టరీ,ఇవన్ని కలిపితేనే మీ జగన్ అన్నారు.పాలనలో పారదర్శకత తీసుకుని వచ్చే విధంగా నాలుగేళ్ల పాలన సాగిందన్నారు.ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు 98.5శాతం అమలు చేసామన్నారు.కులం,మతం,ప్రాంతం,పార్టీని చూడకుండా పథకాలు అమలు చేసామప్నారు.అందరికి మంచి చేసామన్నారు.విలువలు,విశ్వసనీయతే పునాదులుగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు.ఇది తాను మనస్ఫూర్తిగా చెప్పగలుగుతున్నానన్నారు.లంచాలకు,అవినీతికి తావులేకుండా నేరుగా లబ్దిదారులకు మేలు జరుగుతందన్నారు,నిన్నటి కంటేప నేడు,నేటి కంటే రేపు బాగున్నప్పుడే అభివృద్ధి అన్నారు.డిబిటి ద్వారా రూ.1,97,473 కోట్లు లబ్దిదారులకు అందించామన్నారు.గడప, గడపకు వెళ్లి మేం చేసిన మంచిని చెప్తున్నామన్నారు,చేసాం కాబట్టి చెప్పగలుగుతున్నాం,ఇంకా చేయాల్సి న,కావాల్సి నవి అడుగుతున్నామన్నారు. రాష్ట్రంలో జిల్లాల పెంపుతో సేవలు మరింత చేరువయ్యాయన్నారు.సచివాలయాల్లో దాదాపు 600 సేవలను అందుతున్నాయన్నారు.ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ సేవలందిస్తున్నారన్నారు.15004 గ్రామ/వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసామన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో 1.34లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ప్రతి ఇంటికి 2.60లక్షల మంది వాలంటీర్లు మంచి చేస్తున్నారన్నారు. రైతన్నలకు అండగా గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాలు తీసుకుని వచ్చిన ఘనత మనదన్నారు.దేశంలో తొలిసారిగా 10,778 ఆర్బీకెలు ఏర్పాటు చేసామన్నారు.ఇంత మంది అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్లు రైతప్నలకు తోడుగా ఉన్నారన్నారు.విత్తనం నుంచి పంట కొనుగోలు దాకా రైతన్నకు తోడుగా ఆర్బీకేలున్నాయన్నారు.రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు, సూచనలు ఇస్తునే ఆర్డీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు.విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు,ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విత్తనంగాని,ఎరువుగాని,పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు.తద్వారా కల్తీలేని విత్తనాలు,పురుగుమందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు.ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.

ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సి న పరిస్థితి ఉంటే, మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారస్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు 98.8శాతం విజయాలను అందించారన్నారు.చంద్రబాబు కడుపు మంట,కుళ్లుతో సంక్షేమ పథకాలను అపహాస్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. దేవుని దయ, ప్రజల చల్లని దీవెన తమకు ఎప్పటిలా తమకు ఉండాలని కోరుకుంటున్నానన్నారు,రైతన్నలను చేయి పట్టుకుని నడిపించే వ్యవస్థ గ్రామ స్థాయిలో ఉందన్నారు.వైఎస్ఆర్ జలకళ కింద 18లక్షల మందికిపైగా రైతులకు లబ్ది చేకూరిందన్నారు.రూ.2,340 కోట్ల ఆర్థిక వ్యయంతో నాలుగు సంవత్సరాల వ్యవధిలో రెండు లక్షల ఉచిత బోరు బావులను వేయడానికి ప్రణాళిక రూపొందించబడిందని వెల్లడించారు.2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.188,84 కోట్లు వ్యయంతో ఇప్పటి వరకు 6,931 బోరు బావులను తవ్వడం జరిగిందన్నారు,తద్వారా 9,629 మంది లబ్దిదారు ప్రయోజనం పొందారని వివరించారు.పోలవరం,పూలసుబ్బయ్య, వెలిగొండ ప్రాజెక్టు,రాయలసీమ కరువు నియంత్రణ ప్రాజెక్టు,ఇతర ప్రాజెక్టులు పురోభివృద్ధిలో ఉన్నాయని గవర్నర్ తెలిపారు.జలయజ్ఞం కింద తలపెట్టిన నీటి పారుదల ప్రాజెక్టులలో 14 ప్రాజెక్టులు పూర్తయినట్లు తెలిపారు.రెండు ప్రాజెక్టులు పాక్షికంగా పూర్తయ్యాయన్నారు,.రాబోయే నాలుగు ఏళ్లలో దశలవారిగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కార్యచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.పోలవరం నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు.ప్రధాన డ్యాం పనులతో పాటు,కాలవల పనులు జరుగుతున్నట్లు వివరించారు, రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఇప్పటి వరకు అమ్మఒడి కింద రూ.19,617 కోట్లు మొత్తాన్ని వ్యయం చేసిందని తెలిపారు.అమ్మఒడి కింద తల్లులకు ఇస్తున్న రూ.15000లో రూ.1000 పాఠశాల నిర్వహణకు రూ.1000 టాయిలెట్ నిర్వహణకు తీసుకుంటున్నట్లు తెలిపారు.జీఎస్‌డీపీలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఉన్నామన్నారు.పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యను అందిస్తున్నామన్నారు.డిబిటీ ద్వారా నేరుగా లబ్దిదారులకే నగదు అందిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు.విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హాస్టల్,మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు.ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.3,366కోట్లు పంపిణీ చేసామన్నారు. కడపలో డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్శిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు చేస్తామన్నారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేసామన్నారు.విజయనగరంలో జెఎన్‌టీయూ- గురజాడ.ఒంగోలులో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏర్పాటుచేసామన్నారు. కర్నూలులో కస్టర్ యూనివర్శిటీ, ఉన్నత విద్య కోసం 14 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.వైద్యశాఖ ద్వారా 1.4కోట్ల హెల్త్‌కార్డులు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేస్తామన్నారు. వారం రెండు రోజుల వైద్యులు ఇంటికి సమీపంలోని విలేజీ క్లినిక్‌కు వస్తారన్నారు.పీహెచ్‌సీలో కచ్చితంగా ఇద్దరు డాక్టర్లు ఉంటారన్నారు.వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్లు ఇస్తామన్నారు.

మహిళల పేరిట 30.65లక్షల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేస్తామన్నారు.వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు,81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీ, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరాపథకం అమలు,జగనన్న చేదోడు ద్వారా 3,36లక్షల మందికి రూ.927,49 కోట్లు పంపిణీ చేసామన్నారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు,నామినేషన్ పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు,మహిళలు భద్రత కోసం దిశ యాప్ ప్రారంభించామన్నారు. ఆపదలో ఉన్న మహిళల వద్దకు నిమిషాల్లో పోలీసులు అక్కడికి వస్తారన్నారు.రాష్ట్రంలో 56 కొత్త బీసీ కార్పోరేషన్లు ఏర్పాటు, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు 4 డిప్యూటీ సిఎం పదవి ఇచ్చామన్నారు. ఎస్సీల కోసం మూడు,ఎస్టీల కోసం ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు.137 కార్పోరేషన్ చైర్మన్ పోస్టుల్లో 58 శాతం పోస్టులను ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు ఇచ్చామన్నారు.15.14 లక్షల ఎస్సీ 4.5 ఎస్టీ కుటుంబాలకు జగ్జీవన్ కింద200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నా మన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఎపి ముందంజలో ఉందన్నారు. వ్యర్థరహిత, చెత్తరహిత గ్రామాలే లక్ష్యంగా ఎపి ముందుకు వెళ్తుంది. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తూ ఆర్థికంగా ఎదురవు తున్న అడ్డంకులను క్రమంగా అధిగమిస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో సంక్షేమం అందని పేద కుటుంబాలు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సుమారు 32లక్షలమందికి ఉచితంగా నివేశన స్థలాలు,వారికి రెండు దశలో ఇళ్ల నిర్మాణం చేస్తున్నామన్నారు.కోవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్న రాష్ట్రాల్లోను ఏపీ ముందంజ నిలిచామన్నారు.దిశయాప్‌తో మహిళల్లో ఆండగానిలిచామన్నారు.1.30కోట్లమందికిపైగా ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు.ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం సభను స్పీకరు తమ్మినేని రేపటికి వాయిదా వేసారు.


## రూ.200 కోట్ల విలువైన బతుకమ్మ చీరల ఆర్డర్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ఈ ఏడాది బతుకమ్మ పండుగకు సంబంధించి నేత కార్మికులకు 200 కోట్ల రూపాయల విలువైన చీరలకు రాష్ట్ర జౌళి శాఖ ఆర్డర్ ఇచ్చింది. ఇందులో 95.90 లక్షల చీరలు, జాకెట్ పీసులను సెప్టెంబరు 15వ తేదీ లోగా అందించాలని స్పష్టం చేసింది. ఈ చీరలు 21 రంగులు, 25 డిజైన్లలో ఉండాలని నిర్దేశించింది. దీనికి సంబంధించి 5.54 కోట్ల మీటర్ల వస్త్రాన్ని ఉత్పత్తి చేయాలని సూచించింది. కాగా చీరలకు ఒక్కో మీటరుకు 35.50 రూపాయల చొప్పున 196 కోట్ల రూపాయలు, 68 లక్షల మీటర్ల బ్లౌజ్‌ల కోసంమీటరు 27 రూపాయల చొప్పున 18 కోట్ల రూపాయలకు పైగా చెల్లించనున్నారు. సిరిసిల్ల తదితర ప్రాంతాల్లోని 139 మ్యాక్స్ సంఘాలు, 126 ఎస్ఎస్ఐ యూనిట్లు చీరల ఉత్పత్తిని చేపట్టనున్నాయి.

## శ్రీకర్ ఆర్గానిక్స్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

### ఇద్దరు కార్మికులకు గాయాలు

### 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు అగ్ని ప్రమాదం పట్టించుకోని యాజమాన్యం




**పటాన్‌చెరు, మార్చి 15 ప్రభాతవార్త:** జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీకర్ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం తెల్లవారు జామున 1.00 గంటలకు ఒక్కసారిగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదస మయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన వారు సృజలాల్ సింగ్ (19), సందీప్ సింగ్ (19)గా గుర్తించారు. వీరు మధ్య ప్రదేశ్‌కి చెందని వ్యక్తులు. వారిని వెంటనే నిజాంపేట లోని ఎస్‌ఎల్‌జీ ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుని ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. కాగా ఇటీవలే 15రోజుల క్రితం ఇదే పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటుచేసుకొని 5గురు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. ఇలా 15 రోజులవ్యవధిలో రెండు ప్రమాదాలు చోటుచేసుకున్నా కార్మికులరక్షణకై పరిశ్రమ యాజమాన్యం చర్యలు తీసుకోకపోవడంపట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?

### నిరుద్యోగుల పక్షాన ఆందోళన చేస్తున్న బిజెవైఎం కార్యకర్తల అరెస్టుపై బండి సంజయ్ ఫైర్

### కేసును నీరుగార్చేందుకు సిట్‌కు అప్పగింత



**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** టిఎస్పీ పిఎస్సీ ఎదుట ఆందోళన చేసిన బిజెవైఎం కార్యక ర్తలపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజ య్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న వాళ్లను వదిలేసి న్యాయం కోసం పోరాడుతున్న బిజెవైఎం కార్యకర్తలను అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. అరెస్టులు, జైళ్లు బిజెపి కార్యకర్తలకు కొత్తకాదని స్పష్టం చేశారు. సమ్మిత సిద్దాం కోసం, ప్రజల పక్షాన ఎంతకైన పోరాడతామని ఉద్ఘాటిం చారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలు ప్రమాదంలో పడ్డాయని, అందుకు కారకులైన వారికి వదిలేసి పోరాడుతున్న వారిపై కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. తక్షణమే అరెస్టు చేసిన బిజెవైఎం బేషరుతుగా కార్యకర్తలం దరికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం తీవ్ర పరిణామాలపై ఎదుర్కొవాల్సి న ఉంటుందన్నారు.

ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేయడాన్ని బండి సంజయ్ తప్పుపట్టారు. సిట్‌కు అప్పగించిన కేసులన్ని నీరుగారి పోయాయని గుర్తు చేశారు. నయింకేసు, డ్రగ్ కేసు, డేటా చోరి సహా సిట్‌కు అప్పగించిన కేసులన్నీ నీరుగారిపోయా యయని విషయాలన్ని గుర్తుచేశారు. టిఎస్‌పిఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసును సైతం రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చేందుకు యత్నిస్తోందన్నారు. అందులో భాగంగానే సిట్‌కు అప్పగించారని ధ్వజమెత్తారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి దోషు లను శిక్షించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు.

### టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రం లీకేజిపై బిజెపి టాస్క్‌ఫోర్స్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీకేజీల వ్యవహారంపై బిజెపి ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలు వెలుగుచూసిన నేపథ్యంలో వాస్తవ విషయాలను అధ్యయనం చేసిన తగిన కార్యచరణ రూపొందించేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించారు. ఈ కమిటీకి టిఎస్‌పి ఎస్సీ మాజీ సభ్యులు సిహెచ్ విఠల్ కన్వీనర్‌గా ఉండగా, మరో ఎనిమిది మందితో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులుగా మర్రిశశి ధర్‌రెడ్డి(మాజీ మంత్రి), బూరనర్స య్యగౌడ్(మాజీ ఎంపీ), రాంచం దర్‌రావు (మాజీ ఎమ్మెల్సీ ), చంద్రవదన్(మాజీ ఐఎఎస్),కృష్ణ ప్రసాద్(మాజీ ఐపిఎస్), దుగ్యాల ప్రదీప్ కుమార్(బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ఎస్ కుమార్(ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి), కరుణా గోపాల్(మహిళా మోర్చా జాతీయ పాలసీ రీసర్చ్ కన్వీనర్)ను నియమించారు.

## లీకేజి దోషులను వదిలేసి తమవారిపై కేసులా?

### ఇదెక్కడి న్యాయం: డికె అరుణ



**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై నిరుద్యోగుల పక్షాన ఆందోళన చేస్తున్న బిజెవైఎం కార్యకర్తలపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జాతీయ ఉపాధ్యక్షు రాలు డికె అరుణ ఖండిచారు. ప్రభుత్వ తప్పిదాల వల్ల లక్షలాది మంది నిరుద్యోగులకు జరుగుతున్నన నష్టాన్ని ఎత్తిచూపుతూ నిరసన తెలపడం ప్రజాస్వామిక హక్కు అన్నారు. ఆ హక్కును కాలరాసేలా కెసిఆర్ ప్రభుత్వం వ్యవహారిస్తుందన్నారు. గ్రూప్ 1 పేపర్ సైతం లీక్ అయిందని, దీని వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు జరిపి చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సి న రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా తప్పులను ఎత్తిచూపుతున్న వాళ్లపై అమానుషంగా వ్యవహరిస్తూ నిరసన కారుల గొంతు నొక్కుతుండటం సిగ్గుచేటు అన్నారు. ఈవిషయంలో కెసిఆర్ ఖాసి రజ్వీని మించిపోయారన్నారు. అరెస్టు చేసిన బిజెవైఎం కార్యకర్తలను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**తొమ్మిదేళ్లుగా నియామకాలు ఏవి? కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడ్డ తెలంగాణలో తొమ్మిది సంవత్స రాలుగా ఉద్యోగ నియామకాలు లేక లక్షలాది మంది యువత అల్లాడుతుందని బిజెపి నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కెసిఆర్ పాలనలో జారీ చేసిన అరకొర నోటిఫికేషన్లు సైతం తప్పుల తడక, ప్రశ్నాపత్రాల లీకేజీ పేరుతో అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుతున్నారు. లక్షలాది మంది నిరుద్యోగుల పక్షాన బిజెపి కార్యకర్తలు ఆందోళన చేస్తే అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. లీకేజీ దోషులను వదిలేసి తప్పులను ఎత్తిచూపుతున్న వారిపై కేసులు పెట్టడం కెసిఆర్ ఆరాచక పాలనకు నిదర్శనం. తక్షణమే బిజెవైఎం కార్యకర్తలను భేషరతులు విడుదల చేయాలి.

## గూగుల్ మ్యాప్ కారణంగా పరీక్ష రాయలేని విద్యార్థి

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి 15 ప్రభాతవార్త:** ఓ ఇంటర్ విద్యార్థి గూగుల్ మ్యాప్‌ను నమ్ముకుని బోల్తా పడ్డాడు. ఆ గూగుల్ మ్యాప్ ఆ విద్యార్థి జీవితాన్నే చిన్నాభిన్నం చేసింది. ఈ ఘటన ఖమ్మంలో బుధవారం చోటు చేసుకుంది. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన మొదటిరోజు వినయ్ అనే విద్యార్థి ఖమ్మం నగరంలోని ఎన్నెస్పీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా సెంటర్‌లో ఆ విద్యార్థి పరీక్ష రాయాల్సి ఉంది. గంట ముందే పరీక్షా సెంటర్‌కు చేరుకోవాల్సి న ఆ విద్యార్థి గూగుల్ మ్యాప్‌ను నమ్ముకొని ఎన్నెస్పీ పరీక్ష సెంటర్ లోకేషన్ ఆధారంగా బయలుదేరాడు. అప్పటికే సమయం మించిపోయింది. తనకు చూపించిన లోకేషన్ మరో ప్రాంతంలో ఉండడంతో కంగారు పడి తీరా పరీక్షా కేంద్రానికి చేరుకోవడా నికి 25 నిముషాలు ఆలస్యంగా వచ్చాడు. దీంతో పరీక్షా కేంద్రానికి సకాలంలో రాలేక పోవడం వలన అధికారులు ఆ విద్యార్థిని పరీక్షా హాల్లోకి అనుమతించలేదు. ఎంత ప్రాథేయపడినా ఫలితం దక్కలేదు. దీంతో చేసే దీమీ లేక ఆ విద్యార్థి వెనుతిరగాల్సి వచ్చింది. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు గత వారం రోజులుగా విస్తృత ప్రచారం చేపట్టారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని, పరీక్షా కేంద్రానికి గంట ముందే విద్యార్థులు చేరుకోవాలని, ఉదయం 8.30 నిముషముల నుండి 9 గంటల వరకు హాల్లోకి అనుమతిస్తామని ప్రచారం చేశారు.

ఆ విద్యార్థి గతంలో 10వ తరగతి పరీక్ష రాసిన అనుభవం కూడా ఉంది. ఏడాదిపాటు విద్యనభ్యసించి పరీక్షలకు సిద్ధమై తీరా పరీక్షా కేంద్రానికి చేరుకునేందుకు గూగుల్ మ్యాప్‌ను నమ్ముకోవడం గమనార్హాం. ఒకరోజు ముందే పరీక్ష సెంటర్‌ను చూసుకోవాలని, ట్రాఫిక్ సమస్య ఏమైనా ఉందా అని, తాను వచ్చే మార్గాన్ని పరిశీలించుకోవాలని అధికార యంత్రాంగం పత్రికల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఇదిలా ఉండగా పరీక్షా హాల్లోకి సెల్‌ఫోన్ అనుమతి లేనప్పటికీ గూగుల్ మ్యాప్ ద్వారా తాను పరీక్ష రాసే సెంటర్‌కు ప్రయత్నం చేసి విఫల యత్నం కావడం విశేషం.ఇప్పటికైనా విద్యార్థులు ఇటువంటి ఘటనలను పరిగణ లోకి తీసుకుని మరల ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి న అవసరంఉంది. గూగుల్ మ్యాప్ జీవితాన్నే మార్చేస్తుం దంటే ఇలాగ కూడా ఉంటుందా అని పలువురు చర్చించుకోవడం విశేషం.

# కంగారూలతో తొలి వన్డేకు టీమిండియా రెడీ

**ముంబయి:** భారత గడ్డపై టెస్టుసిరీస్‌లో ఆస్ట్రేలియాజట్టునిఓడించిన టీమిం డియా శుక్రవారంనుంచి వన్డేసిరీస్ ఢీకొనేందుకు సిద్ధం అవుతోంది. ముగిసిన నాలుగు టెస్టుల సిరీస్‌ని 2:1తో భారత్‌జట్టు కైవసంచేసుకున్న సంగతి తెలిసిం దే. ఈనెల 17నుంచి వరుసగామూడు వన్డేలను కంగారూలతో టీమిండియా ఆడుతోంది. ఈమేరకు ఇప్పటికే బిసిసిఐ షెడ్యూలు విడుదలచేసింది. భారత్‌ఆస్ట్రేలియా మధ్య 2ఈనెల 17న ముంబయి వాంఖడే స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగుతుంది. తర్వాత 19న విశాఖలో రెండో వన్డే, 22న చెన్నైలో మూడో వన్డేజరుగుతుంది. మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం అవుతాయి. ఈనెల 31నుంచి ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లుప్రారంభం కానున్న నేపథ్యంలో ఈవన్డే సిరీస్‌లో భారీ స్కోర్లు నమోదయ్యే ఛాన్స్ ఉంది. ఇరుజట్ల ఆటగాళ్లు ఫామ్ అందుకోడానికి హిట్టింగ్ ప్రాక్టీస్‌కోసం ఈసిరీస్‌ని ఉపయోగించకుంటారని మాజీ క్రికెటర్లు జోస్యం చెపుతున్నారు. భారత్ వన్డే జట్టులో కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్‌పాండ్య, రవీంద్రజడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్, కుల్దీప్‌యాదవ్, యుజ్వేం దర్‌చాహల్ మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్,ఉమ్రాన్‌మాలిక్, శార్దూల్‌ఠాకూర్, జయదేవ్ ఉనద్కత్‌లు ఉన్నారు. ఇక ఆస్ట్రేలియా వన్డేజట్టులో డేవిడ్‌వార్నర్; స్టీవ్‌స్మిత్, ట్రావిస్ హెడ్, మార్కస్ లబుషేన్; గ్లెన్‌మాక్స్‌వెల్, మిచెల్‌మార్ష్, మార్కస్ స్టొయినిస్, కామెరూన్‌గ్రీన్, ఆస్టన్ ఆగర్, సీన్ అబ్బాట్, అలెక్స్‌క్యారి, జోష్ ఇంగ్లిస్, మిచెల్‌స్టార్క్, నాథన్ ఎలిస్, ఆడమ్‌జంపాలు కొనసాగుతున్నారు.




## తొలి వన్డేకు కెప్టెన్ హార్ధిక్ పాండ్యా?

### బావమరిది పెళ్లికి వెళుతున్న రోహిత్‌శర్మ



**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో తొలివన్డేకు కెప్టెన్ రోహిత్‌శర్మ దూరం కానున్నాడు. శుక్రవారం నుంచి ఈ సిరీస్‌ప్రారంభం అవుతోంది. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో జరిగే తొలి వన్డేకు రోహిత్‌శర్మ రాలేకపోవచ్చని బిసిసిఐ ప్రకటించింది. తన బావమరిది వివాహం కారణంగా తొలివన్డేలో పాల్గొనలేడని తెలుస్తోంది. రోహిత్ స్థానంలో హార్ధిక్ పాండ్య టీమిండియా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

ఫిబ్రవరి 19న జట్టునుప్రకటించిన సమయంలో బిసిసిఐ ఈ సమాచారం వెల్లడించింది. టి20 ప్రపంచకప్‌ముగిసాక పొట్టి ఫార్మాట్లలో హార్ధిక పాండ్య భారత జట్టుకు కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. రోహిత్‌శర్మ రెగ్యులర్‌కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఫిట్‌నెస్ సమస్యలు ఇతర కారణాలతో అనేక సందర్భాల్లో మ్యాచ్లకు దూరం అయ్యాడు. దీనితో ఏడాదికాలంలో టీమిండియాకు ఏడుగురు కెప్టెన్లు వచ్చారు. 2023లో మాత్రం ఇప్పటివరకూ రోహిత్, హార్ధిక్‌లు మాత్రమే కెప్టెన్లుగా ఉన్నారు. ఈ ఏడాదిచివరిలో వన్డే వరల్డ్ కప్‌ఖ జరగనుండటంతో రోహిత్ అన్ని మ్యాచ్‌లు ఆడాలని, అప్పుడే జట్టుకూర్పు, సన్నద్ధత బాగుంటుందని అజిత్ అగార్కర్ లాంటిమాజీలు సూచిస్తున్నారు. ఆసీస్‌తో వన్డేముగిసాక ఐపిఎల్ ప్రారంభం అవుతున్నది.




# ఐసిసి బౌలింగ్ ర్యాంకుల్లో అశ్విన్ టాప్

## 13వ స్థానానికి పడిపోయిన విరాట్‌కోహ్లీ

**దుబాయి:** ఐసిసి విడుదలచేసిన టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ టాప్‌లో నిలిచాడు. ఆస్ట్రేలియాతో ఇటీవల అహ్మదాబాద్ వేదికగా ముగిసిన నాలుగో టెస్టులో 6/91తో సత్తా చాటిన అశ్విన్‌నంబర్‌వన్ స్థానాన్ని పదిలంచేసుకున్నాడు. రెండోస్థానంలో ఉన్న ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్‌కి అశ్విన్‌కి కేవలం పది పాయింట్లు మాత్రమే వ్యత్యాసం. చిటీవల ఇద్దరూ సంయుక్తంగా నంబర్‌వన్‌స్థానంలో నిలిస్తే ప్రస్తుతం అశ్విన్ 869 పాయిట్లతో సోలోగా టాప్‌లో నిలిచాడు. ఆండర్సన్ 859 పాయింట్లతో రెండోస్థానానికి పరిమితమయ్యాడు.

భారత్‌నుంచి జస్‌ప్రీత్‌బుమ్రా 780 పాయింట్లతో ఏడోస్థానంలో నిలవగా రవీంద్రజడేజా 753 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలో నిలిచాడు. ఐసిసి టెస్టుబ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆసీస్‌క్రికెటర్ మార్కస్ లబుషేన్ 915 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలోనిలవగా భారత్‌ఖుంచి రిషబ్‌పంత్ 766, రోహిత్‌శర్మ 739, వరుసగా తొమ్మిది పదిస్థానాల్లో నిలిచాడు. అయితే అహ్మదాబాద్ వేదికగాజరిగిన నాలుగో టెస్టులో విరాట్‌కోహ్లీ 186 పరుగులరూపంలో భారీ శతకం బాదినా టాప్‌పదిలోమాత్రం చోటు దక్కించుకోలేదు.

ఒకప్పుడు టాప్‌లో ఉన్న కోహ్లీ 1205 రోజులపాటు సెంచరీచేయలేకపోవడంతో ర్యాంకింగ్స్‌లో దిగువకు పడిపోతూ వచ్చాడు. సెంచరీతర్వాత 8స్థానాలు పైకి వచ్చినా 13వ స్థానానికి మాత్రమే కోహ్లీచేరాడు. రిషబ్‌పంత్ యాక్సిడెంట్‌కారణంగా గత ఏడాది డిసెంబరునుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఆల్‌రౌండర్‌ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా 431 పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాత స్థానంలో 359 పాయింట్లతో అశ్విన్ నిలిచాడు. మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ కూడా 316 పాయింట్లతోనాలుగోస్థానంలోనిలిచాడు. ఈ ముగ్గురు క్రికెటర్లు ఆస్ట్రేలియాతోముగిసిన నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆడి సత్తాచాటిచూపించారు.

# డగౌట్‌లో అలీస్‌పెర్రీ క్లీన్ అండ్‌గ్రీన్!







**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబీ తరపున ఆడుతున్న ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ ఎల్లీస్ ఫెర్రీపై భారత్ ఫాన్స్ అభినందనలు కురిపిస్తున్నారు. అందం ఆటతోనేకాకుండామైదానంలో తన చర్యల తో పెర్రీస్ ఆకట్టుకుంటున్నది. స్టార్‌ప్లేయ రన అయిన ఎల్లీస్ పెర్రీమ్యాచ్‌పూర్తయిన వెంటనే తన డగౌట్ పరిసరాలను శుభ్రం చేస్తోంది.డగౌట్‌లో సహచర ఆటగాళ్లు ఉపయోగించిన వాటర్ బాటిల్స్, కూల్ డ్రిం గ్స్ ఇతర తినుబండారాలు, వారుప డేసిన చెత్తను మ్యాచ్‌ముగిసిన వెంటనే గార్బేజ్‌కవర్‌పట్టుకుని సేకరిస్తూ శుభ్రంచేసింది. ఫెర్రీ సామాజిక సేవలపై నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. ఇలాడగౌట్‌క్లీన్‌చేయడం తొలిసారికాదు. గతంలోకూడా ఆమె ఇలా మ్యాచ్‌ముగిసిన తర్వాత చెత్తను ఏరిపారేసింది. మనం ఆడిన చోటును మనం గౌరవించాలని ఆమె అడిగినమీడియాకు బదులిచ్చింది. ఆటతప్ప చుట్టుపక్కల పరిస్థితులు పట్టించుకోని క్రికెటర్లు ఉన్న ఈరోజుల్లో ఆలీస్‌ఫెర్రీ పరిశుభ్రత కార్యాచరణ ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని క్రికెటర్లతోపాటు నెటిజన్లుకూడా అభినందిస్తున్నారు.

# వడ్డీరేట్ల పెంపుపై ఆర్‌బిఐ దూకుడు!





**ముంబై, మార్చి 15:** వచ్చే నెల మొదటి వారంలో రిజర్వ్ బ్యాంకు ఎంపిసి సమావేశం శక్తికాంత దాస్ నేతృత్వంలో జరగబోతోంది. ఏప్రిల్ 3, 5, 6 తేదీల్లో జరగనున్న ఈ ద్రవ్య పరిపతి కమిటీ సమావేశంలో ఎలాంటి సంచ లన నిర్ణయాలు ఉంటాయోనని వ్యాపారులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఆర్‌బిఐ గత యేడాది కాలంగా రెపోరేటు ను నిరంతరం పెంచుతూ వచ్చింది. దీంతో వడ్డీరేటు ఏకంగా 6.50శాతానికి చేరుకుంది. ఆర్‌బిఐ 2022లో వడ్డీరేట్లను ఏకంగా 5 సార్లు పెంచింది. కొత్త యేడాది ఈ పెంపులు ఒక కొలిక్కి వస్తాయని అందరూ భావిం చినప్పటికీ అలా జరిగే అవకాశం ఇప్పట్లో కనిపిం చడం లేదని తెలుస్తోంది. ఇటీవల ఫెడ్ చైర్మన్ పావెల్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. చిత్రంలో ఎన్నడూ లేని విధంగా అమెరికాలో ఫెడ్ వడ్డీరేట్లను పెంచి నందున అక్కడి బ్యాంకింగ్ రం గం తీవ్రం గా ప్రభావితమైంది. ఈ క్రమంలో ఇటీవల సిలికాన్ వ్యాలీ బ్యాంకు, సిగ్నేచర్ బ్యాంకు కుప్ప కూలడంతో ఫెడ్ తన రేట్ల పెంపును నిలిపి వేయవచ్చని అందరూ భావిస్తున్నారు. రేట్లపెంపు విష యంలో అమెరికాను అనుకరించడం సరికాదని ఇటీవల రిజర్వ్ బ్యాంకు సభ్యులు ఒకరు వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో వచ్చే నెల ఎంపిసి సమావేశం చాలా కీలకంగా మారనుంది. ఇలాంటి పరిస్థి తుల్లోనూ ఆర్‌బిఐ 25 బేసిస్ పాయిం ట్ల మేర రేటు పెంపును ప్రక టించవచ్చని నిపు ణులు అం చనా వేస్తున్నారు. ఇది రుణాలు తీసుకునే వారిలో, ఇప్పటికేహౌసిం గ్ లోన్స్ తీసుకున్న వారిలో భయాన్ని పెంచుతోంది. అమెరికా వెనక్కి తగ్గిన నేపథ్యంలో ఇండియా ముందుకు సాగాలనుకోవ డం ఆందోళన ను పెంచు తోంది.

# వేదాంతా రుణాలు చెల్లింపు

**న్యూఢిల్లీ, మార్చి 15:** అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంతా రిసోర్సెస్ తన రుణ భారాన్ని తగ్గించుకుంది. సింగపూర్‌కు చెంది న స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకుకు 100 మిలియన్ డాలర్ల రుణాన్ని తిరిగి చెల్లించినట్లు తెలిపింది. మార్చి 10నే ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీకి సమాచారం ఇచ్చింది. వేదాంతా రిసోర్సెస్ ఆర్థిక పరిస్థితిపై ఇన్వెస్టర్ల లో నెలకొన్న భయాల నేపథ్యంలో ఈ రుణ చెల్లింపు చేయడం విశేషం. 2022 సెప్టెంబరు 9న వేదాంతా రిసోర్సెస్‌కు చెందిన ట్విన్ స్టార్ హోల్డింగ్ లిమిటెడ్ స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకు నుంచి రుణం తీసుకుంది. వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్, వెల్టర్ ట్రేడింగ్ లిమిటెడ్ ఈ రుణాని కి గ్యారెంటేటర్లుగా వ్యవహరించాయి. ఇందు కోసం షేర్లను తనకా పెట్టారు. ఈ మొత్తాన్ని తాజాగా తిరిగి చెల్లించడం ద్వారా తన షేర్లను వేదాంతా విడిపించుకుంది. గడచిన 11నెలల్లో సుమారు 2 బిలియన్ డాలర్ల రుణాన్ని వేదాంతా రిసోర్సెస్ తిరిగి చెల్లించింది. 2023 జూన్ తో ముగిసే త్రైమాసికం వరకు నిధులు సమీ కరించుకోగలమని ధీమా వ్యక్తం చేసింది. వేదాం తా రిసోర్సెస్ అప్పుల్లో కూరుకుపోయినట్లు ఇటీ వల తెలిసింది. తనకున్న రుణాలను గత కొన్ని నెలలుగా ఈ కంపెనీ క్రమంగా తగ్గించుకుంటూ వస్తోంది. తద్వారా రుణాలను 7.7 బిలియన్ డాలర్లకు పరిమితం చేసుకుంది. 2023 సెప్టెం బరు వరకు ఈ సంస్థ చెల్లించాల్సిన రుణాలకు ఇబ్బందేమీ ఉండబోదనీ ఎస్అండ్‌పి గ్లోబల్ ఇంక్ ఇటీవలే అభిప్రాయపడింది. సెప్టెంబరు నుంచి 2024 జనవరి వరకు తీర్చాల్సిన రుణ, బాండ్ల కోసం 150 కోట్ల డాలర్ల నిధుల సమీ కరణ కోసం అగర్వాల్ చేస్తున్న ప్రయత్నాలకు ఎదురవుతున్న అడ్డంకులే ఆందోళకరమని తెలిపింది. ఈ నేపథ్యంలో 100 మిలియన్ డాలర్ల రుణ చెల్లింపు చేయడం విశేషం.

# ఖర్చులకు చెక్ పెడుతున్న ఆపిల్



**వాషింగ్టన్, మార్చి 15:** ప్రపంచవ్యాప్తంగా కంపెనీల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రోజులు గడచినా కొద్దీ అన్నీ సర్దుకుంటాయి అనుకునే తరుణంలో ఇప్పుడు అమెరికాలో రెండు బ్యాంకులు కుప్పకూలడం, ఇప్పుడు వ్యాపార సంస్థలు మరింత అప్రమత్తం అవుతు న్నాయి. మాంద్యం భయాలు సుదీర్ఘంగా కొనసాగడంతో గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఉద్యోగు లను తగ్గించుకుంటూపోతున్న విషయం విదితమే. ఖర్చు లను తగ్గించుకునే క్రమంలో కంపెనీలు ఈ చర్యలు చేపడుతున్నాయి. అయితే ఇదే క్రమంలో ఆర్థిక వ్యవస్థ ల్లో డిమాండ్ తగ్గడంతో ఆపిల్ సంస్థ కూడా అప్రమత్త మైంది. తన నిర్వహణ ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తోంది. ఖర్చులను తగ్గించే ప్రయత్నాలను వీలైనంత విస్తరిస్తోందని కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఖర్చుల మదింపు కోసం ఆపిల్ సంస్థ చేస్తున్న చర్యలు ఉద్యోగుల ను నిరుత్సాహపరుస్తున్నాయి. చర్యల్లో భాగంగా సంస్థ తన కార్పొరేట్ వర్క్‌ఫోర్స్‌లో కొంత భాగానికి బోనస్‌ల ఫ్రీక్వెన్సీని తగ్గించనుంది. అలాగే కొత్త ఉద్యోగుల నియా మకాలను తాత్కాలికంగా నెమ్మదింప చేసింది. ఖాళీ అయిన స్థానాలను నింపడాన్ని ప్రస్తుతానికి హాల్డ్‌లో ఉంచింది. కుపెర్టినో ప్రధాన కార్యాలయం కలిగిన టెక్ దిగ్గజం డివిజన్ ఆధారంగా సంవ త్సరానికి ఒకటి, రెండుసార్లు బోనస్‌లు, ప్రమోషన్‌లను అందచేసింది. కొన్ని డివిజన్ల లోని ఉద్యోగులకు ఏప్రిల్, అక్టోబర్‌లో యేడాదికి రెండు సార్లు బోనస్‌లు గతంలో అందాయి. కానీ కొత్త పాన్ ప్రకారం, గ్రూప్ వచ్చే నెలలో బోనస్‌లు లేదా ప్రమోషన్ లను ఇచ్చేఉద్దేశంలోలేదని తెలుస్తోంది.

పన్ను చెల్లింపుదారులకు గమనిక!
Azadi Ka Amrit Mahotsav
G20




ఈ క్రింది పరిస్థితులలో అప్‌డేట్ చేయబడిన రిటర్నులను ఫైల్ చేయవచ్చును

- ఒకవేళ అసలు రిటర్నును ఫైల్ చేయనట్లయితే
- ఒకవేళ ఆలస్యంగా రిటర్ను ఫైల్ చేయాల్సిన గడువు మించినట్లయితే
- ఒకవేళ రిటర్నును మార్చాలనుకున్నట్లయితే, ఒకవేళ ఆదాయం సరిగ్గా వెల్లడించనట్లయితే

ఆదాయానికి సంబంధించి తప్పుడు హెడ్ ఎన్నుకొన్నట్లయితే లేదా తప్పుడు రేటుపై ఆదాయాన్ని చెల్లించినట్లయితే
క్యారీడ్ ఫార్వర్డ్ నష్టంలో తగ్గింపు లేదా పరిగణనలోకి తీసుకొనబడని తగ్గింపు అవసరమైనప్పుడు
MAT / AMT క్రెడిట్ తగ్గింపు అవసరమైనట్లయితే

మీరు అంచనా సంవత్సరం 2020-21 అప్‌డేటెడ్ రిటర్నును
31 మార్చి, 2023 వరకు ఫైల్ చేయవచ్చును
ఆలస్యం చేయకండి. నేడే ఫైల్ చేయండి

| ఒకవేళ 31.03.2023 వరకు మీరు ITR-U ఫైల్ చేసినట్లయితే | అదనంగా చెల్లించవలసిన పన్ను మొత్తం |
|---|---|
| AY 2020-2021 కోసం | మొత్తం పన్నులో 50% మరియు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది |
| AY 2021-2022 మరియు 2022-2023 కోసం | మొత్తం పన్నులో 25% మరియు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది |

మరింత సమాచారం కోసం ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క విభాగం 139(8A) మరియు 140B లను రెఫర్ చేయగలరు

cbc 15401/13/0020/2223

For e-Brochures scan QR Code
ఆదాయపు పన్ను శాఖ
కేంద్రీయ ప్రత్యక్ష పన్నుల విభాగము
INCOME TAX DEPARTMENT
For more information scan QR Code
అదనపు సమాచారం కోసం మరియు అప్‌డేట్ చేయబడిన రిటర్ను ఫైల్ చేసేందుకు దయచేసి www.incometax.gov.in ను దర్శించండి

@IncomeTaxIndia @IncomeTaxIndiaOfficial @IncomeTaxIndiaOfficial @Income Tax India @Income Tax India Official

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.